కిషన్‌చందర్ రచనలు-1
రూ॥ 200/-
పేజీలు: 220


నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



ఆర్‌టిసి కార్మికుల తిరుగుబాటు బావుటా : మే 7నుంచి సమ్మె

అంబేద్కర్ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం : కాంగ్రెస్

టారిఫ్‌ల యుద్ధంలో విజేతలుండరు

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 135 | మంగళవారం | 15-04-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


# భూభారతి చట్టంతో శాశ్వత పరిష్కారం



## ధరణితో ఎన్నో సమస్యలు: అందుకే ఆర్ఓఆర్

- అంబేద్కర్ జయంతి రోజున 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టం అంకితం చేస్తున్నాం
- తెలంగాణలో జరిగిన పోరాటాలన్ని భూమి చుట్టే తిరిగాయ్
- మనిషికి ఆధార్ వలే ప్రతి భూమికి భూధార్ తెస్తాం
- కచ్చితమైన సరిహద్దులతో నంబర్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేద్దాం
- భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన




**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:**

పేద ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు అంకితం చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన ఆర్ఓఆర్ యాక్ట్, "భూభారతి"పోర్టల్‌ను ప్రారంభోత్సవం సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రులు,ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని, "జల్.. జంగిల్.. జమీన్" నినాదంతో కుమురంభీమ్ పోరాడితే.. భూమి కోసం, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దున్నేవానికే భూమి కావాలని మా కమ్యూనిస్టు సోదరులు పోరాటం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. భూ గరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం తరువాయి 2లో

అనేక సభల్లో 'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. ఆ తరువాత ధరణిని బంగాళాఖాతంలో వేస్తుంది' అని ఆనాడే చెప్పాం. ఇందులో భాగంగానే నేడు రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాం. రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి నేను పూర్తి వ్యతిరేకం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుంది. రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారు. రెవెన్యూ సిబ్బంది అంటే.. ప్రజలను దోచుకునే వారిగా గత ప్రభుత్వం చిత్రీకరించింది. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేసింది.

- సిఎం రేవంత్ రెడ్డి

# వజ్రాల వ్యాపారి ఛోక్సీ అరెస్టు

- పిఎన్‌బికి రూ.13,000 కోట్లు మోసం చేసి విదేశాలకు పరారైన మెహుల్
- భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అదుపులోకి తీసుకున్నట్లు అధికార వర్గాల వెల్లడి
- స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత్ యత్నం
- మోదీ ప్రభుత్వ దౌత్యనీతి ఫలితమే: మంత్రి రామ్ మేఘువాల్



**న్యూఢిల్లీ :** పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)కు సంబంధించి రూ.13,000 కోట్ల మోసపూరితంగా రుణం తీసుకున్న కేసులో ప్రమేయం ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్టు చేసినట్లు అధికార వర్గాలు సోమవారం తెలిపాయి. భారత దర్యాప్తు సంస్థల అప్పగింత అభ్యర్థన మేరకు పరారీలో ఉన్న ఆయనను అరెస్టు చేసినట్లు పేర్కొన్నాయి. ఈ కేసులో రెండో 'ప్రధాన నిందితుడు', ఛోక్సీ మేనల్లుడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీని అప్పగించాలని సిబిఐ, ఇడిల అభ్యర్థన ఆధారంగా శనివారం చర్య తీసుకున్నారు. గత ఏడాది వైద్య చికిత్స నిమిత్తం 65 ఏళ్ల ఛోక్సీ బెల్జియం వెళ్లినప్పుడు, తరువాయి 12లో






సిపిఐ(ఎం) నూతన ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి సోమవారం నాడు ఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయం అజయ్‌భవన్‌కు వచ్చి సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కలిసారు. ఈ సందర్భంగా భేటీలో వారితో పాటు సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు పల్లభ్‌సేన్‌గుప్తా, అన్నీ రాజా, సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధవాలె, నీలోత్పల్ బసు, ఆర్.అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# గిగ్, ప్లాట్ ఫాం వర్కర్ల భద్రతకు చట్టం

- బిల్లు ముసాయిదాను సిద్ధం చేయాలి
- ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలి
- ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు,
- అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలి
- మే డేన బిల్లు అమల్లోకి వచ్చేలా ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు సిఎం ఆదేశం




**ప్రజాపక్షం/హైదరాబాద్:**

గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సచివాలయంలో సోమవారం గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల తరువాయి 2లో



# క్షేత్రస్థాయిలో భూ భారతిపై అవగాహన

- ప్రతి మండల సదస్సుకు కలెక్టర్లు హాజరుకావాలి
- ఇందిరమ్మ ఇళ్ల జాబితాకు ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం ఉండాలి
- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలి
- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:**

రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతు లు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని సూచించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిహెచ్ఆర్‌డి)లో సోమవారం నిర్వహించిన సమావేశంలో భూ తరువాయి 2లో


వక్ఫ్ సవరణ చట్టంపై 'సుప్రీం'లో సిపిఐ రిట్ దాఖలు 12




# లారీ, కారు ఢీ

## ముగ్గురు దుర్మరణం

- జనగామ జిల్లా రాఘవాపూర్‌లో ఘటన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, స్టేషన్‌ఘనపూర్ మండలం రాఘవాపూర్ మధ్యలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన శ్రీను, అనంతలక్ష్మి, అనూష కుటుంబ సభ్యులతో గత కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. సోమవారం ఉదయం హన్మకొండకు వెళ్లి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కు వెళ్తుండగా రాఘవాపూర్ గోవర్ధనగిరి మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో అందులో ఉన్న శ్రీను, అనంతలక్ష్మి, అనూష అక్కడికక్కడే మృతిచెందారు. వీరిని జేసీబీల సహాయంతో కారు నుండి మృతదేహాలను బయటకు తీశారు.

# దేశంలోనే తొలి రాష్ట్రం

- తెలంగాణలో అమల్లోకి ఎస్‌సి వర్గీకరణ
- జిఒ 33 జారీ
- జిఒ కాపీని సిఎంకు అందజేసిన మంత్రివర్గ ఉపసంఘం
- ఇకపై విద్య, ఉద్యోగ నోటిఫికేషన్లు వర్తింపు



| గ్రూప్స్ | కులాల సంఖ్య | రిజర్వేషన్ శాతం |
|---|---|---|
| గ్రూప్-1 | 15 | (1) |
| గ్రూప్-2 | 18 | (9) |
| గ్రూప్-3 | 26 | (5) |

మొత్తం కులాలు-59
మొత్తం రిజర్వేషన్లు-15 శాతం

**ప్రజాపక్షం/హైదరాబాద్:**

రాష్ట్రంలో సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ వర్గీకరణ పోరాటానికి ఫలితం దక్కింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సోమవారం నుంచి ఎస్‌సి వర్గీకరణ అమలులోనికి వచ్చింది. దీంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే విద్య, ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్‌సి వర్గీకరణను అమలు కానుంది. ఇది వరకే విడుదల చేసిన నోటిఫికేషన్లకు ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్లు వర్తించబోదని ప్రభుత్వం స్పష్టం చేసింది. త్వరలోనే వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పలు పోస్టులకు నోటిఫికేషన్లను జారీ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నోటిఫికేషన్లలో 15 శాతం రిజర్వేషన్లలో ఎస్‌సి వర్గీకరణను అమలు చేయనున్నారు. ఎస్‌సి వర్గీకరణకు సంబంధించిన గెజిట్‌తో పాటు తెలంగాణ ఎస్‌సి (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ) నిబంధనలు అమలుకు జిఒ ఎం.ఎస్.నంబర్ 10, తెలంగాణ స్టేట్, సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996లోని 22వ నిబంధనకు సవరణకు సంబంధించిన జిఒ 99, తెలంగాణ ఎస్‌సి (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ)చట్టం 2025 అమలుకు సంబంధించి జిఒ నంబర్ 9, 2025 సంవత్సరంలో 15వ చట్టంగా చేరుస్తూ జిఒ 33 రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జారీ చేసింది. ఎస్‌సి వర్గీకరణ నిమిత్తం ఏర్పడిన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్, తరువాయి 2లో

# కెసిఆర్ ప్రమేయంతోనే బియ్యం కుంభకోణం

- సన్నబియ్యంపై బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదు
- తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు
- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్:**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం చంద్రశేఖర్‌రావు ప్రమేయంతోనే పెద్ద ఎత్తున 'రైస్ స్కామ్' జరిగిందని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. సన్న బియ్యం గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చి ఎగుమతి చేసిన విషయం మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కెటిఆర్ అరెస్టు కావాల్సిందేనన్నారు. గాంధీభవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభివృద్ధి చూసిని బిఆర్ఎస్ నేతలు తరువాయి 12లో










రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, బిసి సంఘాలు సోమవారం ఘనంగా నిర్వహించాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతోపాటు కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సహా పలువురు నివాళులు అర్పించారు.



# ప్రపంచం
WORLD NEWS


## గబాన్ అధ్యక్షుడుగా ఒలిగుయ్ ఎన్‌గుయేమా



**లిబ్రేవిల్ :** పశ్చిమ ఆఫ్రికాదేశం గబాన్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో సైనిక నాయకుడు బ్రైస్ ఒలిగి ఎన్‌గుయేమా ఘన విజయం సాధించారు. ఆయనకు 90 శాతం పైగా ఓట్లు లభించాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో 2023లో జరిగిన సైనిక తిరుగుబాటుకు ఎన్ గుయేమా నాయకత్వం వహించారు. ఆయనే దేశానికి తాత్కాలిక నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో ఆయన ఘనవిజయం సాధించినట్లు గబాన్ దేశ అంతర్గత మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి మొత్తం ఎనిమిదిమంది పోటీపడగా వారిలో ప్రధాన ప్రత్యర్థి అలియన్ క్లాడ్ బిలిబై ఎన్‌జేకు మూడుశాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. విస్తారమైన చమురు నిల్వలున్న గబాన్‌లో గణనీయంగా పేదరికం తాండవిస్తున్నది.

# నిప్పుతో చెలగాటమాడితే బూడిదైపోతావ్

### బంగ్లాదేశ్ నేత యూనుస్‌కు హసీనా హెచ్చరిక



**ఢాకా :** ''నిప్పుతో చెలగాటం ఆడితే అది నిన్ను కాల్చి బూడిద చేస్తుంది'' అని పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా (77) మహ్మద్ యూనుస్‌కు తీవ్ర హెచ్చరిక చేశారు. బంగ్లాదేశ్‌లో నూతన సంవత్సర వేడుకలు (పెహలే బైశాఖ్) రూపం మార్చేసి కొత్త తరహాలో చేసిన తరుణంలో ప్రవాసం నుండి మొదటిసారి స్పందించి ఈ ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతున్నాయి. ఐతే ఇప్పుడు కొత్త మార్పులతో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ''ఈ విదేశీ శక్తులను దేశం నుండి తరిమికొడదాం, మన జాతి శత్రువులను, మన సంస్కృతి శత్రువులను తరిమికొడదాం'' అని పిలుపు ఇచ్చారు. అనారోగ్యకరమైన, నీచమైన, సంస్కృతిరూపురేఖలను మార్చేసే తీరును తిరస్కరిద్దాం'' అని పిలుపు ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 700 సంవత్సరాలుగా ఏటా జరిగే ''మంగళ్‌శోభాయాత్ర'' పేరు హిందూమతానికి సంబంధించినదని హఫజత్ ఏ ఇస్లాం వంటి ముస్లిం మతఛాందస సంస్థలు ఇచ్చిన పిలుపు మేరకు బంగ్లాదేశ్‌లో నూతన సంవత్సర వేడుకలను ''ఆనందో శోభయాత్ర''గా మార్పు చేశారు. ఈ పేరు మార్పులో ఢాకా విశ్వవిద్యాలయం ప్రధానభూమిక వహించింది. ఐతే 2016లో యునెస్కో ఈ ''మంగళ్ శోభయాత్ర''ను అంతర్జాతీయ మానవత్వ వారసత్వం''గా గుర్తించింది. ''ఈ విధంగా సంస్కృతిని నాశనం చేసేవారు దేశాన్ని విజయం వైపు తీసుకువెళ్ళలేరు'' అని హసీనా ఈ సందర్భంగా విమర్శించారు. బంగ్లాదేశ్ తాత్కాలిక నాయకుడు యూనుస్ విదేశీ శక్తులతో చేతులు కలిపి దేశాన్ని నాశనం చేస్తున్నారని హసీనా విమర్శించారు. యూనుస్ అధికారంలోకి వచ్చిన ప్పటినుండీ హసీనా కుటుంబంపై కక్షకట్టి ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారు. ఆమె ఆస్తులను స్తంభింపజేయడం, ఆమెకు రెండుమూడుసార్లు అరెస్టు వారెంట్లు జారీచేయడం, ఆమెను అప్పగించాలని భారత్‌కు ఉత్తర్వులు ఇవ్వడం, బంగ్లాదేశ్‌లో ఉన్న హసీనా తండ్రి,తాతల ఆస్తులను ధ్వంసంచేయించే అల్లర్లకు ఆజ్యం పోయడం వంటి చర్యలు ఇప్పటివరకూ ఎన్నిజరిగినాగానీ హసీనా నోరు విప్పకుండా ఉన్నారు. ఇటీవల బంగ్లాదేశ్ కోర్టు ఆమెకు మరోసారి అరెస్టు వారెంటు జారీ చేసింది. ఈ పూర్వరంగంలో హసీనా ఒక ప్రకటన చేస్తూ, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య వ్యతిరేక శక్తులన్నీ దేశాన్ని గుప్పిట బిగించాయనీ, అక్రమంగా అధికారాన్ని చేజిక్కించుకున్నాయని, దేశంలో ఉన్న లౌకిక సంస్కృతిని నాశనం చేసి మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు ఈ స్వాతంత్ర్య వ్యతిరేక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని షేక్ హసీనా తన ప్రకటనలో విమర్శించారు. ''ఈరోజున స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను వ్యతిరేకించే శక్తులు అక్రమంగా బంగ్లాదేశ్‌లో అధికారాన్ని స్వాధీనం చేసుకున్నాయి, బెంగాలీ సంస్కృతిని నాశనం చేసేందుకు వారు ఎంతో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు'' అని హసీనా విమర్శించారు. ''గతంలో దేశ స్వాతంత్ర్య వ్యతిరేక శక్తులు తలెత్తిన ప్రతిసారీ దేశ చరిత్ర,సంస్కృతులపై దాడులు చేశాయనీ, ఇప్పుడు కూడా అవే పరిస్థితులు బంగ్లాదేశ్‌లో నెలకున్నాయని హసీనా ఆందోళన వ్యక్తం చేశారు. వారు కేవలం మంగళ్ శోభయాత్రను అడ్డుకోవడమేకాకుండా, దాని పేరు కూడా మార్చేశారన్నారు.

## ఈక్వెడార్ అధ్యక్ష ఎన్నికల్లో
# నోబోవా గెలుపు

### రీకౌంటింగ్‌కు గొంజాలెజ్ డిమాండ్





**క్విటో :** దక్షిణ అమెరికా ఈశాన్యప్రాంత దేశం ఈక్వెడార్ అధ్యక్ష ఎన్నికల్లో డేనియల్ నబోయా విజయం సాధించారు. 90 శాతం ఓట్లు తిరుగులేకుండా నబోయాకు అనుకూలంగా ఉన్నాయని రెండో రౌండ్ ఎన్నికల అనంతరం ఈక్వెడార్ ఎలక్షన్ కౌన్సిల్ ప్రకటించింది. డేనియల్ నబోయా అధ్యక్ష పదవిని, మరియా జోస్ పింటో ఉపాధ్యక్ష పదవిని గెలుచుకున్నారని ఎన్నికల కౌన్సిల్ అధిపతి డయానా అటమియంట్ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు. రెండో రౌండ్ ఎన్నికల ఫలితాలు ప్రజల మనోభిప్రాయాలకు దర్పణంగా నిలిచాయన్నారు. ఐతే వోబోవాకు ప్రత్యర్థిగా ఈ ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చిన సిటిజన్స్ రివల్యూషనరీ మూమెంట్ నాయకురాలు లూయిసా గొంజాలెజ్ ఓటమిని అంగీకరించేందుకు తిరస్కరించారు. ఓట్లను తిరిగి లెక్కించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల కౌన్సిల్ సమాచారం ప్రకారం వోబోవాకు 55.88 శాతం ఓట్లు లభించగా, గొంజాలెజ్‌కు 44.12 శాతం ఓట్లు లభించాయి. వీరిద్దరి మధ్యా 10.10 లక్షల ఓట్లు తేడా ఉంది. 2023 అక్టోబరులో జరిగిన ఎన్నికల్లో నోబోవా అధ్యక్షుడుగా గెలిచారు. దేశంలో నియంతృత్వ తరహా పాలన సాగిస్తున్నారని గొంజాలెజ్ తీవ్రస్థాయిలో నోబోవా పనితీరును వ్యతిరేకించారు. రాఫెల్ కొరియా దేశాధ్యక్షుడుగా ఉండగా (2017) గొంజాలెజ్ ఆ ప్రభుత్వంలో పలు పదవులు నిర్వహించారు. తాను గెలిస్తే పేదరికాన్ని నిర్మూలించి విద్యుత్ సదుపాయాలు పెంచుతానని గొంజాలెజ్ హామీ ఇచ్చారు. కానీ నోబోవా గెలిచారు.

### నోబెల్ బహుమతి గ్రహీత
## లాటిన్ అమెరికా రచయిత 'లోసా' మృతి



**లిమా :** లాటిన్‌అమెరికా దేశాలలో ప్రముఖ అభ్యుదయ విప్లవ రచయిత మారియో వర్గాస్ లోసా కన్నుమూశారు. ఆయన వయసు 89 సంవత్సరాలు. స్వదేశం పెరూ రాజధాని లిమాలో తన 89వ యేట లోసా మరణించారు. ఆయన రచనాపాటవానికిగాను 2010లో లోసాకు ప్రఖ్యాత నోబెల్ బహుమతి లభించింది. 1936లో దక్షిణ పెరూలోని అరిక్విపాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో లోసా జన్మించారు. బాల్యంలోనే ఆయన తల్లిదండ్రులు విడాకులు తీసుకోవడంతో బొలీవియాలోని కోచబాంబాకు వెళ్ళి తాతా బామ్మలవద్ద పెరిగాడు. తర్వాత పెరూకు తిరిగి వచ్చి 16 వయసులోనే రచనావ్యాసంగం ప్రారంభించారు 1962లో 'ద టైమ్ ఆఫ్ ద హీరో' ఆయన నవల ప్రచురితమైనప్పుడు పెరూలో సైనిక రాజకీయాలు నడుస్తున్నాయి. అవినీతి, నియంతృత్వాలను ఆయన ఆ నవలలో ప్రతిఘటించారు. దేశంలో జరుగుతున్న హింస,అరాచకాలను ఆయన వ్యతిరేకించారు. దీంతో ఆయన రచనలు 1000 ప్రతులను ఒక స్కూలు ఆవరణలో దగ్ధం చేశారు. 1966లో ''గ్రీన్ హౌస్'' రెండో నవల ప్రచురితమైంది. లాటిన్ అమెరికాలో అస్థిరత్వాన్ని, హింసను ఆయన తన నవలల్లో కళ్ళకుకట్టారు. యాభైకి పైగా ఆయన చేసిన రచనలు అనేక భాషల్లోకి అనువాదమయ్యాయి. ఆయన రచనలకు ఎంతో పేరుప్రఖ్యాతులు లభించాయి. హింస, నియంతృత్వాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన రచనలు ఆయనను హీరోను చేశాయి. ఆయన భాషాపటిమ, భావ వ్యక్తీకరణకు ప్రపంచం ఫిదా అయ్యింది. పీపుల్స్ లిబర్టీపార్టీ, డెమోక్రటిక్ ఫ్రంట్‌లతో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. లాటిన్ అమెరికాలో ఎంతో మంది రచయితల తరహాలోనే లోసా కూడా రాజకీయ కార్యకలాపాలలో ఎంతో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఫైడల్ కాస్ట్రో క్యూబాలో నడిపిన విప్లవ పోరాటానికి బాల్యం నుండీ ఆయన గట్టి మద్దతుదారుగా నిలిచారు. తర్వాత ఆయన ఆలోచనల్లో మార్పులు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు అనుసరించే జాతీయవాదాన్ని ఆ ముసుగులో సాగే పచ్చిమితవాదాన్ని ఆయన తీవ్రంగా ప్రతిఘటించారు. 1990లో పెరూ అధ్యక్ష పదవికి పోటీచేశారు. ఆల్బెర్టో ఫుజిమోరి ఆ ఎన్నికల్లో గెలిచారు.

## నాటో రెచ్చగొట్టిన ఫలితమే సుమీపై రష్యా దాడి!



**బెల్గ్రేడ్ :** ఉక్రేన్‌లో యుద్ధ విరమణ జరిగే పరిస్థితులు కనిపించడంలేదని నాటో కూటమి మూడురోజులక్రితం జరిపిన సమావేశంలో పేర్కొంది. ఉక్రేన్‌కు 24 బిలియన్ డాలర్ల యుద్ధ సహాయాన్ని చేయాలని తీర్మానం చేశాయి. ఈ తీర్మానం రష్యాకు ఒక పెద్ద హెచ్చరిక అని కూడా నాటో కూటమి,ఉక్రేన్ మిత్రదేశాలు ప్రకటించాయి. ఉక్రేన్‌కు సైనిక సహాయం చేసిన రెండో రోజునే సుమీపై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడింది. నాటో రెచ్చగొట్టే చర్యలే ఉక్రేన్ వినాశనానికి కారణమవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధవిరమణ, శాంతి యత్నాలు జరుగుతున్న సమయంలో నాటో కూటమి సమావేశమై సైనిక సహాయం చేయడం రష్యాను రెచ్చగొట్టడమేనని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా క్రైస్తవుల పవిత్ర వారోత్సవం 'పామ్ సండే' నాడు సుమీపై రష్యా దాడిని ప్రపంచం కఠినంగా ప్రతిఘటించాలని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. సుమీలో ఏం జరిగిందో వచ్చి చూడండి, మా దుస్థితి ఏమిటో తెలుసుకోండి, ప్రపంచ నాయకులు రష్యాను తీవ్రంగా దండించాలి, అసలు పుతిన్‌కు శాంతిపట్ల మక్కువలేదు, యుద్ధాన్ని విరమించాలనే ఉద్దేశం లేదన్నారు.

**రష్యా దాడికి ట్రంప్ సహా పలువురి ఖండన**

ఈశాన్య ఉక్రేన్‌లో రష్యా క్షిపణి దాడుల ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుమీలో దాడిని భయంకరచర్యగా పేర్కొన్నారు. సుమీపై క్షిపణుల దాడిలో 34 మంది సామాన్య పౌరులు మరణించారు. 117 మంది గాయపడ్డారు. క్రైస్తవుల పవిత్ర వారోత్సవం 'పామ్ సండే' సందర్భంగా ప్రజలు బయట గుమిగూడిన సందర్భంగా ఆదివారం ఉదయం సుమీలో నివాస ప్రాంతాలపై జరిగిన క్షిపణుల దాడిని వ్యూహాత్మక తప్పిదంగా పలువురు నాయకులు విమర్శిస్తున్నారు. క్షిపణిదాడి చర్యను భయంకర విషయం (హారిబుల్ థింగ్)గా ట్రంప్ పేర్కొన్నారు. అసలు యుద్ధం చేయడం, సామాన్యపౌరులను చంపడమే పెద్ద తప్పిదమని అన్నారు. ఐతే ఈ సందర్భంగా గాజాలో జరుగుతున్న నరమేధాన్ని ఆయన ప్రస్తావించలేదు. పామ్‌బీచ్ ప్రాంతం నుండి వాషింగ్టన్‌కు వెళుతూ విమానంలో ట్రంప్ పాత్రికేయులతో మాట్లాడారు. 'పుతిన్ తప్పు చేశారని నాకు చెప్పారు, ఇది చాలా భయంకరమైన విషయం, మేం మాట్లాడతాం'' అన్నారు. ఐతే ఎవరితో మాట్లాడతారు? ఏం మాట్లాడతారన్న విషయాలపై ట్రంప్ వివరణ ఇవ్వలేదు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో గడచిన శుక్రవారంనాడు పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక దూత విట్‌కాఫ్ సమావేశం జరిపి యుద్ధ నివారణ చర్యలు, ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ చర్యలపై సంప్రదింపులు జరిపారు. ఈ సంప్రదింపులు జరిగిన రెండు రోజులతర్వాత 'పామ్ సండే' నాడు రష్యా దళాలు ఉక్రేన్‌పై దాడి చేయడం సర్వత్రా విమర్శలకు గురవుతున్నది. వాషింగ్టన్ కార్యాలయం అధికారికంగా ఈ ఘటనపై వేలెత్తిచూపించి విమర్శలు చేయనప్పటికీ అమెరికా విదేశాంగమంత్రి మార్క్ రుబియో మాత్రం సుమీలో మరణాలపట్ల ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి తీవ్ర సంతాపం తెలియజేశారు. యూరోపియన్ కమిషన్ ఛైర్మన్ ఉర్సులా వోండర్‌లేయన్ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ పుతిన్‌ను దురాక్రమణదారుడుగా పేర్కొన్నారు. ఆయన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించారన్నారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ సుమీపై దాడిని సమ్మతింపరాని తీవ్ర హింసగా పేర్కొన్నారు. ఉక్రేన్‌కు తామందరం మద్దతుగా ఉన్నామన్నారు. బ్రిటన్ ప్రధానమంత్రి స్టార్‌మర్ ఒక ప్రకటనలో, తక్షణం కాల్పుల విరమణ ఒప్పందాన్ని పుతిన్ అమలు చేయాలన్నారు.

## భద్రతకు చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్ కు మార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్ర త, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశం లో ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే తయారు చేసిన ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉం డాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్‌లైన్‌లో అందుబాటు లో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్స్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు.గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించే విధంగా 2023 డిసెంబర్ 30న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

## శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిందని తెలిపారు.సేకరించి మిగులు భూ ములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పం చిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసింది.కానీ, గత పాలకులు ఉన్నపళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి స్వార్థంతో ధరణి పోర్టల్ తీసుకొచ్చారని ఆరోపించారు.అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని,అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు.రెవెన్యూ సిబ్బందిని గత ముఖ్యమంత్రి ఎన్నో రకాలుగా అవమానించారని, రెవెన్యూ సిబ్బంది అంటే.. ప్రజలను దోచుకునే వారిగాచిత్రీకరించారని విమర్శించారు.ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు.గ్రామాల్లో రైతు సమస్యలను పరిష్కరించే ఉద్యోగులను తొలగించారని చెప్పారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వివిధ కార్యక్రమాల సందర్భంగా, అదేవిధంగా అనేక సభల్లో "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది,ఆ తరువాత ధరణి నిచబంగాళాఖాతంలో వేస్తుంద"తాము ఆనాడే ప్రకటించామని తెలిపారు. ఇందులో భాగంగానే నేడు రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను పూర్తి వ్యతిరేకం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.రెవెన్యూ సిబ్బంది మా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.రైతుల హక్కులు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగులు కూడా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం,అధికారులు వేర్వేరు కాదు.రెవెన్యూ సిబ్బంది,ప్రభుత్వం కలిసి నడిస్తేనే ఏదైనా విజయవంతమవుతుంది. ప్రతి మనిషికి ఆధార్ వలే.. ప్రతి భూమికి భూధార్ తెస్తాం.ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో నెంబర్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేద్దాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**భూమికి,మనిషికి మధ్య విడదీయరాని బంధం : – భట్టి**

అంతకుముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో భూమికి,మనిషికి మధ్యన విడదీయరాని బంధం ఉందని,భూమితో పెన వేసుకున్న రాష్ట్రంలో గత తెలంగాణ ప్రభుత్వం ధరణి అనే దౌర్భాగ్యమైన చట్టాన్ని తీసుకువచ్చి చిచ్చు పెట్టిందన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన 25 లక్షల ఎకరాలను అన్యాక్రాంతం చేసిన ధరణి ని బంగాళాఖాతంలో వేస్తామని ఇచ్చిన మాటను నెరవేర్చుకుందామని ఆయన స్పష్టం చేశారు.ఏప్రిల్ 14 చరిత్రాత్మకమైన రోజని భట్టి విక్రమార్క అన్నారు.అంబేద్కర్ జయంతి రోజునే భూభారతి చట్టం అమల్లోకి వస్తోందని చెప్పారు.దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో చట్టాలు వచ్చాయి.తెలంగాణ చరిత్రలో భూభారతి చట్టం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు.ధరణి పోర్టల్ రైతుల పాలిట శాపంగా మారిందని, రైతుల హక్కులను కాలరాసేలా ధరణి పోర్టల్ ఉందని ఎన్నిసార్లు చెప్పినా గత టిఆర్ఎస్ ప్రభుత్వం వినలేదు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, షబ్బీర్ అలీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు,పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,కాలే యాదయ్య,అరికె పూడి గాంధీ,వీర్లపల్లి శంకర్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జెఏసి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం 2025 అమలులోకి తీసుకువచ్చి, రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు తెలంగాణ ఉద్యోగుల జెఏసి, డిప్యూటీ కలెక్టర్‌ల అసోసియేషన్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున జెఏసి ఛైర్మన్ వి.లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూ భారతి చట్టం 2025 ప్రారంభోత్సవం సందర్భంగా వి.లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టిజిటివి అధ్యక్ష,కార్యదర్శులు సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## భూ భారతిపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

భారతి, ఇందిరమ్మ ఇళ్లు, వేసవి తాగు నీటి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిఎం సూచించారు. భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం అన్నారు. గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని, భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని సిఎం తెలిపారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, వివిధ మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరు కావాలని, సంబంధిత మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతారని సిఎం తెలిపారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.కేశవరావు, మహ్మద్ షబ్బీర్‌అలీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకాధికారి నియామకం**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సిఎం సూచించారు. ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రికి పంపాలని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదించిన అనంతరమే ఇళ్ల జాబితా ఖరారవుతుందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని సిఎం తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాకు నియమించిన సీనియర్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ఆ జిల్లాల కలెక్టర్లతో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇళ్ల మంజూరులో ఏ దశలోనూ ఎవరూ ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గొద్దని, ఎక్కడైనా అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే మండల స్థాయి కమిటీ, ప్రత్యేకాధికారిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించినందున జనాభా ప్రాతిపదికన, ఆ గ్రామాలకు ఇళ్ల కేటాయింపు ఉండాలని, ఈ విషయంలో హేతుబద్ధత పాటించాలని సిఎం సూచించారు. నిర్దేశిత సమయం ఆధారంగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగించాలని, ఇందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిఎం ఆదేశించారు.

**ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు**

వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. తాగు నీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు. కలెక్టర్లు సైతం డ్యాష్ బోర్డు ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీటి వనరులు, సరఫరాలపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే ఎలా పరిష్కరించాలనే దానిపై ప్రత్యామ్నాయ ప్రణాళిక ఉండాలని సిఎం అన్నారు. పలు గ్రామాలకు తాగు నీటి సరఫరా పైపులైను వ్యవస్థ లేదని, పలు ఇళ్లకు నల్లాలు లేవని, ఆ ప్రాంతాల్లోనూ తాగు నీటి సమస్య రాకుండా చూడాలని సిఎం అన్నారు. కోయగూడేలు, చెంచు పెంటలు, ఇతర గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం కలెక్టర్లను ఆదేశించారు. తాగు నీటి సరఫరా పైపులైన్లు, మోటార్ల మరమ్మతులు, బోర్ల రిపేర్లకు సంబంధించి కలెక్టర్లకు ఇప్పటికే నిధులు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని సిఎం తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరా మోటార్లు కాలిపోయినప్పుడు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు కలెక్టర్లు వెంటనే సిఎస్‌కు సమాచారం అందజేయాలని, వాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని సిఎస్‌ను సిఎం ఆదేశించారు.

## దేశంలోనే తొలి రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఉప సంఘం సభ్యులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఎస్‌సి వర్గీకరణకు సంబంధించిన ఉత్తర్వుల తుది పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బిసిసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపి బలరామ్‌నాయక్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, సిఎం సలహాదారు వేం .నరేంద్‌రెడ్డి, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్‌సి డిపార్ట్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ తదితరులు ఉన్నారు. కాగా ఎస్‌సి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8వ తేదీన కి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించగా, అందుకు గవర్నర్ ఆమోదముద్ర వేశారు. దీంతో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అధికారులు గెజిట్‌ను విడుదల చేశారు.

**ప్రిఫరెన్షియల్ విధానం అమలు**

**మహిళలకు 33.1/3 శాతం రిజర్వేషన్**

ఎస్‌సి వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రిఫరెన్షియల్ విధానాన్ని అమలు చేయనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఎస్‌సి (రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ ) నిబంధనలు అమలుకు జిఒ ఎం.ఎస్.నంబర్ 10ను జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలను క్రమబద్ధంగా, సమాన పద్ధతిలో భర్తీ చేయనుంది. ఎస్‌సి గ్రూప్ 1కు కేటాయించిన ఒక శాతం రిజర్వేషన్‌లో గ్రూప్ 1 ఉప కులాలలో అర్హులైన వారు లేకపోతే, ఆ తదుపరి ప్రాధాన్యత కలిగిన గ్రూప్ 2( 9 శాతం రిజర్వేషన్లు) ఉప కులాలతో భర్తీ చేస్తారు. ఒక వేళ ఈ ఉప కులాలలో కూడా అర్హులు లేకపోతే మరో ప్రాధాన్యత కలిగిన గ్రూప్ 3 ( ఐదు శాతం రిజర్వేషన్లు) ఉపకులాలతో భర్తీ చేస్తారు. ఒక దశలో ఈ మూడు గ్రూపులలో ఎవ్వరూ అర్హులు రాకపోతే గ్రూప్ 1కు కేటాయించిన పోస్టును ఇతర కులాలకు చెందిన వారితో భర్తీ చేయకుండా క్యారిఫార్వర్డ్ చేస్తారు. అలాగే ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్లలో మహిళలకు 33.1/3 శాతం రిజర్వేషన్లను కల్పించారు.

**'ఎస్‌సి వర్గీకరణ' అమలు కాంగ్రెస్**

**సామాజిక న్యాయనికి నిదర్శనం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నదనేందుకు ఎస్‌సి వర్గీకరణ అమలు తీరే నిదర్శనమని ఎస్‌సి వర్గీకరణ మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాబోయే 2023 జనాభా లెక్కల ప్రకారం ఎస్‌సి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచుతామని పునరుద్ఘాటించారు. మోసం, అబద్దాలకు పెటెంట్ బిఆర్‌ఎస్ అని ఎద్దేవా చేశారు. హైదరాబా ద్‌లోని సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపి బలరాంనాయక్, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్,ఎస్‌సి డిపార్ట్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎస్‌సి వర్గీకరణకు సంబంధించి జిఒలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల ఎస్‌సి వర్గీకరణ డిమాండ్‌ను నెరవేర్చిందన్నారు.గతంలో అనేక ప్రభుత్వాలు ఎస్‌సి వర్గీకరణకు మద్దతుగా తీర్మానాలు ఆమోదించినప్పటికీ అమలు చేయలేదని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ అమలుకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మద్దతిచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్‌సి, వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు.

**వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదు: మంత్రి దామోదరరాజనర్సింహ**

మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వర్గీకరణ ఏ కులానికీ వ్యతిరేకం కాదని, దళితుల్లో ఉన్న అంతర్గత వెనుకబాటుతనం, అసమానతలను తొలగించేందుకే వర్గీకరణ అమలు చేస్తున్నామని వివరించారు. సమానత్వం,సామాజిక న్యాయం కోసమే జీవితాంతం పరితపించిన రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి రోజున వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం సంతోషకరమన్నారు.వర్గీకరణ కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ఎల్లకాలం గుర్తుంచుకుంటామని, వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని మంత్రి భరోసనిచ్చారు. కమిషన్ నివేదిక ఆధారంగా అత్యంత వెనుకబడిన 15 కులాలను జనాభా ప్రకారం0.5 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉన్నప్పటికీ,వారిని గ్రూపు 1లో చేర్చి,1 శాతం రిజర్వేషన్ కేటాయించామని వివరించారు. మొత్తం 59 కులాల్లో 33 కులాల ఇది వరకు ఉన్న వర్గీకరణలోను కొనసాగుతున్నాయని, 26 కులాలపైనే(1,78,914 జనాభా) ప్రభావం పడుతుందని వివరించారు. మంత్రివర్గ ఉప సంఘం మంగళవారం సమావేశమై వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తిస్తామన్నారు.

**59 కులాలు.. మూడు గ్రూపులు**

రాష్ట్రంలో ఎస్‌సిలోని మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. ఇందులో గ్రూప్1లో 15 ఉప కులాలు,గ్రూప్2లో 18 ఉపకులాలు, గ్రూప్3లో 26 ఉప కులాలుగా విభజించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేశారు.

**గ్రూప్ -1 (15 కులాలు -ఒక శాతం రిజర్వేషన్ ):** బావురి, బేడా(బుడ్గ) జంగం, చాచాటి, డక్కల్, దొక్కల్వార్, జగ్గలి, కొలుపులవాండ్లు, పంబాడ, పంబాడ, పంబాలా, /మాంగ్, మాంగ్ గరోడి, మన్నే, ముష్టి, మాతంగి, మెహతర్, ముండాల, సంబన్, సప్రు.

**గ్రూప్ -2(18 కులాలు–9 శాతం రిజర్వేషన్ ) :**అరుంధతీయ, బైండ్ల, చమర్, మోచీ, ముచి, చమర్‌రవిదాస్, చమర్‌రోహిదాస్, చంబర్, చండాల, దండాసి, డోమ్, డోంబరా, పైడి, పానో, ఎల్లమ్మల్వార్, ఎల్లమ్మలవాండ్లు, గోడారి, జాంబువులు, మాదిగ, మాదిగ దాసు, మష్టీన్, షామిడి, పంచమ, పరియ,సమగర, సిందోల్లు(చిందోల్లు), యాటల, వల్లువన్.

**గ్రూప్ -3(26 కులాలు–5 శాతం రిజర్వేషన్ ) :** ఆదిఆంధ్ర,ఆది ద్రావిడ, అనాముక్, అరేమాల, అర్వమాల, బారికి, బ్యాగర, బ్యాగరి, చలవాడి, డోర్, ఘాసి, హడ్డి, రెల్లి, చాచండి, గోసంగి,హోలేయా, హోలేయా దాసరి, మాదాసికురువ, మాదారి కురువ,మహర్, మాల, మాల అయ్యవార్, మాల దాసరి, మాలదాసు, మాల హన్నాయ్, మాలజంగం, మాల మస్తీ, మాల సాలే ,నేతకాని, మాల సన్యాసి,మితఅయ్యల్వార్, పాకీ, మోటీ, తోటీ, రెల్లి.



# జనరల్
STATE & REGIONAL NEWS


## జగన్‌ను చంపేందుకు కుట్ర
### వైఎస్‌ఆర్‌సిపి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని అంతమొందించేందుకు మా ఇంటెలిజెన్స్ చీఫ్ ఎబి.వెకంటేశ్వరరావు నిందితులతో కలిసి కుట్రకు పాల్పడుతున్నారని రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎపిలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్ పోర్ట్‌లో అక్టోబర్ 25, 2018న ముందస్తు ప్రణాళికతో శ్రీనివాస్ అనే వ్యక్తి హత్యా యత్నం చేశాడని ఎన్ ఐఎ చార్జిషీట్‌లో కూడా పేర్కొందని తెలిపారు. ఇలాంటి నిందితుడి ఇంటికి ఎబి.వెకంటేశ్వరరావు వెళ్లి సమావేశమై చర్చిండం దేనికి సంకేతమని ప్రశ్నించారు. గతంలో జగన్ హత్య మిస్ అయ్యింది. ఈసారి పక్కా ప్రణాళికతో అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈసమావేశం జరిగినట్లు తాము భావిస్తున్నామన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి
### పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, దామోదర్ రాజనర్సింహ





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎం.పి. అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎం.పి. అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, అధికారులు, దళిత సంఘాలు, బిసి సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. రాజ కీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబే ద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. వాడ వాడల ఉత్సాహపూరిత వాతావ రణంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన కుల, సామాజిక సేవ సంఘాలు, రాజకీయ పార్టీలు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను వారు కొనియాడారు. గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన మంత్రులు**

సచివాలయం పక్కనే ఎన్‌టిఆర్ మార్గ్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పెద్ద విగ్రహం ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎం.పి. అంజన్ కుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు. పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గ్యాలరీ రాజ్యాంగ గుర్తులు, చిహ్నాలు ఫొటో గ్యాలరీలను వారు పరిశీలించారు.

**సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో**

డాక్టర్ బి.బిఆర్. అంబేద్కర్ జయంతి సంద ర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవ న్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్య వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పూలమాలేసి నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, నాయకులు కలకొండ కాంతయ్య, పానుగంటి పర్వతాలు, మారుపాక అనిల్ కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి శ్రీమాన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవిందరావు, మూర్తి, బోయ శ్రీరాములు, బోడా అంజయ్య, సందీప్, విజయ్, వినోద్, శివ పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగ ణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి సంద ర్భంగా మొక్కలు నాటి స్ఫూర్తిని చాటిన యువ జన కాంగ్రెస్ నేతలకు ఆయన అభినందనలు తెలి పారు. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తి సామాజిక రాజ్యాంగ పరిరక్షణకు యువజన కాంగ్రెస్ కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ట్యాంక్‌బండ్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్ర హానికి ఎంఎల్‌సి, తెలంగాణ జన సమితి (టిజె ఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య





క్రమంలో టిజెఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకర్‌రావు, పల్లె వినయ్, రమేష్ ముది రాజ్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచం దర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రగిరి సత్య నారాయణ, మహిళా జన సమితి నాయకురాలు పుష్పలీల, నాయకులు రమేష్, సురేష్, ఇస్మా యిల్, లక్ష్మణ్, మాణిక్యం, జహురుద్దీన్ పాల్గొన్నారు.

**గాంధీభవన్‌లో..**

గాంధీ భవన్‌లో బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి హనుమంతరావు, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎంఎల్‌ఎ పాల్వాయ్ హరీశ్ బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం నాంపల్లి కార్యా లయం నుండి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఇతర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహానికి తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నేనావత్ రూప్‌సింగ్ నాయక్, సహాయ కార్యదర్శి వడతీయ దసరు, పేతురు, మహమూద్ తదిత రులు పాల్గొన్నారు. బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, ఎంఎల్‌సి మధుసూదనచారి, మాజీ మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ మార్గ్‌లోని పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఎల్‌సి కల్వకుంట్ల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు.

# మతోన్మాద శక్తుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుదాం



### బడుగుల ఆశాజ్యోతి.. మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్
### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యుడు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టా ఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గా లకు, మానవ హక్కులకు దిక్సూచి అంబేద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేం దుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య దర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో పెళ్లి - రౌడీషీటర్ దారుణ హత్య

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మూడు రోజుల్లో పెళ్లి ముహూర్తం పెట్టుకున్న పెళ్లి కుమారుడు (రౌడీ షీటర్) రెయిన్‌బజార్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రెయిన్‌బజార్‌కు చెందిన మహ్మద్ మసియుద్దీన్ (29) ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నాడు. ఈనెల 17న అతని పెళ్లి నిశ్చయమైంది. 19వ తేదీన చంపాపే ట్‌లోని ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌లో విందు ఏర్పాట్లు కూడా జరిగాయి. ఈ క్రమంలోనే మసియుద్దీన్ పెళ్లి పనుల్లో ఉండగా దారుణ హత్యకు గురికావ డంతో పాతబస్తీలో ఉద్రిక్తత నెలకొంది. రెయిన్‌బ జార్‌లో నడిరోడ్డుపై కాపుకాచిన ప్రత్యర్థులు కత్తు లతో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచి చంపారు. హత్య చేసిన ప్రత్యర్థులు ఉమర్‌ఖాన్, ఆరిఫ్, మహ్మద్‌లు పోలీసుల ముందు లొంగిపో యారు. సమాచారం అందుకున్న పోలీసుల ఘటనా స్థలానికి చేరుకుని ఘటనా స్థలంలో ఆధా రాలు సేకరించారు. సిసిటివి ఫుటేజీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అతని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసు పత్రికి తరలించారు. హత్యకు పాతకక్షలే కారణ మని నిందితులు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ఈ ఘటనతో పాతబస్తీలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

### ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు
# సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలి

### ప్రజావాణి అర్జీలపై సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవం తమైన విధానాలు అమలుచేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. దీంతో మండలస్థాయిలో, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలు వెంటవెంటనే అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతుం డడం హర్షణీయమన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగు తున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి, అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో సోమవారం జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావే శంలో పాల్గొన్నారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్‌లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడిక క్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధి కారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, ముఖ్య మంత్రికి లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుం టుందని అన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకోవా ల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయటం వేగవంతమవుతుందని అన్నారు.

**అర్జీల వివరాలతో ఈ పోర్టల్ :** అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబా టులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచిం చారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందు గా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్


### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి :** ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహోన్నత వ్యక్తి, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించు కొని జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావులతో కలిసి ఆవి ష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమ వుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫ లకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీనవ ర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్‌ను గౌర వించుకోవడం జరిగిందని, అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుస రిస్తూ అహర్నిశలు కృషిచేస్తుందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐబి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్ర హాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవే గంగా చేయడం జరుగు తుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థా పన చేయడం జరిగిం దని తెలిపారు. 195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు, భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపా లిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయలు, ఎన్ పిడిసిఎల్ శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయ లతో 4 పనులు, పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు 17 కోట్ల రూపాయలతో 2 పనులు, టిజిఇడబ్ల్యుఐడిసి పరిధిలోని 31 పాఠశాల లలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు, సింగరేణి పరి ధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవి ష్కరించడం జరిగిందని, మంచిర్యాల అభివృ ద్ధికి అందరం సమిష్టిగా కృషిచేద్దామని తెలి పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మనుస్మృతి తిరోగమన భావజాలాన్ని
# వ్యతిరేకించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి



మగ్దూంభవన్‌లో

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దళిత, బహుజనులు, మహిళలు, మైనారిటీల హక్కులను తీవ్రంగా సమర్థించే వ్యక్తిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనుస్మృతి తిరోగమన భావజాలానికి తీవ్రంగా వ్యతిరేకించేవారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహానికి చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మనుస్మృతి అమలు చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఆధునిక భారతదే శాన్ని మార్గనిర్దేశం చేసే సమగ్ర భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలను ప్రత్యేక్షంగా అమలుచేస్తుందని మండిపడ్డారు. చట్టాల సవరణలతో రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం, హక్కులు కల్పించాడని గుర్తుచేశారు. ఈ.టి.నరసింహ మాట్లాడుతూ రాజ్యాం గాన్ని అణగదొక్కడానికి, డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని క్షీణింపజేయడానికి బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజ్యాంగంలోని ప్రధాన సూత్రాలను ధ్వంసం చేసేందుకు మోదీ ప్రభుత్వం చట్ట సవరణలను చేస్తుంద న్నారు. ఈ సవరణలను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల హక్కులను కాలరా స్తోందని మండిపడ్డారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం విలువలను బిజెపి తూట్లు పొడవడాన్ని బలమైన పోరాటాల ద్వారా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, నాయకులు కల్యాణ్, అనిల్, వంశీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ వాస్తవ దూరంగా మాట్లాడటం విడ్డూరం
### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హెసియుపై ప్రధాని నరేంద్రమోదీ వాస్త వాలకు దూరంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హెచ్‌సియుపై అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఫేక్ వీడియోలు చేసిన వారిపై తాము హై కోర్టు లో పిటిషన్ వేయగానే వీడియోలు అందరూ డిలిట్ చేశారని గుర్తుచేశారు. తెలిసి తెలియని సమాచారం తో మోదీ మాట్లాడారని, వ్యక్తికి ఉన్న వాక్ స్వాతంత్ర్యంను దుర్వినియోగం చేశా రని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు మీ ఆఫీస్ ద్వారా తెలుసుకుని మాట్లాడండి అని ఆయన హితవు చెప్పారు. సన్నబియ్యం, భూ భారతి లాంటి మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అందరికీ కాంగ్రెస్ మీద మాట్లాడడం ఫ్యాషన్ అయ్యిందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి మనమీద మాట్లాడడం అంటే మన పనితీరు ఎలా ఉందో అందరికీ తెలుస్తుంది. ఒబిసి పిఎం అంటారు కదా బిసి కులగణన మీద మోదీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. జానారెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి సమాధానం చెప్పాలి..నేను ఆ వ్యాఖ్యలు ఖండించను సమర్థించను.. అని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం రాజగోపాల్ రెడ్డితో పాటు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ పని చేశారన్నారు.

## చెట్ల నరికివేత, పర్యావరణ కాలుష్యం ప్రధాని మోదీకి కనిపించడం లేదా?
### మహేష్‌కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి పాలిత రాష్ట్రాలలో జరుగుతున్న చెట్ల నరి కివేత, పర్యావరణ కాలుష్యం ప్రధాని మోదీకి కనిపించడం లేదా అని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి పట్ల మోదీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలే దని,తెలంగాణ రాష్ట్రంపైన మోదీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిప డ్డారు. హెచ్‌సియు భూముల గురించి మాట్లాడే అర్హత ప్రధాని మోదీకి లేదని, ఈ భూముల విషయంలో మోదీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుం టుందని సూచించారు.హైదరాబాద్‌లోని ఎంసిహెచ్‌ఆర్‌డి వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ప్రధాని మోదీకి కనిపించకపోవడం విడ్డూరమన్నారు. ప్రధానమంత్రి హోదాలో చౌకబారు విమర్శలు చేయడం మోదీకి సరికాదన్నారు. వర్చువల్‌లో మోదీ ప్రారంభించిన హెచ్‌సియులోని ఐదు భవనాలకు మున్సిపల్, అటవీ, పర్యావరణ అనుమతులు లేవని, మోదీ హయాంలో హెచ్‌సియు భూముల్లోని చెట్లను కొట్టివేశారని గుర్తుచేశారు. మోదీ మాటలు దెయ్యాలు వేదాలు వల్ల లించినట్టుగా ఉన్నదన్నారు.మోదీ ర్యాలీ కోసం వేల చెట్లను నరికివేశారని, అహ్మదాబాద్ లోని గాంధీ నగర్‌లో 17 వేల చెట్లను, గత ఐదు సంవత్సరాల్లో లక్ష తొమ్మిది వేల చెట్లను మోదీ ప్రభుత్వం నరికి వేసిందని, ఈ విషయాన్ని పార్లమెంట్‌లో చెప్పారని మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం, ఎస్‌సి వర్గీకరణ, బిసి కులగనణ లాంటి విప్లవాత్మక కార్యక్ర మాలపైన మోదీ మాట్లాడే ధైర్యం చేయబోరని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు.

ప్రజాపక్షం

మంగళవారం, ఏప్రిల్ 15

# నరేగా అమలుపై సర్వే

ధనస్వామిక వ్యవస్థలో సామాజిక సంక్షేమ చట్టాలకోసం ముఖ్యంగా దారిద్ర్య నిర్మూలన, ఉపాధి కల్పన, చట్టాలకోసం సుదీర్ఘ పోరాటాలు అవసరమవుతాయి. చట్టాలు సాధించుకోవటం ఎంత కష్టమో వాటి సక్రమ అమలుకోసం అంతే పాట్లు పడాల్సి ఉంటుంది. దేశంలో కష్టజీవులకు ముఖ్యంగా ఎస్సీలు, ఎస్టీలు, మహిళా శ్రామికులకు అవసరమైన కాలంలో ఉపాధి కల్పనను హక్కుగా ప్రసాదించిన చరిత్రాత్మక చట్టం 'మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధి హామీ చట్టం'. యుపిఎ ప్రభుత్వకాలంలో సోనియా గాంధి చైర్మన్‌గా పనిచేసిన సలహామండలి ఎంతో కసరత్తు చేసి రూపొందించిన ఈ చట్టం అమలు ఆరంభ సంవత్సరాల్లో కొంత మెరుగ్గా అమలైంది. అయితే రానురాను, ముఖ్యంగా ఎన్‌డిఎ ప్రభుత్వం గత దశాబ్దకాలంలో దానిని నీరుగార్చుతున్నది. పనిదినాల తగ్గింపు, వేతనాల చెల్లింపులో జాప్యం, సాంకేతిక లోపాలు వంటి కారణాలతో మోదీ ప్రభుత్వం నోరేగాను నిరుత్సాహపరుస్తున్నది. మరోవైపున నోరేగాను వ్యవసాయ రంగానికి అనుసంధించాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకపోగా, పనుల నాణ్యత, ప్రయోజనాలను ప్రశ్నిస్తూ అది దుబారావ్యయం అనే అపోహ వ్యాప్తి కావటాన్ని అనుమతిస్తున్నది. కేంద్ర బడ్జెట్‌లో గత, వర్తమాన సంవత్సరాలకు రూ.86 వేల కోట్ల చొప్పున కేటాయింపులు చేసింది. వర్తమాన సంవత్సరం కేటాయింపులో పెండింగ్ బకాయిలకే రూ.23,446 కోట్ల 27లక్షలు పోతుంది. మిగిలేది రూ.62,553 కోట్ల 73లక్షలు – అంటే పనిదినాలు కోతపెట్టటానికే దారితీస్తుంది. నరేగ చట్టం ప్రకారం పనికోరిన 15 రోజుల్లో పనిచూపాలన్నది నియమం – లేకపోతే నిరుద్యోగ అలవెన్స్ చెల్లించాలి. దీని ఊసే లేదు. సోషల్ ఆడిట్ మరో కీలకాంశం.740 జిల్లాల్లో నరెగా అమలు జరుగుతుండగా, 585 జిల్లాల్లోనే అంబుడ్స్‌మన్ ఉన్నారు. 2024–25లో 1.79లక్ష గ్రామాల్లో మాత్రమే కనీసం ఒకసారైనా సోషల్ ఆడిట్ జరిగింది. జాబ్ కార్డుల తొలగింపు మరో తీవ్రమైన సమస్య. గ్రామీణాభివృద్ధిశాఖ 2021–22కు ఇచ్చిన లెక్కల ప్రకారం పేర్లలో అల్పమైన తేడాలు, ఆధార్ వివరాలు సరిపోలకపోవటం వంటి కారణాలతో రమారమీ 50.31లక్ష జాబ్ కార్డులు తొలగించబడినాయి.

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌పై పార్లమెంటు స్థాయీసంఘం (స్టాండింగ్ కమిటీ)8వ నివేదిక (ఏప్రిల్ 4న పార్లమెంటుకు సమర్పించబడింది)లోని కఠిన సత్యాలు ఇలా వున్నాయి : నరేగా కింద ఇచ్చే వేతనాలు బతకటానికి సరిపోవు. నిధులు కొరతగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ పోషణకు వేరే మార్గంలేని అభాగ్యులకు వారు కోరినప్పు డు పని కల్పనను హక్కుగా ఇచ్చిన నరేగా కింద పనిచేసే గ్రామీణ శ్రామికులు కడగండ్లు బహుముఖం. నిధుల కొరతను, పనికల్పించకపోవటాన్ని, పనిచేయించుకుని నెలల తరబడి వేతనం చెల్లించని నిర్లక్ష్యం వగైరాలను సమీక్షించిన స్థాయీ సంఘం పనికల్పన దినాలను చట్టబద్ధంగా 100 నుంచి 150 రోజులకు, కరువు కాలంలో 150 నుంచి 200రోజులకు పెంచాలని, దినకూలీని రూ.400లకు పెంచాలని కోరింది. 'ఇప్పుడు చెల్లిస్తున్న కూలీ బతకటానికి ఎందుకూ కొరగాదు. సబబైన వేతనం చెల్లించనపుడు గ్రామీణ శ్రామికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే చట్ట లక్ష్యమే విఫలమవుతుంది' అని స్థాయీ సంఘం పేర్కొన్నది.

నరేగా సమర్థత – లోపాలను అధ్యయనం చేసేందుకు స్వతంత్ర సర్వే జరపాలని కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉలకా అధ్యక్షుడిగా ఉన్న స్థాయీ సంఘం సిఫారసు చేసింది. ఆ సర్వే కార్మికుని సంతృప్తి, వేతన చెల్లింపులో జాప్యం, ఉపాధి అభ్యర్థన ధోరణులు, ఆర్థిక అవకతవకలపై దృష్టి పెట్టాలని కమిటీ సూచించింది. సర్వే నివేదికను బట్టి విధాన సంస్కరణలు ప్రవేశపెట్టాలని కోరింది. ''మారుతున్న కాలం, ఎదురవుతున్న సవాళ్ల ప్రకారం పథకాన్ని సరిదిద్దాల్సిన అవసరాన్ని వక్కాణించింది. వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే ప్రస్తుతం చెల్లిస్తున్న పరిహారం 0.05శాతాన్ని పెంచాలని కమిటీ కోరింది. వేతన జాప్యాన్ని ఇతోధిక జవాబుదారీతనంతో పరిష్కరించాలని కోరింది.

మహిళా కార్మికులు, ఎస్‌సిలు, ఎస్‌టిలకు చెందిన శ్రామికులకు సమానంగా ఉపాధి కల్పించాలన్న చట్టం లక్ష్యం సక్రమంగా అమలు జరగటం లేదని, అందువల్ల దీన్ని సమీక్షించి, సరిదిద్దాలని స్టాండింగ్ కమిటీ కోరింది.

చట్టాలు చేయటంలో సదుద్దేశ ప్రకటనలు అమలు జరగాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి ఉండాలి. నరేగా విషయంలో అదే లోపించింది. గ్రామీణ కార్మిక సంఘాలు కూడా చట్టం రాకముందు పోరాడినంతగా దాని సక్రమ అమలుకోసం, పర్యవేక్షణకోసం పోరాడటం లేదని చెప్పవచ్చు.

# ఆర్‌టిసి కార్మికుల తిరుగుబాటు బావుటా;మే 7 నుంచి సమ్మె

## ఎక్కడి సమస్యలు అక్కడే... 15 నెలలుగా ఎదురుచూపు... అయినా పరిష్కారం శూన్యం

## మావి గొంతెమ్మ కోరికలు కాదు... ఇచ్చిన హామీలే అమలు చేయాలంటున్నాం : టిజిఎస్‌ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఇ.వెంకన్న

ఇ.చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్రంలో కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్‌టిసి కార్మికులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సన్నద్ధమయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చింది. దీంతో ఎన్నికల్లో ఆర్‌టిసి కార్మికులు తమ కుటుంబ సభ్యులతో సహా కాంగ్రెస్‌కు ఓట్లు గుద్ది అధికారంలోకి తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తమ కష్టాలన్నీ తీరుతాయని కార్మికులంతా ఆనందపడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన 'మహాలక్ష్మి' పథకం కింద ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించింది. దీంతో కార్మికులు మరింత మురిసిపోయి మంచిరోజులొచ్చాయని, తమ సమస్యల పరిష్కారం కూడా ఎంతోదూరంలో లేదనుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో 'బస్ కా పయ్యా నహీ చలేగా' అని నినదించిన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 'మహాలక్ష్మి' ఉచిత ప్రయాణం భారమైనా 'బస్ కా పయ్యా'ను మరింత పరుగు పెట్టించారు. ఆర్‌టిసి ఆక్యుపెన్సీ రేషియో (ఒఆర్) పెరిగి లాభాలు వచ్చాయి. ఆర్‌టిసి అన్ని విధాలుగా కళకళలాడుతున్నది. కానీ ఒకటి... రెండు...మూడు... ఇలా దాదాపు 15 నెలలు గడిచినా ఆర్‌టిసిలో కార్మికుల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందం గా మారింది. కార్మికుల సమస్యలలో ఏ ఒక్క ప్రధాన సమస్య కూడా పరిష్కారం కాలేదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చినట్లు ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం ప్రక్రియ ముందుకు సాగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్‌సిలోకి ఆర్‌టిసి కార్మికుల చేరిక జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వసతులు, సదుపాయాలు కల్పించలేదు. కొత్త వేతన సవరణ ఊసే లేదు. రెండు పిఆర్‌సి బకాయిలు చెల్లించలేదు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో కార్మిక సంఘాల స్థానంలో తీసుకువచ్చిన 'వెల్ఫేర్ కమిటీ'ల రద్దు జరగలేదు. కార్మిక సంఘాల పునరుద్దరణ పురుడు పోసుకోలేదు. గుర్తింపు సంఘం ఎన్నికలూ పెట్టలేదు. సంస్థలోకి కొత్త బస్సులు కొన్ని వస్తున్నప్పటికీ అవి ప్రైవేటు సంస్థలకు చెందినవి కావడంతో క్రమంగా ఆర్‌టిసి మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఆర్‌టిసిలో సిబ్బంది నిత్యం తగ్గిపోతుండడంతో కార్మికులకు పనిభారం పెరిగిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమంది డ్రైవర్లు పని వత్తిడిని తట్టుకోలేక బస్సు స్టీరింగ్‌లపైనే తనువు చాలించిన హృదయ విదారక ఘటనలు ఉన్నాయి. ఆర్‌టిసిలో అసలు ఏమి జరుగుతున్నదని కార్మికులు మీమాంసలో పడ్డారు. 'అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదు' అనే సామెతను గుర్తుకు తెచ్చుకుని, తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఉద్యమకారులు ఎక్కని మెట్టూ లేదూ.. తొక్కని గడప లేదూ.. అన్నట్లు ఆర్‌టిసి కార్మికులు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులు మొదలు అమాత్యుల వరకు అందరి కార్యాలయాల మెట్లూ ఎక్కారు. వినతులు ఇచ్చారు. తాము గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నాం అని విజ్ఞప్తి చేశారు. అయినా పరిస్థితి మారలేదు. ఆర్‌టిసి కార్మికుల్లో అసంతృప్తి, అలజడి మొదలైంది. ప్రభుత్వం నుంచి ఆశించిన ప్రయోజనం లేకపోవడంతో అన్ని యూనియన్లు ఒక్కటయ్యాయి. గేట్ మీటింగ్‌లు పెట్టుకున్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా యూనియన్‌లు అన్నీ కలిసి జెఎసిని ఏర్పాటు చేశారు. ధర్నాలు చేశారు. ప్రదర్శనలు నిర్వహించారు. తమ సమస్యలు పట్టించుకోండని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. అయినా ఫలితం దక్కకపోవడంతో చివరకు సమ్మెకు సిద్ధమయ్యారు. ''ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనం చేపట్టాలి, 2021 జీతభత్యాల సవరణ చేయాలి. కండక్టర్, డ్రైవర్ల ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే ఆర్‌టిసికి కొనుగోలు చేయాలి. పిఎఫ్, సిసిఎస్ బకాయిలను చెల్లించాలనే తదితర కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'' అనే డిమాండ్ల తో కేంద్ర పారిశ్రామిక వివాదాల చట్టం 1947లోని సెక్షన్ 22 (1)నిబంధన ప్రకారం మూడు సార్లు సమ్మె నోటీసులు ఇచ్చినా ప్రభు త్వం, గానీ, ఆర్‌టిసి యాజమాన్యం గానీ పట్టించుకోలేదు. ఇందుకు అధికారులు కుంటి సాకులు చెబుతూ చర్చలకే రాలేదు. ఇక గత్యంతరం లేక ఆర్‌టిసి యాజమాన్యం, ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మూడవ సారి సమ్మె నోటీసు ఇచ్చి మే నెల 7వ తేదీ నుంచి సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. ఆర్‌టిసిని అభివృద్ధి చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ఆర్భాటం చేస్తుందే తప్ప అసలు ఆర్‌టిసిని పట్టించుకోవడంలేదని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని కార్మికులు, కార్మిక సంఘాలు, ప్రజారవాణాను కాంక్షించే ఆర్‌టిసి శ్రేయోభిలాషు లు కోరుతున్నారు.



### ఎక్కడి సమస్యలు అక్కడే...

ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 అక్టోబర్ 11న జి.ఓ.ఆర్.టి నెం.961 జారీ చేశారు. తిరిగి 2023 సెప్టెంబర్ 15న అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం విలీనాన్ని ఆమోదిస్తూ గెజిట్ విడుదల చేసినప్పటికీ ఆ సమస్య ఇంకా పెండింగ్‌లోనే ఉంది. నాలుగేళ్లు దాటిపోతున్నా 2021 ఏప్రిల్ 1 నుంచి ఆర్‌టిసి కార్మికులకు జీతభత్యాల సవరణ ఇంతవరకు జరగనేలేదు. ఈ వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులకు అమలులో ఉన్న మాస్టర్స్ పేస్కేల్ విధానం ఆర్‌టిసి కార్మికులకు వర్తింపచేయలేదు. ఆర్‌టిసిలో కండక్టర్, డ్రైవర్లు తమ ఉద్యోగం విషయంలో అభద్రతా భావానికి గురవుతున్నారు. గత పదేళ్లుగా ఆర్‌టిసిలో రిక్రూట్‌మెంట్ లేకపోవడం వల్ల ఉద్యోగులపై విపరీతమైన పనిభారాలు పెరిగాయి. సుమారు 16 వేలమంది ఉద్యోగులు రిటైరైన తరువాత ఆ పనిభారాన్ని సర్వీసులో ఉన్న ఉద్యోగులే భరించాల్సి వస్తోంది. ఈ పనిభారాలు తట్టుకోలేక ఆర్టీసి కార్మికులు అనారోగ్యంతో రెఫరల్ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అగత్యం ఏర్పడుతోంది. పైగా కార్మికులపై యాజమాన్యం, చెకింగ్ అధికారుల వేధింపులు ఎక్కువ కావడంతో నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డ్రైవర్లు పనిభారాల వత్తిడితో డ్యూటీలోనే గుండెపోటుతో పక్షవాతానికి గురై స్టీరింగ్ మీదనే చనిపోయిన ఘటనలు అనేకం జరిగాయి.

ఒకవైపు అక్రమ రవాణాతో ప్రైవేటు బస్సులు దూసుకుపోతుంటే మరోవైపు ప్రయాణీకుల అవసరార్థం ఆర్థిక పరిస్థితుల కారణంగా కొత్త బస్సులు కొనుక్కొలేని దుస్థితిలో ఉంది ఆర్‌టిసి. కార్మికులపై యాజమాన్యం పనిభారాన్ని పెంచుతూ, ఓవర్ టైమ్ తగ్గిస్తూ, స్ప్రెషల్ ఆఫ్ డ్యూటీల స్థానం లో 'సింగిల్ క్రూ'తో 14 నుండి 16 గంటలు డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తోంది. గడిచిన పదేళ్లుగా ఆర్‌టిసి కార్మికులకు రావాల్సిన ఎన్‌క్యాష్‌మెంట్ ఇంతవరకు చెల్లించలేదు. దీనితో కార్మికు లు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రిటైరైన ఉద్యోగులకు 2024 సెప్టెంబర్ నుండి గ్రాట్యుటీ చెల్లించలేదు. ఆర్‌టిసి కార్మికుడు నడి సముద్రంలో నావలా, సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాడని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### ప్రైవేటు వారికి లాభం చేస్తున్న ఆర్‌టిసి యాజమాన్యం

ఆర్‌టిసిలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. ఈ బస్సు, అందులో పనిచేస్తున్న డ్రైవర్ ఆర్‌టిసికి సంబంధంలేదు. ఈ బస్సుపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. ఎలక్ట్రిక్ బస్సులకు కిలోమీటరుకు 58 రూపాయలు ఇవ్వడం వలన కొన్ని రూట్లలో ఆర్‌టిసి నష్టపోయే అవకాశం ఉంది. అంగట్లో సరుకుల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జెబిఎం, ఒలేక్ట్రాలకు ధారాదత్తం చేస్తున్నది. ఈ ఎలక్ట్రిక్ బస్సులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదు. ఆర్‌టిసి సంస్థ కోనలేదు. ఆ ప్రైవేటు బస్సులను హంగులు ఆర్భాటాలతో మంత్రులు ప్రారంభిస్తూ ప్రైవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. పైగా ఈ బస్సుల వల్ల ఆర్‌టిసిలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోవడమే కాకుండా, ఒక బస్సుకు ఐదుగురు చొప్పున కార్మికులకు చట్టప్రకా రం ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి సంస్థ, పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి నెట్టి వేయబడుతుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మావి గొంతెమ్మ కోరికలు కాదు

''బిఆర్‌ఎస్ పాలనలో దశాబ్దకాలం కార్మికులు ఎలాంటి హక్కులు, ప్రయోజనాలు పొందకుండా నష్టపోయారు. ప్రస్తుతం కార్మికులు అన్ని విధాలుగా ఆర్‌టిసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. ఇప్పుడు ఆర్‌టిసి కార్మికులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కాదు. ఆర్‌టిసికి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయమంటున్నాం. అనేక సందర్భాలలో దశలవారీగా ఉద్యమాలు చేస్తూ సమస్యలను సంస్థ యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకపోయింది. ఆర్‌టిసి ఉద్యోగులకు ఇబ్బందికరంగా ఉన్న రెగ్యులేషన్ల అన్నింటిలో మార్పులు చేస్తూ డ్రైవర్, కండక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరాం. అయినా కాంగ్రెస్ స్పందించడంలేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏముంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్‌టిసి కార్మికులు పెట్టుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి.

తప్పని పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్తున్నాం. ఈ ప్రభుత్వ కార్మిక విధానాలను, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరిస్తాం. తద్వారా ప్రజల మద్దతును కూడగడతాం. వివిధ రకాల ప్రచారాలతో ఆర్‌టిసిపై ఈ ప్రభుత్వ, యాజమాన్య కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలి. లేనట్లయితే చోటుచేసుకునే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది''అని టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్, ఇ.వెంకన్న 'ప్రజాపక్షం'తో చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ

భారత రాజ్యాంగానికి సమానత్వ సూత్రమే ప్రాతిపదిక. కాకపోతే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, బలహీన వర్గాల వారి పట్ల ఈ సూత్రానికి చిన్న మినహాయింపులు ఇవ్వడం జరిగింది. భారతదేశం ఒక సంక్షేమ రాజ్యం అందువలన దేశంలోని బలహీనవర్గాల సంక్షేమానికి గాను కృషి చేయడం జరుగుతున్నది. రాజ్యాంగంలోని నిబంధన 341 ప్రకారం రాష్ట్రపతి గుర్తించిన కులాలను షెడ్యూల్డ్ కులాలు అని పేర్కొనడం జరుగుతుంది. 65వ రాజ్యాంగ సవరణ(1990) (నిబంధన 338) ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ ఏర్పాటు కాబడింది. ఈ కమిషన్ దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీల యొక్క స్థితిగతులను అధ్యయనం చేయడం జరుగుతుంది. స్వాతంత్ర్యానికి పూర్వం సైతం రిజర్వేషన్లు అమలులో ఉండేవి. ఇండియాలోని బ్రిటిష్ ప్రభుత్వం 1943 లో అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు నేరుగా రిక్రూట్మెంట్ చేసే ఉద్యోగాలలో షెడ్యూల్డ్ కులాల వారికి 8.5 శాతం కేటాయించింది. అయితే అప్పటికి మొత్తం జనాభాలో షెడ్యూల్ కులాల వారి శాతం 12.75 దాకా ఉండేది. 1946 జూన్ నాటికి ఈ రిజర్వేషన్ను 12.5 శాతానికి పెంచారు. శతాబ్దాల తరబడి కొనసాగిన కుల వ్యవస్థలో అణగారిన వర్గాల వారికి కొంత న్యాయం జరిగింది. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రము సమాజంలో అట్టడుగున వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ లకు రిజర్వేషన్లు ఉండాలని పట్టుబట్టి.. రాజ్యాంగంలో రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారు. అయితే ఈ రిజర్వేషన్లు పదేళ్లు మాత్రమే కొనసాగుతాయని రాజ్యాంగం పేర్కొంది. ఈ 10 ఏళ్లకు ఎస్సీ, ఎస్టీలు మిగతా వారితో సమానంగా అభివృద్ధి చెందుతారని రాజ్యాంగ నిర్మాతలు భావించి ఉంటారు. కారణమేమైనా ఈ రిజర్వేషన్ల శాతం పొడిగించుతూ వస్తున్నారు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్ల శాతానికి గరిష్ట పరిమితిని సూచించాల్సి వచ్చింది.50 శాతమించకూడదని చెప్పింది.

**ఎస్సీ వర్గీకరణ ఉద్యమం:**

ఎస్సీలలోని వెనుకబడిన కులాలును వర్గీకరించి రిజర్వేషన్లు అమలు చేయాలని మూడు దశాబ్దాలుగా దేశం లోను, రాష్ట్రంలో ఉద్యమాలు నడుస్తున్నాయి. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఉద్యమ నేపథ్యంలో 1997లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ ను నియమించింది. ఆ కమీషన్ ప్రాతిపదిక మేరకు ప్రభుత్వం ఎస్సీ కులాలను ఎ,బి,సి, డి కేటగిరీలుగా వర్గీకరిస్తూ 1997 జూన్ 6న ఉత్తర్వులు జారీ చేసింది. కానీ హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో ఉత్తర్వుల అమలు నిలిచిపోయింది. ఎస్సీ వర్గీకరణ పై 1998లో ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసినా హైకోర్టులో సవాల్ చేయడంతో ఆగిపోయింది. తర్వాత ఆ కేసు సుప్రీంకోర్టుకు చేరగా.. ఎస్సీ వర్గీకరణ పార్లమెంటు మాత్రమే చేయగలదంటూ రాష్ట్ర ఆర్డినెన్స్ ను కొట్టి వేసింది. ఇక 2008లో అప్పటి సీఎం వైఎస్సార్ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఉషా మేహరా కమిషన్ ఏర్పాటు చేసినా.. ఆ సిఫార్సులు అమలు కాలేదు. తాజాగా 2024 ఆగస్టులో రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టింది. కమీషన్ ఏర్పాటు, వర్గీకరణ ఖరారు, అసెంబ్లీలో బిల్లు ఆమోదం, చట్టబద్ధత దాకా చకాచకా పూర్తిచేసింది.

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1 తీర్పు ఇచ్చింది. అదే రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శాసనసభలో వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 12న ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, మల్లు రవి ఎంపీ సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపసంఘం సూచన మేరకు 2024 అక్టోబర్ 11న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్ తో ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేసింది.60 రోజులో కమీషన్ నివేదిక ఇవ్వాలని కోరింది.

**జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్:**

2024 నవంబర్ 11న బాధ్యతలు స్వీకరించిన కమిషన్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి వివిధ వర్గాల నుంచి వినతులను స్వీకరించడంతోపాటు 82 రోజులు పాటు అధ్యయనం చేపట్టి 2011సం.రపు జనాభా లెక్కల ఆధారంగా పరిశీలన జరిపి మంత్రివర్గ ఉపసంఘానికి 2025 ఫిబ్రవరి 3 న నివేదిక అందించింది. ప్రభుత్వం ఈ నివేదికను రాష్ట్ర అసెంబ్లీ ముందు ఫిబ్రవరి 4న ఉంచింది. అసెంబ్లీలో సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని.. ప్రభుత్వం మళ్లీ కమిషన్ కు క్షేత్ర స్థాయి నుంచి అభ్యంతరాలు, వినతులు స్వీకరించేందుకు మరికొంత సమయం ఇచ్చింది.అనంతరం ఫైనల్ నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది.

**అసెంబ్లీలో బిల్లు ఆమోదం :**

జస్టిస్ షమీం అక్తర్ నివేదిక సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించి మార్చి 18న అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఈ బిల్లును ఏప్రిల్ 9న గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను జారీ చేసింది.

**ఎస్సీ కులాల వర్గీకరణ, కేటగిరీలు :**

రాష్ట్రంలో 2011 సంవత్సరం ఎస్సీల జనాభా ప్రాతిపదికన ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఇందులో సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన, పట్టించుకోని షెడ్యూల్ కులాలను గ్రూప్1 క్యాటగిరిలోకి చేర్చారు. వారి జనాభా ఎస్సీల్లో 3.288 శాతం ఉండటంతో 1 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, 2). అదే విధంగా ఎస్సీల్లో మధ్యస్థంగా లబ్ధిపొందిన షెడ్యూల్డ్ కులాలను గ్రూప్2 కేటగిరిలో చేర్చారు. వారి జనాభా ఎస్సీల్లో 62.748 శాతం ఉండగా 9 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.3). మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలను గ్రూప్3 లోకి చేర్చారు. ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉన్నవారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

ఉద్యోగ నియమకాల్లో క్రమ పద్ధతిలో అనుసరించేందుకు గ్రూపుల వారీగా రోస్టర్ పాయింట్లు నిర్దేశించారు. గ్రూప్1 లు నోట్ ఫై చేసిన, భర్తీ చేయని ఖాళీలను తదుపరి ప్రాధాన్యత గ్రూపులో అంటే గ్రూప్2 లో భర్తీ చేస్తారు. ఇందులో భర్తీ చేయని ఖాళీలను గ్రూప్3లో భర్తీ చేస్తారు. అన్ని గ్రూపుల్లో తగిన అభ్యర్థులు అందుబాటులో లేకుంటే ఆ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేస్తారు .

కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్ను విభజిస్తున్నట్లు ఫిబ్రవరి 4 న అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఆ మేరకు మార్చి 18న బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. వాటిని కమిషన్ వర్గీకరించిన మేరకు.. సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరించనుంది. తెలంగాణలో ఎస్సీ జనాభా పెరిగితే ఆ మేరకు రాష్ట్రంలో 2026 జనాభా లెక్కలు అందుబాటులోనికి వచ్చిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని...అంబేద్కర జయంతి సందర్భంగా అమలుకు జీవో విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అందరూ స్వాగతిస్తున్నారు.

ఉజ్జిని రత్నాకర్‌రావు

# వనజీవి రామయ్య భావితరాలకు మార్గదర్శి

ఇంతకాలం నిస్వార్థంగా ప్రకృతి సేవచేసిన వనజీవి రామయ్య ఇకలేరు.... భార్య జానకమ్మతో కలిసి కోటికి పైగా మొక్కలను నాటి వనజీవి రామయ్య చరిత్ర సృష్టించారు. మొక్కలను పెంచాలని చిన్నతనం నుంచే ప్రచారం చేశారు. మొక్కలు నాటుతూ దరిపల్లి రామయ్య అలియాస్ వనజీవి రామయ్యగా గుర్తింపు పొందారు. వనజీవి రామయ్యకు నలుగురు పిల్లలు.. వారిలో ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారు. రామయ్య చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును వనజీవి రామయ్య ఢిల్లీలో అందుకున్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లికి చెందిన వారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు.

పర్యావరణవేత్తగా, సామాజిక కార్యకర్తగా జీవితాంతం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం కోసం అంకితమయ్యారు. ఖాళీ భూములు, రోడ్ల పక్కన, ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో కోటికి పైగా మొక్కలు నాటి చరిత్ర సృష్టించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయనకున్న నిబద్ధతకు గుర్తింపుగా ఆయన జీవిత కథ పర్యావరణ పరిరక్షణ సందేశంగా పాఠశాల పాఠ్యాంశాల్లోనూ చేర్చారు.





మొక్కలపై ఆయనకు ఎంత ప్రేమ అంటే.. 2022లో ఆయనకు యాక్సిడెంట్ జరిగింది. రామయ్య ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఉదయం పూట ఆయన తన ఇంటి దగ్గర మొక్కలకు నీరు పోయడానికి టూవీలర్‌పై బయల్దేరగా.. వెనక నుంచి ఓ డిసిఎం వాహనం ఆయన బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన గాయపడ్డారు. కాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆయన్ని ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే తనకు యాక్సిడెంట్ చేసిన డ్రైవర్‌కు అరుదైన శిక్ష విధించారు రామయ్య. పోలీస్ స్టేషన్‌లో కేసు వద్దని.. బదులుగా అతడిచే 100 మొక్కలు నాటించి వాటిని సంరక్షించేలా చూడాలన్నారు. అలా తనకు యాక్సిడెంట్ చేసిన వ్యక్తిని క్షమించడంతో పాటు మొక్కలపై తనకున్న ప్రేమను మరోసారి చాటుకున్నారు.

ప్రస్తుతం అభివృద్ధి పేరిట నగరాలు కాంక్రీట్ జంగిల్ గా మారుతున్నాయి. తమ అవసరాల కోసం పచ్చని చెట్లను నరికేసి పెద్దపెద్ద భవంతులు నిర్మిస్తున్నారు. అందరూ చెట్లను నరికి ప్రకృతి నాశనం చేసేవారే. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలనుకునేవారు చాలా తక్కువమంది. ఇలాంటివారిలో మన తెలంగాణ బిడ్డ వనజీవి రామయ్య ముందువరుసలో ఉంటారు.

సమాజ హితంకోసం, భావితరాలను మంచి వాతావరణాన్ని అందించాలన్న సద్భావన కలిగిన గొప్పవ్యక్తి రామయ్య. ఒంట్లో సత్తువు ఉన్నంతవరకు మొక్కలు నాటుతూనే ఉన్నారు... జీవిత చరమాంకంలో ఆరోగ్యం సహకరించకున్నా వెనకడుగు వేయలేదు. ఆయన యువతరం నుంచి నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా దర్శనమిస్తున్నాయి. ఎండ కాలం వచ్చిందంటే రామయ్య అడవుల్లోనే ఎక్కువ సమయం గడుపుతుంటారు. వయసు మీదపడుతున్నా కూడా అడవుల వెంట తిరుగుతూ వివిధ రకాల విత్తనాలను సేకరించేవారు. వాటన్నింటిని బస్తాల్లో నింపి ఇంటి దగ్గర నిల్వచేసేవారు. అందులో ఎవరికీ తెలియని చెట్ల విత్తనాలే ఎక్కువగా ఉండేవి. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటే కార్యక్రమంలో మునిగిపోయేవారు. తాను మొక్కలను పెంచడం మాత్రమే కాదు.. పదిమందికి విత్తనాలు పంచి పెంచమని సూచించారు. బంధువుల ఇళ్ళలో పెళ్ళిళ్ళకు వెళ్ళినా సరే మొక్కలను, విత్తనాలను బహుమతులుగా ఇచ్చి పెంచమని ప్రోత్సహించే వారు.

**అవార్డులు, పాఠంగా రామయ్య జీవితం...**

కోటికి పైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005 సంవత్సరానికి సెంటర్ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి వనమిత్ర అవార్డు ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు దక్కింది. 2017లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

మహారాష్ట్ర ప్రభుత్వం వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. మరో వైపు.. తెలంగాణ 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో వనజీవి కృషిని పాఠ్యాంశంగా పిల్లలకు బోధిస్తున్నారు.



జాజుల దినేష్,
9666238266

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## బీజపూర్‌లో 5 ఐఇడిలు స్వాధీనం...

**బీజపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజపూర్ జిల్లాలో నక్సలైట్లు అమర్చిన 5 ఇంప్రు వైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఇడి)లను భద్రతా బలగాలు సోమవారంనాడు స్వాధీనం చేసుకున్నారు.భద్రతా బలగాలకు భారీ ముప్పు తప్పింది. మాం కెలి గ్రామం సమీపంలో డర్ట్ ట్రాక్‌పై ఈ ఐఇడిలు కనిపించాయి. ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాలు (సిఎఎఫ్), స్థానిక పోలీసులు సంయుక్తంగా డీమైనింగ్ ఆపరేషన్ జరుపుతుండగా ఐఇడిలు లభ్యమైనట్టు పోలీసు అధికారులు తెలి పారు. వీటిలో మూడు ఐఇడిలు 2కిలోల చొప్పున బరువు ఉన్నాయని, బీర్ బాటిళ్లలో వాటిలో అమర్చారన్నారు.మరో రెండు ఐఇడిలు3,5కిలోల చొప్పు న స్టీల్ టిఫిన్ బాక్సుల్లో అమర్చి ఉన్నట్టు తెలిపారు. భూమికి 3 నుంచి 5 మీటర్ల లోపల వీటిని అమర్చి కమాండ్ స్విచ్ మెకానిజంతో పేల్చేస్తారని, భద్రతాబలగాలనుటార్గెట్‌గాచేసుకుని అమర్చారన్నారు. సకాలంలో వీటిని కనుగొనడంతో బలగాలకు భారీ ప్రమాదం తప్పిందని వివరించారు. బస్తర్ లోని రిమోట్ ఏరియాల్లో పెట్రోలింగ్ చేసే భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని రోడ్లు, అటవీ మార్గాల్లో ఈ ఐఇడిలను మావోయిస్టులు తరచు అమరుస్తుంటారు. వీటివల్ల భద్రతా బలగాలే కాకుండా సాధారణ పౌరులు ప్రాణాలుకోల్పోయినసంఘటనగతంలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.

# అంబేద్కర్ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

## రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణకూ కట్టుబడి ఉంటాం : కాంగ్రెస్ ప్రతిజ్ఞ

**న్యూఢిల్లీ :** బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం భావ జాలానికి కాంగ్రెస్ కట్టుబడిఉందనిసోమవారం కాంగ్రెస్ పునరుద్ఘాటించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండటానికి అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ప్రతిన బూనింది. షెడ్యూల్డ్ కులాల సాధికారత కోసం జీవితాంతం చేసిన పోరాటం, రాజ్యాంగాన్నిరూపొందించడంలోఅంబేద్కర్ కీలక పాత్ర పోషించినందుకు గుర్తింపు పొందారు. 1891లో దళిత కుటుంబంలో జన్మించిన ఆయన విదేశాలలో చదువుకు న్నారు. కాగా, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజ లకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే ప్రజాస్వామ్య విలువల ఆధారంగా భారత రాజ్యాంగాన్ని అందించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. దేశ పురోగతి, ఐక్యత కోసం సమ్మి ళితత్వాన్ని అంబేద్కర్ తన అంతిమ విధిగా అభివర్ణించా రని, అందరి హక్కులను పరిరక్షించడంపై గట్టిగా తన గళం విప్పారనిఖర్గే అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలో పేతం చేయడానికి, ప్రతి భారతీయుడికి సమాన హక్కు లను నిర్ధారించడంలో అంబేద్కర్ చేసిన పోరాటం, సహ కారం 'రాజ్యాంగాన్ని రక్షించే పోరాటంలో ఎల్లప్పుడూ తమకు మార్గనిర్దేశం చేస్తుందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసా హెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌కు ఆయన జయంతి సందర్భంగా రాహుల్ ఎక్స్‌లో నివాళి అర్పించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, ప్రతి భారతీ యుడి సమాన హక్కుల కోసం, ప్రతి వర్గం భాగస్వామ్యం కోసం ఆయన చేసిన కృషి, పోరాటం రాజ్యాంగాన్ని రక్షించే పోరాటంలో ఎల్లప్పుడూ తమకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఎట్టి పరి స్థితులలోనూ రాజ్యాంగాన్ని, దాని విలువలను పరిరక్షిం చడానికి ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అవిశ్రాంత కృషి కారణంగా, ప్రతి భారతీ యుడికి సామాజికన్యాయం,సమానత్వం,సౌభ్రాతృత్వం, మానవహక్కులకు హామీ ఇచ్చే రాజ్యాంగం మనకు లభిం చిందన్నారు. 'మన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి రక్షణ కవచం. నేడు ఈ రక్షణ కవచాన్ని విచ్ఛిన్నం చేయ డానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ శక్తితో రాజ్యాంగం బలహీనపడుతోంది' అని ప్రియాంక గాంధీ Xలో హిందీలో పోస్ట్ చేశారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కూడా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఆయన కలను నెరవేర్చడానికి, సమాజంలోని అన్ని అణ గారిన వర్గాలకు సామాజిక న్యాయం తీసుకురావడానికి అంకితభావంతో ఉందని అన్నారు. అధికారంలో ఉన్న శక్తులు రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న'సమయంలో దానిని రూపొందించడంలో అంబేద్కర్ పాత్రను నేడు మరచిపోలేమన్నారు.

### అంబేద్కర్‌కు బిజెపి–ఆర్ఎస్ఎస్ శత్రువులు : ఖర్గే



బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని మోదీ ప్రభుత్వం కేవ లం నోటి మాటల్లోనే చూపెడుతోందని, ఆయన ఆశ యాలను నెరవేర్చడానికి ఏమీ చేయలేదని ఖర్గే ఆరోపిం చారు. బిజెపి–ఆర్ఎస్ఎస్ రాజ్యాంగ నిర్మాతకు 'శత్రు వులు' అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ పట్ల వ్యవహ రించిన తీరును విమర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శలు గుప్పించిన ఖర్గే, 1952 ఎన్నికల్లో తన ఓటమికి ఎస్.ఎ. డాంగే, వి.డి. సావర్కర్ కారణ మని అంబేద్కర్ రాసిన లేఖను ఉదహరించారు. అంబే ద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఖర్గే విలేకరు లతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కుల గణన అవస రాన్ని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరాన్ని ఉద్ఘాటిం చారు. రాజ్యాంగం పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజ కీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తున్నందున అదిఅంబేద్కర్ ఇచ్చిన బహుమతి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఐదు అంశాలను ముందుకు తీసుకురావాలని అనుకుంటున్నట్లు ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా కుల గణన అవసరమని అన్నారు. 'కేంద్రం 2011 జనాభా లెక్కల ఆధారంగా విధానాలను రూపొందిస్తోంది. 2021 జనాభా లెక్కల గురించి ఏమీ మాట్లాడడం లేదు. జనాభా లెక్కల ఆధారంగా విధానాలు రూపొందించబ డతాయి. సాధారణ జనాభా లెక్కలతో పాటు, ఏ విభాగం ఎంత పురోగతి సాధించిందో తెలుసుకోవడా నికి కుల గణనను కూడా నిర్వహించాలని మేము డిమాండ్ చేస్తున్నాం' అని ఆయన అన్నారు. ప్రభుత్వం కుల గణన చేయడానికి సిద్ధంగా లేదని కాంగ్రెస్ అధ్య క్షుడు విమర్శించారు. 2006 జనవరి 20న కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆర్టికల్ 15(5) కింద ప్రైవేట్ విద్యాసం స్థల్లో ఒబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలకు రిజర్వేషన్లు కల్పిం చడానికి ఇచ్చిన ప్రాథమిక హామీని కూడా ఆలస్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసంకేంద్ర చట్టం అవసరం, వారి జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులకు హామీ ఇవ్వాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమి తిని తొలగించాల్సిందేనన్నారు.

## న్యాయ కమిషన్ చైర్మన్‌గా దినేష్ మహేశ్వరి?



**న్యూఢిల్లీ:**న్యాయ కమిషన్ హెడ్‌గా సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ (రిటైర్డ్) దినేష్‌మహేశ్వరి నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు వర్గాలు పేర్కొ న్నారు. 23వ న్యాయ కమిషన్ చైర్ పర్సన్‌గా ఆయన నియామకానికి సంబంధించి ఈ వారంలో అధికా రికంగా నోటిఫికేషన్ జారీ కానుం దని వర్గాలు వెల్లడించాయి. 23వ లాప్యానెల్‌ను సెప్టెంబర్ 2, 2024 న మూడు సంవత్సరాల కాలానికి ఏర్పాటు చేశారు.సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను కమిషన్‌కు చైర్‌పర్సన్, సభ్యులుగా నియమించాలనే నిబంధన ఉన్నప్పటికీ, సాధారణంగా పదవీ విరమణ చేసిన ఉన్నత న్యాయ స్థాన న్యాయమూర్తులు, హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులను అత్యు న్నత పదవికి నియమిస్తారు. దాని నిబంధనల ప్రకారం, దేశంలో ఏకరీతి పౌర నియమావళిని ప్రవేశపెట్టవచ్చో లేదో పరిశీలించే బాధ్యత కూడా కమిష న్‌కు ఉంది. జస్టిస్ (రిటైర్డ్) మహేశ్వరిజనవరి 2019లో సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా ప్రమాణ స్వీకారం చేసి మే 14, 2023న పదవీ విరమణ చేశారు. అతను సెప్టెంబర్ 2004లో రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసి జూలై 2014లో అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఫిబ్రవరి 2016లో మేఘాలయ హైకోర్టు, ఫిబ్రవరి 2018లో కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

## అక్రమంగా దేశంలో నివాసం..

### 15 మంది విదేశీయులను వెనక్కి పంపిన భారత్

**న్యూఢిల్లీ :** వీసాల గడువు దాటిపోయినా తిరిగి స్వదేశాలకు వెళ్లిపోకుండా అక్రమంగా ఇక్కడే ఉంటున్న 15 మంది విదేశీయులను భారత్ వెనక్కి పంపింది. భారత్ వెనక్కి పంపిన 15 మందిలో ఇద్దరు బంగ్లాదేశీయులు, 12 మంది నైజీరియన్‌లు, ఒకరు ఐవరీ కోస్టుకు చెందిన వారు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు నగరంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించేందుకు మోహన్ గార్డెన్, ఉత్తమ్‌నగర్ ఏరియాలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరే షన్‌లో భాగంగా దేశంలో అక్రమంగా నివాసం ఉంటున్న 15 మందిని గుర్తించి డిటెన్షన్ కేంద్రానికి తరలించారు. ఆ తర్వాత నిర్వహించిన వెరిఫికే షన్‌లో వారు దేశంలో అక్రమంగా ఉంటున్నట్టు నిర్ధారణ అయ్యింది. దాంతో వారిని తిరిగి వారివారి దేశాలకు పంపాలని ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఆదేశాలు జారీచేసింది. ఆ ఆదేశాల మేరకు 15 మందిని తిప్పి పంపారు.

# అరేబియా సముద్రంలో రూ.1800 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

### గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, భారత తీర గస్తీ దళం సంయుక్త ఆపరేషన్

**అహ్మదాబాద్ :**గుజరాత్ రాష్ట్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబ డ్డాయి. దేశంలోకి భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను అక్ర మంగా తరలించేందుకు స్మగ్లర్లు చేసిన ప్రయత్నాలను తీర గస్తీదళం భగ్నం చేసింది. రూ.1800 కోట్ల విలువైన 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. అరేబియా సముద్రంలో భారత సముద్ర జలాల సరిహద్దు వద్ద గుజ రాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, భారత తీర గస్తీ దళం ఈనెల 12–13 అర్ధరాత్రి వేళ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఓ బోటు కదలికలు అనుమానా స్పదంగా ఉండటంతో దాని వద్దకు వెళ్లాయి. కోస్ట్‌గార్డ్ నౌకను చూడగానే బోటులోని స్మగ్లర్లు తమ వద్ద ఉన్న సర కును సముద్రంలో పడేసి పారిపోయారు. దీంతో కోస్ట్ గార్డ్, ఎటిఎస్ సిబ్బంది సముద్రంలోకి దిగి సరకును స్వాధీనం చేసుకున్నారు. అం దులో 300 కిలోలకు పైగా నిషేధిత మెథాంఫేటమిన్ ఉన్నట్లు గుర్తించారు. పట్టుబ డిన డ్రగ్స్ విలువ రూ.1800 కోట్లకుపైనే ఉంటుందని కోస్ట్ గార్డ్ అధికారులు తెలిపారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకున్న ఆ డ్రగ్స్‌ను యాంటీటెర్ర రిస్ట్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు తీర గస్తీదళం ఓ ప్రకట నలో వెల్లడించింది.

## ముర్షిదాబాద్‌లో.. సాధారణ స్థితి

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని హింసాత్మక ఘటనలు చెలరేగిన ముర్షిదాబాద్‌లో పరిస్థితి క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోం దని పోలీసులు తెలిపారు. దుకాణాలు తిరిగి తెరుచుకుంటున్నాయని, నిర్వాసితులైన కుటుంబాలు తిరిగి జిల్లాకు చేరుకుంటున్నాయని సీని యర్ పోలీసు అధికారి చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, స్థిర త్వాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అద నపు డైరెక్టర్ జనరల్ (శాంతిభద్రతలు) జావేద్ షమీమ్ అన్నారు. ఇప్పటి వరకు 19 కుటుంబాలు వారి ఇళ్లకు తిరిగి వచ్చాయి. పారిపో యిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి మాల్దా, ముర్షిదా బాద్ అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుంద న్నారు. అశాంతిని నివారించడానికి పుకార్ల వ్యాప్తిని ఆపడానికే ప్రాధా న్యతనిస్తున్నామన్నారు. ఇప్పటివరకు, 210 మందిని చేశామని, ప్రజలు పుకార్లను నమ్మవద్దని, సమాచారాన్ని ధృవీకరించాలని విజ్ఞప్తి చేశారు. మనం శాంతిని కాపాడుకోవాలంటే పుకార్లను వ్యాప్తిని ఆపా లన్నారు. శుక్రవారం నుండి ముర్షిదాబాద్‌లోని సుతి, ధులియన్, సంసెర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాలలో చెలరేగిన హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. తండ్రీకొడుకుల దారుణ హత్యను ప్రస్తావిస్తూ ప్రత్యేక కేసు నమోదు చేస్తామని, నింది తులు, వారికి సహకరించిన వారందరినీ బాధ్యులుగా చేస్తామని షమీమ్ అన్నారు. నిందితులను కచ్చితంగా గుర్తించడానికి సమయం పడుతుంది, కానీ ఎవరూ తప్పించుకోరు అని ఆయన స్పష్టం చేశారు. దుకాణ యజమానులు వ్యాపారాన్ని తిరిగి ప్రారంభించాలని, నివాసి తులు సాధారణ జీవితానికి తిరిగి రావాలని ప్రోత్సహిస్తూ పోలీసులు బహిరంగ ప్రకటనలు చేశారు. 'ముర్షిదాబాద్‌లో పూర్తి సాధారణ స్థితిని పునరుద్ధరించడం పోలీసుల మొదటి ప్రాధాన్యత, అది త్వర లోనే సాధించబడుతుందని మేము విశ్వసిస్తున్నాము' అని షమీమ్ అన్నారు.

## న్యాక్ గ్రేడింగ్‌పై పిటిషన్

### కేంద్ర విద్యాశాఖ, యుజిసిలకు 'సుప్రీం' నోటీసులు

**న్యూఢిల్లీ :** ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలకు 'నేషనల్ అసెస్‌మెంట్ అండ అక్రెడిటేషన్ కౌన్సిల్' (న్యాక్) గ్రేడింగ్ ఇచ్చే క్రమంలో న్యాయంగా, పారదర్శకంగా వ్యవహరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు విచారించింది. దీనిపై స్పందన తెలి యజేయాలని ఆదేశిస్తూ కేంద్ర విద్యాశాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)లకు నోటీసులు జారీ చేసింది. బిస్త్రో డెస్టినో ఫౌండే షన్ అనే స్వచ్ఛంద సంస్థ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. కాలేజీలు, వర్సిటీ న్యాక్ గ్రేడ్‌లను కేటాయించే ప్రక్రియలోని పారదర్శకతపై తమకు కొన్ని సందేహాలు ఉన్నాయని పిటిషన్‌లో ప్రస్తావించారు. 'న్యాక్' వ్యవస్థ ప్రస్తుతం పనిచేస్తున్న తీరులో లోపాలు ఉన్నాయ న్నారు. ''అవినీతి అభియోగాలతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నాక్ అధి కారులపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఇలాంటి వ్యవహారాల వల్లే న్యాక్ గ్రేడింగ్, అక్రెడిటేషన్ ప్రక్రియపై సందేహాలు రేకెత్తుతున్నాయి. నాక్ వ్యవస్థ సవ్యంగా పనిచేస్తోందా అనే అనుమానం కలుగుతోంది' అని తమ పిటిషన్‌లో బిస్త్రో డెస్టినో ఫౌండేషన్ పేర్కొంది. దీన్ని పరిశీ లించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం, స్పందన కోరుతూ విద్యాశాఖ, యుజిసిలకు నోటీసులు పంపింది. 'మేం ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేయదలిచాం. నాక్ పనితీరును సమీ క్షించాలని భావిస్తున్నాం'' అని ఏప్రిల్ 9న జారీ చేసిన ఆదేశాల్లో సుప్రీంకోర్టు బెంచ్ పేర్కొంది.

# టారిఫ్‌ల యుద్ధంలో విజేతలుండరు

### వియత్నాం పర్యటనలో 'జిన్‌పింగ్' సంపాదకీయం



**హనోయ్ :** టారిఫ్‌ల యుద్ధంలో విజేతలంటూ ఎవరూ ఉండరని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అన్నారు. ఆగ్నేయ ఆసియాలో వారం రోజుల దౌత్యపర్యటనలో భాగంగా సోమవారంనాడు జిన్‌పింగ్ వియత్నాంలో పర్యటన ప్రారంభించారు. ఈ సందర్భంగా వియత్నాం వీధుల్లో ప్రజలు జిన్‌పింగ్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ మర్యాదలతో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఈ పర్యటనలో వియత్నాం కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్య దర్శి తో లామ్, ప్రధానమంత్రి ఫామ్ మిన్ చిన్‌లతో జిన్ పింగ్ సమావేశాలు జరుపుతారు. 2013లో అధికారం లోకి వచ్చినప్పటినుండీ జిన్‌పింగ్ రెండుసార్లు వియ త్నాంలో పర్యటించారు. ఇది మూడో పర్యటన. 2023 డిసెంబరులో చివరిసారి ఆయన వియత్నాంలో పర్యటిం చారు. ఈసారి ఆయన పర్యటన వెనుక మాత్రం గట్టి రాజ కీయ సందేశం ఉందని చైనా ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్ ప్రతినిధి హ్యాయాంగ్ లీ తూ చెప్పారు. ఐతే వియత్నాం మాత్రం చైనా,అమెరికాలతో సంబంధాలలో సమతుల్యం పాటిస్తున్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరామం లేకుండా చైనాపై వాణిజ్యయుద్ధం కొనసాగిస్తున్న తరు ణంలో ఆసియా దేశాలను కూడగట్టేందుకు జిన్‌పింగ్ పర్యటన ప్రారంభించారు. వియత్నాం–చైనాలకు చెందిన ఉమ్మడి అధికారిక మీడియాలో జిన్‌పింగ్ స్వయంగా ఒక సంపాదకీయం రాశారు. ''మా రెండు దేశాలూ బహు ముఖ వాణిజ్య వ్యవస్థను కాపాడుకోవాలని తీర్మానిం చాయి, ప్రపంచ పరిశ్రమను స్థిరంగా ఉంచాలని నిర్ణయిం చాయి, సరఫరా వ్యవస్థలను కాపాడాలని నిర్ణయిం చాయి, అంతర్జాతీయ వాణిజ్యానికి సహాయకారిగా, మంచి వాతావరణం ఉండేలా చూడాలని నిర్ణయిం చాయి'' అని జిన్‌పింగ్ ఆ సంపాద కీయంలో పేర్కొన్నారు. చైనాపై 145 శాతం మేరకు సుంకాలు విధించిన ట్రంప్ ఫోన్లు, కంప్యూ టర్లు, సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రా నిక్ గాడ్జెట్స్‌పై ''పరస్పర సుంకాలు'' కొంత మినహాయించిన ప్పటికీ చైనాపట్ల ట్రంప్ కఠినవైఖరి అనుసరిస్తున్నారు. అమెరికా సుం కాల బారినుండి ఏ దేశమూ తప్పించుకోలేదని ట్రంప్ మళ్ళీ తాజా ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ విదేశీ పర్యటన ప్రాధా న్యం సంతరించుకుంది. చైనా–అ మెరికా మధ్య టారిఫ్‌ల యుద్ధం పరాకాష్టకు చేరుతూ ఉండటంతో ప్రపంచదేశాలను తనవైపు తిప్పుకునేందుకు జిన్‌పింగ్ కొత్త వ్యూహం అమలు చేస్తున్నారు. యూరప్ దేశాలతో కూడా ఆయన సఖ్యత పాటిస్తున్నారు. చారిత్ర కంగా యూరప్‌తో చైనాకు ఎలాంటి శత్రుత్వం, వైరు ధ్యాలు లేవని ఇటీవలికాలంలో పదేపదే జిన్‌పింగ్ చెబుతు న్నారు. యూరప్‌లో తమ వ్యాపారాన్ని విస్తరిస్తామని బహి రంగ ప్రకటన చేశారు. అమెరికాకు కొన్ని రకాల కీలక ముడిపదార్థాల ఎగుమతులను నిలిపివేసింది. ఇతర దేశా లకుఎగుమతిచేసే ముడిపదార్థాలపై కూడా నియంత్ర ణలు విధించింది.

# ప్రతీ రోజూ పది గంటల పాటు రాణా విచారణ

### పెన్ను, నోట్‌ప్యాడ్, ఖురాన్ అడిగి తీసుకున్న రాణా



**న్యూఢిల్లీ:** ముంబైలో జరిగిన ఉగ్రవాదుల దాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ రాణా (64) ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ప్రతిరోజూ ఎనిమిది నుండి పది గంటలసేపు ఇంటరాగేషన్ చేస్తోంది. పాకిస్థాన్ సైన్యానికీ, ఉగ్రవాదులకూ మధ్య ఉన్న సంబంధాల గురించి అమె రికా గూఢచారిసంస్థలు చేసిన దర్యాప్తులో చూచాయిగా కొంతసమాచారం బహిర్గతమైనప్పటికీ ప్రత్యేకించి ముంబై దాడుల వెనుక ఉన్న కుట్రకోణాన్ని ఛేధించేందుకు, ఐఎస్ ఐతో సంబంధాలున్న ఉగ్రవాది రాణాకు బాల్యమిత్రుడు హెడ్లీ అతడిని రెచ్చగొట్టి తన కీలుబొమ్మగా మార్చుకున్న తీరుతెన్నుల గురించి పూర్తి వివరాలు రాబట్టేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ తీవ్రంగా కృషి చేస్తోంది. ఎన్ఐఎ ప్రధాన దర్యాప్తు అధికారి జయ రాయ్ ఇంటరాగే షన్ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. వి చారణ సందర్భం గా రాణా బాగానే తమకు సహకారం అందిస్తున్నాడని సంబంధిత వర్గాలు తెలియజేశాయి. రాణాకు ఎన్ఐఎ అధికారులు వైద్య పరీ క్షలు చేశారు. తన న్యాయవాదిని కలుసుకుని మాట్లాడేం దుకు అతడికి అనుమతి ఇచ్చారు. ఎన్ఐఎ దర్యాప్తు సంస్థకు ఢిల్లీ కోర్టు 18 రోజులపాటు రాణాను విచారణ చేసేందుకు కస్టడీలో ఉంచుకోడానికి అనుమతి ఇస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. అమెరికా నుండి ఇటీవల రాణాను కట్టుదిట్టమైన భద్రతమధ్య భారత్‌కు తరలించారు. రాణా ఇప్పటివరకే ఎన్ఐఎ అధికారుల నుండి ఒక పెన్ను, పేపరు (నోట్‌ప్యాడ్), ఖురాన్‌లను మాత్రమే అడిగి తీసుకు న్నాడు. ఐతే తనకు ఈ విధమైన ఆహారం కావాలి, ఆ రక మైన ఆహారం కావాలి అని అధికారులను రాణా ఇప్పటివ రకూ డిమాండ్ చేయలేదు. అతడికి ఎలాంటి ఆహారం ఇస్తే దానినే తింటున్నాడు. ఢిల్లీలోని ఎన్ఐఎ కేంద్ర కార్యా లయం సిజిఓ కాంప్లెక్స్‌లో ఉన్న హై సెక్యూర్డ్ జైలులో రాణాను బంధించారు. 24 గంటలూ అతడికి పూర్తి భద్రత ఇచ్చారు. పాకిస్థాన్‌లో పుట్టి కెనడా పౌరసత్వం తీసుకున్న రాణా అమెరికాలో స్థిరపడ్డాడు. అనేక వ్యాపా రాలు చేశాడు. అతడిని విచారణ చేయడం ద్వారా ఇప్పటి వరకూ ఎన్ఐఎ అధికారులు చాలా సమాచారాన్ని సేకరిం చారు. పెద్ద సంఖ్యలో అతడు చేసిన ఫోన్‌కాల్స్ గురించి, ఆతడి సహ–కుట్రదారుడు డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీ గురించి సమాచారం సేకరించారు. అమె రికా పౌరుడైన ఉగ్రవాది హెడ్లీ ప్రస్తుతం అమెరికాలోనే జైలులో ఉన్నాడు. 2008లో ఉగ్రవాద దాడులు చేయడా నికి ముందుగా భార్యతో కలిసి రాణా ఉత్తర,దక్షిణ భారత దేశ ప్రాంతాలలో పర్యటించి రెక్కీ నిర్వహించాడు. ఎక్కడె క్కడ బాంబుదాడులు చేయడానికి అనువైన ప్రదేశాలు న్నాయో సమాచారం సేకరించాడు. 2008 నవంబరు 26 నుండి 29వ తేదీ వరకూ ముంబైలో పాకిస్థాన్ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులు పదిమంది మారణ హోమం కొనసాగించారు. ఈ హింసాకాండలో దాదాపు 175 మంది మరణించగా, మరో 308 మంది గాయప డ్డారు. రాణాను భారత్‌కు తరలించిన వెంటనే ఈనెల పదో తేదీన పటియాలా కోర్టులో హాజరుపరిచారు. కుట్ర, హత్య, ఉగ్రవాద దాడులు, ఫోర్జరీ వంటి అనేక నిబంధన లకింద కేసులు పెట్టారు.

# బిజెపికి విరాళాలిస్తే పన్నులు ఎగ్గొట్టొచ్చు

**న్యూఢిల్లీ :** బిజెపికి విరాళాలు ఇస్తే పన్నులు ఎగ్గొ ట్టొచ్చని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సందేశం ఇస్తోందని కాంగ్రెస్‌పార్టీ తీవ్రస్థాయిలో విమర్శిం చింది. దేశంలోని అత్యంత సంపన్నులు భారీస్థా యిలో పన్నులు ఎగవేస్తున్నారని కాంగ్రెస్ సోమ వారం విమర్శించింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఇటీవల డా.రామ్‌సింగ్ పత్రాన్ని తనప్రకటనలోఉటంకించారు.డా.రామ్‌సింగ్ ప్ర ముఖ ఆర్థికవేత్తలలో ఒకరు, ప్రఖ్యాత ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డైరెక్టర్. తన వాదనకు బలం చేకూరడానికిఆయన ఇటీవల ప్రచురించిన పత్రం లోని అంశాలను జైరామ్ రమేశ్ ఉటంకించారు. భారతదేశంలో పెద్దసంఖ్యలో ఉన్న సంపన్నులు బిజెపికి విరాళాలు ప్రకటించడం ద్వారా పన్నులు ఎగవేయవచ్చన్నసందేశాన్నిమోదీప్రభుత్వం ఇచ్చి ందనీ, పన్నుల వ్యవస్థకు ఉన్న పవిత్రతను పోగొ ట్టిందనిజైరామ్‌రమేశ్‌విమర్శించారు.ఒక అత్యంత సంపన్నుడు తన సంపాదనను మాత్రం ప్రభుత్వా నికి సమర్పించే నివేదికలలో చాలా తక్కువ చూపి స్తున్నాడని రామ్‌సింగ్‌పత్రాల సారాంశాన్ని ఉటం కిస్తూ విమర్శించారు.పైస్థాయిలో0.1శాతం కుటు ంబాలు ఉండగా, వారికి వచ్చే మొత్తం ఆదాయా లలో వారి కుటుంబ సంపదను కేవలం రెండూశా తంగా మాత్రమే చూపిస్తున్నారనీ, కిందిస్థాయిలో పదిశాతంకుటుంబాలమొత్తంఆదాయాలను 188 శాతంగా చూపిస్తున్నారని విమర్శించారు. సంప న్నులు తమకు వచ్చే ఆదాయాలను చాలా తక్కు వగా చూపించడం వెనుక ఉన్న ప్రధాన కారణం పన్నులను ఎగవేయడమేనన్నారు. ఆదాయాలకు, కుటుంబ సంపదకు మధ్య పొంతన ఉండటంలే దనీ,వాటిమధ్య నిష్పత్తి సమానంగా లేదని, ఎందు కంటేసంపన్నులుపన్నులుఎగవేస్తున్నారని జైరామ్ రమేశ్‌విమర్శించారు.దేశంలో సంపన్నులు తక్కు వ ఆదాయాలు చూపించి పన్నులు ఎగవేయగలు గుతున్నారనీ, దేశంలో ఆదాయ పన్నుల వ్యవస్థ తిరోగమనబాటలో నడుస్తోందని ఆ పత్రాన్ని ఉట ంకిస్తూ విమర్శించారు.భారీస్థాయిలో జరుగుతు న్న పన్నుల ఎగవేత వాస్తవాన్ని మార్చు చేసేందు కు మోదీ చేసిందేమీలేదన్నారు. ఆదాయాలు పెంచేందుకు ఏమీ చేయకపోగా, ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలను దోచుకుందని, పన్నుల వ్యవ స్థకు ఉన్న పవిత్రతను మోదీ పోగొట్టారన్నారు.


SHRIRAM వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.


| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | AP15Y 2500 | SARITHA KHAMMAM | EICHER 10.90 FBT | 2008 |
| 2 | AP28TD 7338 | KALYANI EERA | CHEVROLET TAVERA NEO-P | 2014 |
| 3 | AP36AS 4309 | DEVENDER ALAKUNTA | AJAX ARGO 4000 CONCRETE MIXER | 2012 |
| 4 | TS03UC 4335 | ALAKUNTA YAKAIAH | TATA LPK 2523 FBT | 2019 |
| 5 | AP28TD 3187 | VASU ARUN KUMAR | EICHER 11.12 AC FBV -P | 2012 |
| 6 | TS24TA 1336 | VALLEPU JAMPAIAH | TATA SIGNA 2823 K BS6 FBT | 2023 |

AUCTION DATE:19-04-2025

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED
D.No:5-11-503 & 504, Kandakatla Gateway 3rd floor, KUC X Road, Hanamkonda - 506009. Cell : 9666726222



# జనరల్
STATE & REGIONAL NEWS

## చైనా స్మార్ట్‌ఫోన్లకు మినహాయింపులేదు మళ్ళీ తిరకాసు పెట్టిన ట్రంప్

**వాషింగ్టన్ :** చైనా స్మార్ట్‌ఫోన్లకు సుంకాల నుండి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్ళీ తిరకాసుపెట్టారు. ప్రపంచమంతటా సరఫరా అయ్యే చైనా స్మార్ట్‌ఫోన్లు వివిధ రకాల సుంకాల జాబితాల్లోకి చేరతాయని ఆయన అన్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్‌ను 'పరస్పర సుంకాలపరిధి' నుండి మినహాయిస్తున్నట్లు ఈనెల 11వ తేదీన ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన చైనాపై విధించిన 145 శాతం సుంకాలకు కూడా వర్తిస్తుందని ఆయన చెప్పడంతో ఊపిరి పీల్చుకున్న మార్కెట్లు సోమవారంనాడు యూరప్‌లో వేగంగా పరుగులు తీశాయి. అంతలోనే సాయంత్రానికి ట్రంప్ మళ్ళీ తిరకాసు (మార్పు) పెట్టి గాలి తీసేశారు. ఈ టారిఫ్‌ల వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి తిరిగి సక్రమ మార్గంలోకి రావాలని, పరస్పర గౌరవప్రదమైన వాణిజ్యవిధానాన్ని చర్చలు, సంప్రదింపుల ద్వారా రూపొందించుకోవడానికి సహకరించాలని చైనా ప్రభుత్వం ట్రంప్‌కు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నది.



## భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు పోరాడుదాం

ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ పిలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఉక్కు పాదాల కింద నలిగిపోతున్న భారత దేశంలో, అసమానతలు, అంటరానితనం, రాజ్యమేలుతున్న కాలంలో బాల్యం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం అటు తర్వాత స్వాతంత్ర్య అనంతరం గొప్ప రాజ్యాంగాన్ని అందించి దేశాన్ని ఉన్నతమైన ప్రగతి పథంలో ఉంచాలని ప్రజలందరికీ సమాన అవకాశాలు కలగాలని ఆశించిన బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాటస్ఫూర్తితో దేశంలోని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ముందుకు రావాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె. వి.ఎల్. పిలుపును ఇచ్చారు. అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో చైతన్యపురిలో డాక్టర్ కాచం సత్యనారాయణ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిఎల్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రధాన అంశాలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పౌరులకు సమాన అవకాశాలు కల్పించాలని, శాంతి, అభ్యుదయం సోషలిజం, సెక్యులరిజం, మత సామరస్యం లక్ష్యాలను నెరవేర్చుకునే దిశగా పార్టీలకు అతీతంగా సాధించుకోవటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాచం ఫౌండేషన్ ఛైర్మన్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన పోరాటాన్ని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అనూష, రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి పోలగని రవి కిషోర్, జిల్లా కార్యదర్శి జె.కె. శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇరుగు శ్రీధర్, అరుణ్ అంబేద్కర్, సాయికుమార్, మాస్టార్జీ సాగర్, రవీందర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## మనువాదంపై మహోద్యమమే అంబేద్కర్ ఆశయం

రాజ్యాంగ రక్షణ కోసం విశాల ఐక్య ఉద్యమాలు

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదంపై మహోద్యమం నిర్మించాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ అసమానతలపై పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన కలలుగన్న సమాజం కోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక, న్యాయం కోసం పోరాడాలన్నారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బిజెపి పాలనలో మోదీ అమ్ముతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేట్‌పరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు బిజెపి ప్రభుత్వం దూరం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రిజర్వేషన్‌లను బిసి కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్నిమత సామరస్యాన్నికాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేరుపోతుల కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. సహదేవ్, కొమ్ము బాబు, నాగరాజు, కొమురయ్య, కృష్ణమూర్తి, ఉమర్ ఖాన్, చంద్రయ్య పాల్గొన్నారు.

### 16న కంచ గచ్చిబౌలి భూముల్లో..

## చెట్ల నరికివేత అంశంపై 'సుప్రీం' విచారణ

**న్యూఢిల్లీ :** యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పక్కనున్న భూమిలో పెద్ద చెట్లను సమూలంగా నరికివేయాల్సిన 'అత్యవసర ఆవశ్యకత' ఏమిటో వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన అంశంపై సుప్రీంకోర్టు ఏప్రిల్ 16వ తేదీన విచారణకు షెడ్యూల్ చేసింది. కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతంలో అటవీనిర్మూలనపై సుమోటో కింద విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ ఇప్పటికే అక్కడ ఉన్నటువంటి చెట్లను పరిరక్షించడం తప్ప నరికివేసే ఎలాంటి చర్యలు చేపట్టరాదని ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఏప్రిల్ 16న అత్యున్నత న్యాయస్థానం కాజ్‌లిస్ట్ ప్రకారం జస్టిస్ బిఆర్.గవాయ్, ఆగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు పిటిషన్ విచారణ రానుంది. అటవీ సంబంధిత అంశాలలో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది కె.పరమేశ్వర్ తన దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పరిగణనలోనికి తీసుకుంది. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (న్యాయ విభాగం) సమర్పించిన మధ్యంతర నివేదికను డివిజన్ బెంచ్ నిశితంగా పరిశీలించింది. 'అందులో పెద్దసంఖ్యలో చిన్న, మధ్య, పెద్ద సైజు చెట్లు నాశనం చేయబడుతున్నాయని రిజిస్ట్రార్ పంపిన ఫోటోల ద్వారా వెల్లడైంది. పెద్ద పెద్ద యంత్రాల సహాయంతో సుమారు 100ఎకరాల ప్రాంతం నాశనం చేయబడింది' అని ఏప్రిల్ 3నాటి ఆర్డర్‌లో ధర్మాసనం వెల్లడించింది. నిర్దిష్ట సంఖ్యలో నెమళ్లు, జింకలు, పక్షులు ఆ ప్రాంతంలో కనిపించాయని నివేదిక వెల్లడించినట్లు ధర్మాసనం తెలిపింది. అడవిని ఆవాసంగా చేసుకుని వన్యప్రాణులు అక్కడ ఉంటున్నాయని ప్రాథమిక విచారణ దీనిని వెల్లడించిందని బెంచ్ చెప్పింది. అక్కడ అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టేందుకు పర్యావరణ ప్రభావిత అంచనా సర్టిఫికెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కలిగిఉన్నదా అనే ప్రశ్న సహా అనేక ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ఆదేశించింది. ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏప్రిల్ 16లోగా ఒక నివేదికను సమర్పించాలని ధర్మాసనం ఆ కమిటీని కోరిన విషయం తెలిసిందే.

## గురుకుల విద్యా సంస్థలలో 'ఫోన్‌మిత్ర' ప్రారంభం

సహాయ కేంద్రాలకు, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశం

రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల అమలు : డాక్టర్ అలగు వర్షిణి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గురుకులాల విద్యార్థులు తమ తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడేందుకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ వినూత్నంగా 'ఫోన్‌మిత్ర'ను సోమవారం ఆవిష్కరించింది. గురుకులాలలో ఉన్న సమస్యలను, విద్యార్థుల సమస్యలను 'సహాయ కేంద్రాల' దృష్టికి తీసుకొచ్చేందుకు 'ఫోన్‌మిత్ర' ఎంతో దోహదపడనుంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని గౌలిదొడ్డిలోని సాంఘిక, సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం సిఓఇ బాలురు, బాలికల సంస్థలో ఏర్పాటు చేసిన 'ఫోన్ మిత్ర'ను ఎంఎల్‌ఎ అరికెపుడి గాంధీ, గురుకులాల సంస్థ కార్యదర్శి డాక్టర్ అలగు వర్షిణి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుకులాల సంస్థ అధికారులు సక్రునాయక్, భీమయ్య, వివేకానంద తదితరులు పాల్గొన్నారు. ప్రతి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 7 నుండి 10 టెలిఫోను బాక్సులను ఏర్పాటు చేశారు. ప్రతి నలుగురు విద్యార్థులకు కలిపి ఒక ఫోన్ కార్డును జారీ చేశారు. ఈ కార్డును ఉపయోగించి, తల్లిదండ్రులు అనుమతించిన ఫోను నంబర్లకు విద్యార్థులు ఉచితంగా రోజుకు ఎన్నిసార్లయినా ఫోను చేసి, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాన్ని కల్పించారు. తల్లి దండ్రులతో పాటు, ఒక సహాయ కేంద్రం నంబరు కూడా అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు తమ పాఠశాలలో ఉండే సమస్యలను లేదా తమ తోటి విద్యార్థులతో ఏమైనా సమస్యలు, భోజన, వసతికి సంబంధించిన సమస్యలు లేదా అభ్యసనకు సంబంధించిన సమస్యలు లేదా మాన సిక ఒత్తిడికి గురైనప్పుడు సాంత్వన , కుటుంబ



సమస్యలకు సంబంధించి ఉపశమనం కొరకు ఈ సహాయ కేంద్రం నంబరుకు ఫోను చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ ఫోన్ మిత్ర ద్వారా విద్యార్థులు ఎప్పుడంటే అప్పుడు తమ తల్లి తండ్రులతో మాట్లాడి, వారికి ఇంటి మీద ఉన్న బెంగ నుండి ఉపశమనం పొందే అవకాశాన్ని కల్పించారు. ఈ అవకాశం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 268 గురుకుల విద్యాలయాలలో ఫోన్‌మిత్ర సదుపాయాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో మిగతా గురుకులలలోని అన్నిపాఠశాలలో ప్రారంభించేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించి, అమలు పర్చనున్నారు. ఈ ప్రాజెక్టు మిత్ర ద్వారా విద్యార్థులలో ఏర్పడే మానసిక ఆందోళనలు తగ్గించి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు నిష్ణాతులైన,తగిన తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులతో కౌన్సిలింగు నిర్వహించనున్నారు. మానసిక భయాందోళనల నుంచి విద్యార్థులు బడయటపడేలా తగిన చర్యలు తీసుకున్నారు.

## అగ్ని నివారణపై అవగాహన పెంచుకోవాలి

అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఫైర్ శాఖ డిజి వై.నాగిరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** "అగ్ని నివారణ పట్ల అవగాహన పెంచుదాం.. సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం" అనే నినాదంలో ప్రజల్లోకి వెళ్లి అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుతామని రాష్ట్ర ఫైర్ శాఖ డిజి వై.నాగిరెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని వట్టినాగులపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక సేవ, పౌర రక్షణ శిక్షనా సంస్థలో 'అమరవీరుల దినోత్సవం' సందర్భంగా నాగిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ..ముంబైలోని విక్టోరియా నౌకాశ్రయం వద్ద గ్రేట్ బ్రిటన్‌కు ఎస్ఎస్ పోర్ట్ స్టికిన్ యుద్ధనౌకలో ఏప్రిల్14, 1944న అగ్నిప్రమాదం జరిగిందన్నారు. ఈ భారీ అగ్నిప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను కోల్పోయారని.. ఈ త్యాగానికి అగ్నిమాపక సిబ్బంది ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రతిఏటా ఏప్రిల్ 1420 వరకు అగ్నిమాపక సేవా వారోత్సవాన్ని జరపుకుంటున్నారన్నారు. ఈ ఏయాది దేశవ్యాప్తంగా అగ్నిప్రమాద నివారణలో విధులు నిర్వహిస్తుండగా 62 మంది




సిబ్బంది మృత్యువాత పడ్డారన్నారు.ఈ వారోత్సవాలు ఈ నెల 20 వరకు కొనసాగుతాయన్నారు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఇళ్లలో, ఆఫీస్, వ్యాపార సముదాయలలో ఫైర్ సేఫ్టీ పై ఫైర్ అధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.185 చిన్న ప్రమాదాలు, 184 మీడియం ప్రమాదాలు, 89 సీరియస్ ప్రమాదాలతో పాటు 779 రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందని నాగిరెడ్డి తెలిపారు. అగ్ని ప్రమాదలకు సంబంధించి జనవరి నుండి 3.308 కాల్స్ అటెమ్ప్ట్ చెయ్యడం జరిగిందన్నారు. పమాదలను ఫైర్ శాఖ ఎదుర్కొని ప్రాణ నష్టం ఆస్థి నష్టం కాకుండా చర్యలు తీసుకుందన్నారు. హైదరాబాద్, వరంగల్ వంటి ప్రాంతాలలో ప్రమాదాలు జరిగిన సమయంలో మిగిలిన ప్రభుత్వ శాఖలు అందించిన సహకారానికి ఫైర్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు 1102 మంది ప్రయివేట్ సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫైర్ శాఖలో సేవాలాంధించే సిబ్బందికి అన్ని రకాలుగా ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో సేవాలాంధించే సిబ్బందికి ప్రత్యేక హెల్త్ స్కీమ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిదని తెలిపారు. 2023లో అవగామన కార్యక్రమాలు 6641 చేపట్టగా గత ఏడాది 13949 చోట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అలాగే ఆయా సెంటర్లలో 2023లో 485 చోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టగా గత ఏడాది 157 చోట్ల ఆకస్మిక తనికీలు చేపట్టామమని తెలిపారు. తమ శిక్షణా సంస్థలో ఇప్పటి వరకు 5030 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారోత్సవాల భాగంగా వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు కూడా చేపడుతున్నామని అన్నారు.

అనంతరం అగ్ని నివారణ పోస్టర్లు, స్టిక్కర్లు, బ్యానర్లను ఆవిష్కరించారు. వీటిఇన విద్యాసంస్థలు, సినిమా హాళ్లు, పరిశ్రమలు, ఎల్‌పిజి గౌడౌన్లు, కార్యాలయాలు, నివాస అపార్ట్‌మెంట్లు, షాపింగగ్ మాల్స్‌లో ప్రదర్శిస్తారు.



## దామరగిద్దలో దారుణం

కారు డోర్‌లాక్ ... ఊపిరాడక ఇద్దరు చిన్నారుల మృతి

**ప్రజాపక్షం/షాబాద్ :** రంగారెడ్డి జిలా, చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో దారుణం జరిగింది. కారు లాక్ కావడంతో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కావలి వెంకటేష్, జ్యోతి దంపతుల కుమార్తె తన్మయిశ్రీ (5), షాబాద్ మండలం, సీతారాంపూర్ గ్రామానికి చెందిన మహేందర్, ఉమారాణి దంపతుల కుమార్తె అభినయశ్రీ(4) తన మామయ్య తెలుగు రాంబాబు పెళ్లి ఈనెల 30న ఉన్నందున చేవెళ్ల మండలం, దామరగిద్ద గ్రామానికి వచ్చారు. ఇంటి ఎదుట ఉన్న రాంబాబు కారులో ఇద్దరు పిల్లలు సోమవారం మధ్యాహ్నం 12:30 నిమిషాల ప్రాంతంలో కారు ఎక్కారు. బంధువులు, కుటుంబ సభ్యులు పిల్లలను గమనించలేదు. బయట ఎక్కడనో అడుకుంటున్నారని భావించారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో కారులో చూడగా ఆ ఇద్దరు చిన్నారులు స్పృహ తప్పి పడి ఉన్నారు. వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారులు మృతి చెందిన్నట్లు నిర్ధారించారు. దీంతో ఆ పిల్లల తల్లితండ్రులు రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం విషాదఛాయలు అలుముకున్నాయి.

## రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు

ఎనిమిది జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రాబోయే మూడురోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని చెప్పారు. కోస్తాంధ్ర, యానాం మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, హన్మకొండ, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. బుధవారం రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. ఇదే సమయంలో రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

## ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకున్న వక్ఫ్ చట్టం

ఒమర్ అబ్దుల్లా విమర్శ

**న్యూఢిల్లీ :** భారత్ ఒక లౌకికదేశమైనప్పటికీ ప్రత్యేకంగా ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుని వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్‌పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. ఒమర్ అబ్దుల్లా సోమవారంనాడు ఢిల్లీలో పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్‌జిల్లాలో నిరసనలు, వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టం గురించి ఆయన ప్రస్తావించారు. "మా పార్టీ ఇప్పటికే ఈ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసిందని ఒమర్ అబ్దుల్లా చెప్పారు. ఈ విషయంపై నిర్ణయాన్ని ఇప్పుడు తాము దేశ న్యాయమూర్తులకే వదిలిపెట్టామన్నారు. వారిని ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించనీయండి అని ఆయన అన్నారు. ఈనెల ఐదో తేదీన వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆమోదం తెలియజేయగా, తర్వాత మూడు రోజులకు ఏప్రిల్ 8వ తేదీన ఈ బిల్లుకు చట్టరూపమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతకుముందు పార్లమెంటు ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై తీవ్రస్థాయిలో ప్రతిపక్షాలు వాగ్వాదం చేసి ప్రతిఘటించినప్పటికీ ఎన్‌డిఎ కూటమి తన మూకబలంతో బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింలకు తీవ్ర వ్యతిరేకమైనదనీ ప్రతిపక్షాలు విమర్శించాయి. ఐతే ఈ చరిత్రాత్మక సంస్కరణ ద్వారా మైనారిటీ వర్గాలకు ఎంతో గొప్ప మేలు జరుగుతుందని మోదీ ప్రభుత్వం వాదించింది. "ఈ శాసనం ప్రత్యేకించి ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుని చేశారని మేం విశ్వసిస్తున్నాం, మనదేశం లౌకికదేశమని మేం భావిస్తున్నాం, ప్రజలందరినీ, అన్ని మతాలవారినీ సమానంగా చూస్తారని భావిస్తున్నాం, దీనిపై న్యాయంగా తీర్పు చెప్పమని మేం సుప్రీంకోర్టును కోరుతున్నాం, ఇప్పుడు మేం కోర్టు తీర్పు కోసమే ఎదురుచూస్తున్నాం" అన్నారు. సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశామని, వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును తాము సవాలు చేశామని నేషనల్ కాన్ఫరెన్స్‌పార్టీ ఈనెల 11న చెప్పింది. అనేక ముస్లిం సంస్థలు న్యాయంకోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈనెల 16న సుప్రీంకోర్టు విచారణ ప్రారంభిస్తుంది.

## ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చిన కాంగ్రెస్ : మోదీ

**హిసార్ :** కాంగ్రెస్‌పార్టీ దేశంలో ఉన్న ఎస్.సిలు, ఎస్.టిలు, ఓబిసిలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. హర్యానా పట్టణం హిసార్‌లో మహారాజా అగ్రసేన్ విమానాశ్రయం నుండి అయోధ్య వరకూ మొట్టమొదటి వాణిజ్య విమానానికి జెండా ఊపి రాకపోకలను మోదీ సోమవారం నాడు ప్రారంభించి మాట్లాడారు. విమానాశ్రయంలో కొత్త టర్మినల్ భవనానికి పునాదిరాయి వేశారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్కడ గుమిగూడినవారితో మాట్లాడుతూ, అణగారిన వర్గాల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంబేద్కర్ తీర్చిదిద్దిన రాజ్యాంగానికి కాంగ్రెస్‌పార్టీ ఒక వినాశకారిగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారి అధికారానికి ఎప్పుడు ముప్పు వాటిల్లినా రాజ్యాంగాన్ని ఆ పార్టీ రాజ్యాంగాన్ని కాలరాస్తుందన్నారు. 1975–77 మధ్యకాలంలో దేశంలో కాంగ్రెస్‌పార్టీ విధించిన ఎమర్జెన్సీ రోజులను ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందిన ఉమ్మడిపౌరస్మృతిని తాను సెక్యులర్ సివిల్ కోడ్‌గా పిలిచాననీ, కానీ కాంగ్రెస్‌పార్టీ ఏనాడూ దానిని అమలు చేయలేదని మోదీ విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతి చట్టాన్ని అమలు చేస్తోందని చెబుతూ, "మనదేశంలో దురదృష్టం చూడండి, ఎవ్వరు రాజ్యాంగ ప్రతిని తమ వెంట తీసుకువెళ్ళినాగానీ అలాంటివాళ్ళను ఈ కాంగ్రెస్ వాళ్లు తీవ్రంగా వ్యతిరేకిస్తారు" అన్నారు. ఎస్.సి, ఎస్.టి, ఓబిసిలకు రాజ్యాంగం రిజర్వేషన్లు ఇచ్చిందనీ, కానీ కాంగ్రెస్‌పార్టీ ఏనాడూ వాటిని లక్ష్యపెట్టలేదని విమర్శించారు. అంబేద్కర్ దేశంలో సమానత్వం తీసుకురావాలని కోరుకున్నారనీ, కానీ కాంగ్రెస్‌మాత్రం వోటుబ్యాంకు రాజకీయ వైరస్‌ను దేశమంతా వ్యాపింపజేసిందనీ, దేశంలో ప్రతి పేదవాడూ తల ఎత్తుకుని గౌరవంగా జీవించాలని అంబేద్కర్ కోరుకున్నారనీ, ఆ కల నెరవేర్చాలని అంబేద్కర్ భావించారనీ, కానీ కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఎస్.సి,ఎస్.టి, ఓబిసిలను దేశంలో ద్వితీయశ్రేణి పౌరులస్థాయికి దిగజార్చిందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ రాజ్యాంగంపట్ల తనకున్న భక్తిని అధికారాన్ని సంపాదించుకోవడానికి ఒక ఆయుధంగా మార్చుకుందన్నారు. దీర్ఘకాలంపాటు కాంగ్రెస్ దేశాన్ని పాలించినప్పుడు ఆ పార్టీ నాయకుల ఈతకొలనులలోకి నీరు ప్రవహించేదిగానీ గ్రామాలలోకి నీరు ప్రవహించలేదనీ, స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ళ తర్వాత కూడా దేశంలోని గ్రామాలలో 16 ఇళ్ళకు కూడా ట్యాప్ వాటర్ చేరుకోలేదన్నారు. దీనివల్ల ఎవరికి ఎక్కువ నష్టం జరిగిందని ప్రశ్నిస్తూ, ఎస్.సి, ఎస్.టి, ఓబిసిలకే దీనివల్ల ఎక్కువ నష్టం జరిగిందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్‌పార్టీ చెప్పుకున్నట్లయితే ఆ వర్గాల ఇళ్ళకు ఎందుకు ట్యాప్ వాటర్ చేరుకోలేదని ప్రశ్నించారు.

**కాంగ్రెస్‌పాలనలో బ్లాకౌట్స్ :** కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీవ్రమైన విద్యుత్ కొరత ఉండేదనీ, సర్వత్రా బ్లాకౌట్స్ ఉండేవని మోదీ విమర్శించారు. హర్యానా యమునానగర్‌లోని దీన బంధు ఛోటూరామ్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల అత్యాధునిక అల్ట్రా మోడ్రన్ థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా మోదీ సోమవారంనాడు మాట్లాడుతూ, బిజెపిపాలనలో హర్యానా రాష్ట్రం డబుల్ ఇంజిన్ స్పీడులో పరుగులు తీస్తోందన్నారు. 233 ఎకరాల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక థర్మల్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.8,470 కోట్ల ఖర్చుతో దీనిని నిర్మిస్తున్నామన్నారు. మార్చి 2029 నాటికి ఈ ప్లాంట్ సిద్ధం అవుతుంది.

## జగమంతా అంబేద్కర్ మయం

ఆయన వారసత్వానికి ప్రపంచమే సాక్ష్యం

సర్వత్రా విగ్రహాలు, స్టేడియంలు,ఆసుపత్రులకు పేర్లు

**న్యూఢిల్లీ :** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వారసత్వానికి ఈ ప్రపంచమే ఒక సాక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలు ఉన్నాయి. దేశం అంతటా ఆయన విగ్రహాలతో పాటు ఆయన పేరిట స్టేడియంలు, ఆసుపత్రులు నిర్మించారు. ఎన్నో నిర్మాణాలకు ఆయన పేరు పెట్టారు. వీటిల్లో రైల్వే స్టేషన్లు, కాలేజీలు కూడా ఎన్నో ఉన్నాయి. దేశవిదేశీల్లో ఇలా ఆయన పేరుతో వీటని నిర్మించారు. 1891 ఏప్రిల్ 14వ తేదీన జన్మించిన అంబేద్కర్‌ను తరచ బాబాసాహెబ్‌గా పిలుస్తారు. ఆయన రాజ్యాంగ అసెంబ్లీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాణానికి ఉద్దేశించిన అత్యంత కీలకమైన ముసాయిదా రచనా కమిటీకి ఆయన ప్రధాన బాధ్యుడు. ఈ పదవే ఆయనకు భారత రూపశిల్పిగా పేరుతెచ్చింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ సమీపంలో అంబేద్కర్ జన్మించిన మోవ్ గ్రామాన్ని ఇప్పుడు అంబేద్కర్ నగర్‌గా పిలుస్తున్నారు. ఈ గ్రామం భీమ్ జన్మభూమి స్మారక కేంద్రానికి నిలయం. ఇది అంబేద్కర్ పవిత్రస్థలం. ఆ రాష్ట్ర ప్రభుత్వం 1991లో అంబేద్కర్ శతజయంతి సందర్భంగా ఒక బ్రహ్మాండమైన స్మారకాన్ని నిర్మించింది. దీంతోపాటు మరో రెండు ప్రముఖ ప్రదేశాలు కూడా ఉన్నాయి. అవేమిటంటే ఒకటి నాగపూర్‌లో ఉన్న దీక్షాభూమి, మరొకటి ముంబై దాదర్ బీచ్‌లో ఉన్న చైత్యభూమి. అంబేద్కర్ సమాధి ఉన్న ప్రాంతమే ఈ చైత్యభూమి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం సా మాజిక న్యాయానికి చిహ్నంగా మారింది. ఆంధ్రప్రదేశ్ విజయవాడలో డా.బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనంలో 206 అడుగులు ఎత్తుగల ఈ విగ్రహాన్ని నిర్మించారు. దేశం వెలుపల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికాలోని మేరీలాండ్‌లో ఏర్పాటు చేశారు. 2023లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. 19 అడుగులు ఎత్తుగల ఈ "స్టాట్యూ ఆఫ్ ఈక్విటీ"ని ప్రముఖ శిల్పి రామ్ సుతార్ తయారు చేశారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీగా పిలిచే సర్దార్ పటేల్ విగ్రహాన్ని కూడా ఆయనే రూపొందించారు. అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో, జపాన్ కోయాసన్ విశ్వవిద్యాలయంలో, కెనడాలోని సిమన్ ఫ్రాసెర్ విశ్వవిద్యాలయంలో, బ్రిటన్‌లోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో...ఇలా ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా అజర్‌బైజాన్, హంగేరీ, మారిషస మెల్‌బోర్న్, వియత్నాం, థాయ్‌లాండ్ దేశాలలో కూడా అంబేద్కర్ విగ్రహాలు నిర్మించారు. భారతదేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలకు ఆయన పేరే పెట్టారు. ఢిల్లీలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇందులో ఒకటి. హర్యానాలోని సోనిపత్‌లో లా విశ్వవిద్యాలయం, రాజస్థాన్ జైపూర్‌లోని లా విశ్వవిద్యాలయం గుజరాత్, తెలంగాణలలో సార్వత్రిక విశ్వవిద్యాలయాలు, మధ్యప్రదేశ్‌లో సాంఘిక శాస్త్రాల విశ్వవిద్యాలయం, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో విశ్వవిద్యాలయాలకు ఆయన పేరే పెట్టారు. లండన్‌లో నెంబర్ టెన్ కింగ్ హెన్రీ రోడ్ ఇప్పుడు పర్యాటకులకు ఒక ఆకర్షణగా మారింది. ఇక్కడ 1921–22 మధ్యకాలంలో రెండు సంవత్సరాలపాటు అంబేద్కర్ నివసించారు. ఆయన నివసించిన ఇంటిని ఒక స్మారక కేంద్రంగా మార్చారు. 2015లో దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ప్రతి జిల్లాలో నిర్మించే వసతిగృహాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల ప్రకటించారు. అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పేరుతో తెలంగాణలో ఇటీవల ఒక రాజకీయపార్టీ కూడా ఆవిర్భవించింది.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం




**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్ గ్రామంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్, యువ నాయకుడు మురళీ యాదవ్ దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, వి.నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అందె జంగరాజు, శేఖర్, ఎమ్మె సత్యనారాయణ, విఠల్ ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, సుమిత చందునాయక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు యువత కృషి : కొంతం



**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** యువత అంబేద్కర్ ఆశయాలను సాధించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కోహెడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక, సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎడ్ల గోపాల్‌రెడ్డి, మల్లేశం, దన్‌పాల్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి, మరి సంపత్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటీ సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు : కలెక్టర్



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా తాగునీటీ సరఫరాకు ఆటంకం కలగకుండా, ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తాగునీటి సరఫరాపై సంబంధిత ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్యను క్షేత్రస్థాయిలో సమగ్రంగా రిశీలన జరపాలని సూచించారు. అవసరమైన చోటా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపినట్లయితే నిధులను విడుదల చేస్తామని కలెక్టర్ అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట మరమ్మతులు జరిపించాలని, ఎండలను దృష్టిలో పెట్టుకుని నీటి సరఫరాకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గురునాథ్‌రెడ్డి, బి మహిపాల్, బోసుపల్లి ప్రతాప్, క్రిష్టయ్య, భర్తాకి జగన్, ఈగల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి

శంషాబాద్ డిసిపి రాజేష్



**ప్రజాపక్షం/కొందుర్గు :** శంషాబాద్ డిసిపి రాజేష్ సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను, కేసు ఫైళ్లను, వాహనాలను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. బాధితులకు తక్షణమే న్యాయం చేసి పోలీసులపై గౌరవం పెంచాలన్నారు. 100కు కాల్స్ వచ్చినప్పుడు సిబ్బంది ఆలస్యం చేయకుండా, వెంటనే స్పందించాలని, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య, ఎస్సైలు రవీందర్ నాయక్, బాలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## 'పవన్ బాబుమోహన్ చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభం





**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** నిరుపేదలకు విద్య, వైద్యం, ఆర్థిక చేయూత అందించేందుకు 'పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్' అందుబాటులో ఉంటుందని సినీ నటుడు, మాజీమంత్రి బాబుమోహన్ తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో తన కుమారుడి పేరిట 'పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు 2003లో రోడ్డు ప్రమాదంలో మరణించారని, అతడి పేరిట ట్రస్ట్ పెట్టాలన్నాకున్న రాజకీయాల్లో ఉండడంతో సాధ్యం కాలేదన్నారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని పూర్తిస్థాయిలో ట్రస్ట్ కోసం పనిచేస్తానని తెలిపారు. టస్ట్ తరపున అన్ని జిల్లాల్లో కో–ఆర్డినేటర్లను నియమిస్తామని, హెల్ప్‌లైన్‌ను ప్రకటిస్తామని తెలిపారు. వివరాలకు 8919511215ను సంప్రదించాలని కోరారు.

## ప్రజల గుండెల్లో అంబేద్కర్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి డా.కోట నీలిమ కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నియోజకవర్గ పరిధి మోండా డివిజన్ అదేయనగర్, ఇతర డివిజన్లలో ఆయన విగ్రహాలకు నీలిమ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**టిడిపి నగర పార్టీ కార్యాలయంలో...** దోమల్‌గూడ టిడిపి నగర పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్‌గౌడ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, పరుశురామ్, ఎస్.ప్రకాష్, పి.అశోక్, రాజు నాయక్, ఎం.రాజు, కిరణ్, గండికోట విజయ్, తడక వినోద్, ప్రదీప్ గౌడ్, కాతా విజయ్ కుమార్, చంద్రమోహన్ గౌడ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానమే ఆర్‌టిసికి స్ఫూర్తి

టిజిఎస్ ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంస్థలో మూడున్నరేళ్లుగా వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు టిజిఎస్ ఆర్‌టిసి ఎండి. విసి సజ్జనర్ అన్నారు. భవిష్యత్‌లోనూ ఆయనను ఆదర్శంగా తీసుకుని సాగుతామన్నారు. హైదరాబాద్‌లోని కళా భవన్‌లో టిజిఎస్ ఆర్‌టిసి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు బస్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ కులం, మతం, లింగ బేధం లేకుండా ప్రజలందరికీ సమాన అవకాశాలుండాలని అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసిలో ఇటీవల 3038 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణను ఈ నియమాయాల్లో సంస్థ అమలు చేస్తుందని తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగుల పెండింగ్ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్ నర్మద, సిపిఎం ఉషాదేవి, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలతతో పాటు ఆర్‌టిసి ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ సంఘ నాయకులు రాజయ్య నాయక్, గడ్డం శ్రీనివాస్, సుభాష్, యాదయ్య, కృష్ణ, చంద్రకళ, కౌసల్య పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో..

అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని జిహెచ్ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కమిషనర్ ఇలంబర్తి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, వేణు గోపాల్, యాదగిరి రావు, సిఈ రత్నాకర్, ఏఎంసి జీవన్ కుమార్ పాల్గొన్నారు.

### జలమండలిలో

జలమండలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఇడి మయాంక్ మిట్టల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. సిజిఎం పద్మజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇఎన్‌సి ఆపరేషన్స్ 2 డైరెక్టర్ వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ 1 డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సిజిఎంలు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రభు, నాగేందర్, నారాయణ, సుజాత, జిఎంలు తదితరులు పాల్గొన్నారు.





## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డిఆర్ అంబేద్కర్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షాద్‌నగర్ డివిజన్‌తోపాటు కొత్తూరు, నందిగామ, ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భారత దేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు వై.అంజయ్య యాదవ్, బక్కని నర్సింలు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రఘునాయక్, చెన్నయ్య, విశ్వం, యాదయ్య యాదవ్, శివశంకర్‌గౌడ్, కత్తి చంద్రశేఖర్ అప్ప, బాదేపల్లి సిద్దార్థ, రవి, నాగిసాయి పాల్గొన్నారు.

**ఉద్యమకారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో..** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం అవరణలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి సమితి తాలుకా అధ్యక్షుడు పి.వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డి.రవీందర్, టిజి శ్రీనివాస్, రవీందర్, రవికుమార్ గౌడ్, సిద్ధం విఠలయ్య, జాంగారి నర్సింలు, వెంకటేష్, సుధాకర్, మేకల వెంకటేష్, బీరప్ప, రాఘవేందర్, కుడుముల మల్లేష్, ప్రసాద్, శేఖర్, రవూఫ్, జంగరాజ్, ఆనందీశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, మురళి, మహేష్‌లు పాల్గొన్నారు.

## వివక్షపై పోరాటం చేసిన యోధుడు

జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** అంటరానితనం, కులవివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డా.బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గంలోని చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, ఆల్విన్ కాలనీ, వివేకనంద్‌నగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ డివిజన్‌లలో, కాలనీలలో, గౌలిదొడ్డిలోని తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌లు మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పాలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ హాజరై అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక వేత్త, న్యాయ కోవిందుడు, రాజనీతిజ్ఞుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ బాటలోనే యువత నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమాల్లో గురుకుల సంక్షేమ కళాశాల, పాఠశాల సంస్థ సెక్రటరీ అలుగు వర్షిని, జాయింట్ సెక్రటరీ సక్కు నాయక్, బాలికల ప్రధానోపాధ్యారాలు శ్రీమతి కల్పన, బాలుర ప్రధానోపాధ్యాయుడు వెంకట చలపతి, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గ్రంథాలయ డైరక్టర్ గణేష్ ముదిరాజ్, ఓ.వెంకటేష్, రాజు నాయక్, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రాజేష్, రాజేందర్, పింటు, శ్రీనివాస్, బాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



**ప్రజాపక్షం/షాబాద్ :** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళేలర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో అశోక్, అంజనేయులు, తొంట వెంటకయ్య, దండు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం

మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** సామాన్య రైతులకు అర్థమయ్యేలా సరళంగా, పారదర్శకంగా భూ భారతి పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్ వివరించారు. సోమవారం మండల పరిధిలోని వెల్‌జర్ల క్లస్టర్ రైతు వేదికలో భూ భారతి పోర్టల్ ఆవిష్కరణలో భాగంగా రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా మాట్లాడి భూ భారతి పోర్టల్ ప్రాధాన్యత గురించి వివరించారు. అలాగే అన్నదాతల నుండి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పోర్టల్ ఎలా వినియోగించుకోవాలనే విషయాలపై వివరించారు. సామాన్య, సన్న, చిన్నకారు అన్నదాతల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని భూ భారతి పోర్టల్‌ను రూపొందించినట్లు విడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నదాతలకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ అన్నదాతల శ్రేయస్సు కోసమే భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మైనార్టీ సీనియర్ నేత మహ్మద్ ఇబ్రహీం, వెలుగు ఏపిఎం నాగేష్, కొండన్నగూడ మహిళా సంఘాల మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**షాబాద్ :** భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం షాబాద్ మండల రైతు వేదికలో హైదారాబాద్‌లోని శిల్పకళా వేదికలో ధరణి స్థానంలో భూ భారతి వెబ్ సైట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంచ్ చేస్తున్న దృశ్యాలను టివిలో ప్రత్యేక్షంగా విక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు అశోక్, గౌరీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఖాజమియా, దండు రాహుల్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి





**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ సరూర్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ చౌరస్తాలో ఎస్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాత రాజు నరసింహ, సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, కందుల సుధాకర్, శోభ, రూపాని లింగ స్వామి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**హయత్ నగర్ సిపిఐ ఆధ్వర్యంలో...** అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యదర్శి మంద ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో హయత్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీదేవి, మర్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, సక్రు నాయక్, సూజాత, సరిత, ఎన్నమల్ల శ్రీకాంత్, అరుణ పాల్గొన్నారు.

### మహనీయుడు అంబేద్కర్ : మధుయాష్కీ

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమై ఎఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ మసీద్ గల్లీలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హయత్ నగర్ చౌరస్తా, హన్మగల్, హయత్ నగర్, కొత్తపేట ఓల్డ్ విలేజ్‌లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మధుయాష్కీగౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మిద్దెల జితేందర్, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బానోతు సుజాత నాయక్, టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, కట్ల నరసింహ యాదవ్, శశిధర్‌రెడ్డి, వేణు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారయణ, నేలపాటి రామా రావు, పన్యాల జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**సాహెబ్ నగర్‌లో...** సాహెబ్ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం కమిటీ అధ్యక్షులు జగన్మోహన్, గంగం శివశంకర్, కొంగరి మహేష్, యంజాల బిక్షపతి, లక్ష్మయ్య, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవిశంకర్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి :** అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్‌లోని ఇజ్జత్‌నగర్, గచ్చిబౌలి డివిజన్ పరిధీలోని నల్లగండ్ల, హఫీజ్‌పేట్ డివిజన్ పరిధీలలో ఘనంగా నిర్వహించారు. జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు:** అంబేద్కర్ జయంతిని సోమవారం మండల కేంద్రంతో పాటు రేగడిచిల్కమర్రి, తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, శ్రీరంగాపూర్ తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో సయ్యద్ సాధిక్, పురుషోత్తం రెడ్డి, బి నరేందర్, కావలి యాదయ్య, రామకృష్ణ, శ్రీధర్ రెడ్డి, బి రవి, సి చంద్రశేఖర్, జె ప్రసాద్, జె ప్రవీణ్, డి శ్రీను, ఆర్ రామస్వామి, రమేష్, బాల్‌రాజ్, టి గోపాల్, జంగయ్య, రాజు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.









## స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించిన కమిషనర్



**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్ కాలనీలో ఇజిఎస్ కిడ్స్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన యుపోరియా స్పోర్ట్స్ అకాడమీని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాదిరెడ్డి స్వప్న, ప్రిన్సిపల్ బెంజిమెన్, మాజీ వార్డు సభ్యులు సత్యం సాగర్, కాలనీ ప్రతినిధులు శ్రావణ్, ఎన్‌జికె మూర్తి, కాలనీవాసులు, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు .

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/దోమ:**పరిగి నియోజకవర్గంలోని దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన ఏర్పు మల్ల అంజిలయ్య అనారోగ్యంతో మృతి చెందారన్న విషయం తెలియడంతో స్థానిక నాయకులతో కలిసి ప్రజాసేవకుడు భాస్కర్ గౌడ్ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక హాయం అందజేశారు. వెంకటయ్య, అంజిలయ్య, రాములు, సాయిలు, నర్సింలు, రాజు, కృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

### శామీర్‌పేట ఎస్‌ఎఫ్‌ఒ వెంకటరమణారెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలని శామీర్‌పేట ఎస్‌ఎఫ్‌ఒ వెంకటరమణరెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. ప్రజల్లో అగ్ని భద్రత, ప్రమాద నివారణ మరియు ఫైర్ డిపార్ట్‌మెంట్ సేవలపై ప్రజలకు అవగాహన పెంచడమే దీని లక్ష్యమన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్మారక ఊరేగింపు, అగ్నిమాపక శాఖ త్యాగాలు, సేవలు, ప్రజా భద్రత కోసం వారి నిబద్ధతకు నివాళులర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ హారిక, మాజీ సర్పంచ్ గుర్క కుమార్, గాదె వెంకటేష్, ఫైర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**ప్రజాపక్షం/చర్లపల్లి:** అనుమానాస్పదంగా మహిళ మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌బి కాలనీ కృష్ణా నగర్‌కాలనీ రోడ్ నంబర్ 5లో ఒంటరిగా నివాసముండే కమలాదేవి తన ఇంటిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆదివారం రాత్రి మృతురాలు ఉంటున్న ఇంటిలో నుండి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు తలుపులు బద్దలుకొట్టి చూడగా మృతురాలి దేహం కుళ్లిన స్థితిలో ఉందని, అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

**ప్రజాపక్షం/దుండిగల్:**దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ దుండిగల్ తండా లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంతో అక్కడి వాతావరణం అంత కలుషితంగా మారిందని అక్కడి స్థానికులు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని ప్రాంతాల నుండి రోజు వెలువడే చెత్తనంతా అక్కడ డంపు చేయడంతో చెత్త నిలువలు ఒక గుట్టలా మారిందని, రోడ్డు పక్కనే చెత్తాచెదారం పారాబోయడంతో అక్కడ విపరీతమైన దుర్గంధం ఏర్పడుతుందని, వర్షం పడితే చాలు అక్కడున్న చెత్త వల్ల గుంతలలో నీరు నల్లగా మారి తాము అటువైపు వెళ్లాలంటేనే ముక్కునోరు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గత కొన్ని ఏళ్లుగా డంపింగ్ యార్డ్ నిర్వహణను గాలికి వదిలేసి తడి పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ సైతం నిలిచిపోయిందని తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించే చెత్త నిలవలను అక్కడే పేరుకుపోయిన చెత్త గుట్టలపైనే డంపింగ్ చేస్తూ వస్తున్నారని, దీంతో చెత్తను వేరు చేయడానికి నిర్మించిన షెడ్డు వద్దకు వెళ్లడానికి కూడా దారి లేకుండా వ్యర్థాలతో నిండిపోయిందని, ప్రతిరోజు చెత్త వాహనాల ద్వారా పారిశుద్ధ సిబ్బంది తీసుకువచ్చే చెత్తను అలాగే పోస్తూ వెళ్లడంతో దుండిగల్ తండా లోని డంపింగ్ యార్డ్ చెత్త నిల్వలతో అస్తవ్యస్తంగా తయారై దుర్గంధం వెదజలుతుందని. రెండు ఎకరాలలో ఉన్న చెత్త నిల్వలతో నిండిపోవడంతో, చివరకు రోడ్లపైనే చెత్తను పారబోసి నిప్పు అంటీస్తున్నారని అక్కడ నుండి వచ్చే పొగ మొత్తం తాండలో ప్రవేశించి దానివల్ల అక్కడున్న జనాలకి శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున దంపింగ్ యార్డ్ ను ఇక్కడ నివసిస్తున్న జనవాసాల నుండి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు.



## ముస్లింల అణిచివేతకే వక్ఫ్ సవరణ చట్టం : ఎంఎల్‌సి అమేర్ అలీఖాన్

**హైదరాబాద్ :** ముస్లింల అణిచివేత, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను లాక్కోవడానికి ఉద్దేశించిన ఒక దుర్మార్గపు చర్యగా వక్ఫ్ సవరణ చట్టాన్ని శాసనమండలి సభ్యులు, సియాసత్ పత్రిక సంపాదకులు, కాంగ్రెస్ నేత అమేర్ అలీ ఖాన్ విమర్శించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లును తీవ్రంగా ఖండించారు. ముస్లిం సమాజానికి, రాజ్యాంగ హక్కులను గౌరవించే పౌరులందరూ మేల్కొని, పోరాడి, ఈ విభజన చట్టాన్ని ఉపసంహరించుకునేలా మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశబూరు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆదిలాబాద్ నుండి ఆయన బైక్ , కార్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని 25వ అధికరణ మత స్వేచ్ఛ హక్కును వక్ఫ్ సవరణ చట్టం ఉల్లంఘిస్తుందని ,భారతదేశ ఆలోచనను బలహీనపరుస్తుందని, ఈ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు, ఆలోచనపరులైన పౌరులు రోడ్లపైకి వచ్చి నిరసనలు నిర్వహించాలని అమేర్ అలీ ఖాన్ విజ్ఞప్తి చేశారు. నూతన చట్టం ప్రభుత్వానికి అధిక అధికారాలను ఇస్తుందని, వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని బలహీనపరుస్తుందని,యు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక హక్కులకు ముప్పు కలిగిస్తుందన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో సభ్యత్వ నమోదు షురూ



**ప్రజాపక్షం/కాప్రా:**మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరూ వినియోగించుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి పాక రవీందర్, కోశాధికారి దేశం కృష్ణా గౌడ్, ఉపాధ్యక్షుడు పన్నాల బాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి రామకృష్ణలు తెలిపారు. క్లబ్ కార్యకలాపాలు మరింత విస్తరించి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.

### రాజ్యాంగ ప్రధాత, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు

# భారతరత్న డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్

### 134వ జయంతి వేడుకల్లో స్పీకర్ ప్రసాద్‌కుమార్



**ప్రజాపక్షం/ వికారాబాద్‌ప్రతినిధి :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టాణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట స్పీకర్ ప్రసాద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్‌పినారాయణరెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్‌డిఓ వాసుచంద్ర, ఎస్సిడిడబ్లు అదికారి మల్లేషం, రమేష్, పెద్ది అంజి దిళత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ ప్రధాత దిళిత,గిరిజన,బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న అంబేద్కర్ దేశ ప్రజలందరి దేవుడు అని అన్నారు. సామాజిక మార్పుకు కారణమైన బాబు, జ్యోతి, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ నెలలోనే రావడం గొప్పవిషయం అన్నారు. మతాలకు అతీతంగా అందరూ పవిత్రంగా భావించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని తెలిపారు. అంబేద్కర్ అనేది పేరు కాదు ఈ దేశ ప్రజల జీవనరేఖ, దళిత, బడుగు,బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అని అన్నారు. జయంతి ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే అనంద్ , డిసిసిబి డైరెక్టర్ రిషన్‌నాయక్ , మాజి బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, బీమయ్య, శంకర్, పెంద్యాల అనంతయ్య, తదితరులు పాల్గోన్నారు.


**కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత**
వికారాబాద్ మండలనికి సంబంధించిన లబ్దిదారులకు మంజురైన 22కళ్యాణలక్ష్మి , షాదీముబరక్ లబ్దిదారులకు అందజేశారు. 22ముఖ్యమంత్రి సహ



యనీది కి సంబంధించిన చెక్కులను అందజేసిన శాసన సభా స్పీకర్ ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్‌డిఓ వాసు చంద్ర , తహసీల్దార్ లక్ష్మి నారాయణ,జాఫర్ లబ్దిదారులు పాల్గోన్నారు.
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళి
**శామీర్‌పేటలో:** రాజ్యాంగ ప్రధాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఉమ్మడి శామీర్‌పేట మండలంలో



ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మాజి సర్పంచ్ జాం రవి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కేశవరంలో మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, మాజి ఉపసర్పంచ్ వెంకటరమణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
**కుషాయిగూడలో :** చర్లపల్లి డివిజన్ పరిధిలో కుషాయి గూడ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎంఎల్‌ఎ బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పనగట్ల చక్రపాణిగౌడ్,పద్మారెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.
**జిల్లా కోర్టులో:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ



జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో లీగల్ సర్వీస్ ఆథారిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, సివిల్ జడ్జి సత్తు రవీందర్,బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
**నాగారంలో:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి, నాగారం చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నా రు.



**ఘట్‌కేసర్‌లో:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన అధ్యక్షులు మేకల దాసు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి జంగయ్య యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, మాజీ బిఆర్‌ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతుసమన్వయ అధ్యక్షులు కొంతం అంజిరెడ్డిలు పాల్గొన్నారు.
**దుండిగల్‌లో :** ఎఐటియుసి నిజాంపేట్ అధ్యక్షులు ఆశీ.యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ ఎస్సీ కాలనీ 10వ డివిజన్‌లో డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమనికి ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారత దేశంలో అధికా



రంలో వున్న బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ పై , భారత దేశ రాజ్యాంగం పై అనేక సార్లు విషం చీమ్మే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, వాసు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.
**పరిగిలో:**పరిగి నియోజకవర్గంలోని దోమ, పూడుర్, కుల్కచర్ల, చౌడపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకలను యువజన సంఘాలు, అంబేద్కర్ వదుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి రహిం , రవి , రాములు



, రఘువరాం నరహరి, ఎల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.
**మేడ్చల్‌లో:** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రయివేట్ కార్యాలయాలు, ప్రజా కూడళ్లలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయమైన సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలంగాణా సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రిజర్వేషన్ల వల్ల బడుగు బలహీన వర్గాల వారు ప్రస్తుత సమాజంలో రాజకీయ ఆర్థిక రంగాల్లో ఉన్నత స్థాయిల్లోకి చేరుకొన్న వారు అనేక మంది ఉన్నారన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలను విరివిగా వినియోగించుకొనేలా ప్రాచుర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సంబంధిత కుల సంఘాల బాధ్యత అని సూచించారు. కులాంతర వివాహాలు చేసుకొన్న పలు జంటలకు ప్రభుత్వ ఇస్తున్న ప్రోత్సాహిక బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, కార్పొరేటర్లు శాంతి , ప్రేమ్‌కుమార్, సవిత, జితేందర్‌నాథ్, ఆర్డీవో శ్యాం ప్రసాద్, కుల సంఘాల ప్రతినిధి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్



జయంతి వేడుకల్లో కమిషనర్ సుధీర్‌బాబు ఘనంగా నివాళులర్పించారు. నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. బోస్, ఎఐటియుసి జిల్లా నేత ఎస్ శంకర్‌రావు అధ్యక్షతన ఇసిఐఎల్ వరకు ర్యాలీగా వెళ్లారు. సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహ, రాఘవేంద్రరావు. స్వామిదాస్, జాన్, సబ్బు, తదితరులు పాల్గొన్నారు.
**జవహర్‌నగర్ చౌరాస్తాలో...**జవహర్‌నగర్ చౌరాస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్, పార్టీ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షురాలు శ్యామల, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప నాయక్, ఎల్లయ్య, జయమ్మ, డి.మల్లిక, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.
**కీసరలో..**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి. సత్తా ఎవరికీ లేవని, అబద్దాల ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పు దోవ పట్టిస్తోందన్నారు. మల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకల్లో 40 అడుగుల ఎత్తులో జైబీమ్ జెండాను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కల్సి ఆవిష్కరించారు. నెహ్రూనగర్ కాలనీలో నాగారం బాబు, దుర్గా నగర్‌లో పిడి మూర్తి, ఈసిఐఎల్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ ప్రభుదాస్, సోమశేఖర్, కొత్త రామారావు, ఇందిరానగర్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
**ఘట్‌కేసర్‌లో** జరిగిన కార్యక్రమంలో వేముల మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పావని, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జెజె నగర్‌లో అంబే





ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, భాస్కర్ గౌడ పర్వతాలు, పఠాన్ జైన్, కృష్ణ కుమారిలు, మౌలాలి కమాన్ వద్ద జరిగిన కార్యాక్రమంలో కార్పొరేటర్ సునీత, మైనారిటి సంక్షేమ నేత కుద్దుస్, లింగారావు, చింతల శేఖర్‌లు పాల్గొన్నారు. ఎసిఆర్‌పి సొసైటీ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్‌లో జరిగిన కార్యక్రమంలో అజయ్ మారుతి రావు, డా.రమేష్‌లను సన్మానించగా నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మౌలాలిలో జరిగిన మరో కార్యక్రమంలో వికె మహేష్, మోహన్ యాదవ్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బానగర్, ఉప్పర్‌గూడలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, సంపత్ రావు, కిషోర్, బుచ్చిబాబు, సలీం, మౌసిన్ ఉమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. గౌతంనగర్‌లో..మల్లికార్జున నగర్, ఇందిరా నెహ్రూనగర్, మిర్జాలగూడలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్‌లు, పిఎన్ ఆర్ కాలనీలో జరిగిన మరో కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పి.మంగ, రాజ్యలక్ష్మి , రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఆనంద్‌బాగ్‌లో... చింతల్, వినాయకనగర్ ప్రాంతాల్లో అరుణ్ జ్యోతి అసోసియేషన్, మాదిగ జర్నలిస్టు ఫోరం, వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో తిప్పారపు లక్ష్మ ణ్, మనోహర్, రమేష్ కుమార్, నరేష్, జర్నలిస్టు కృష్ణమూర్తి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.
**నవాబుపేట్‌లో :** నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రకళ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాల కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్నాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నా రు.
**తిమ్మారెడ్డి పల్లిలో :** తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో బాబాసాహెబ్ విగ్రహానికి మండల ఎ ఎంసి చేర్మెన్ రాథోడ్ గీతాసింగ్, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాశం, సామెల్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.
**దుండిగల్‌లో:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞత తెలుపుతూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిమ్మి



దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, మాజీ ఆప్షన్ మెంబెర్ షైక్ ఇబ్రహీమ్, పూర్ణ చందర్ రావు, రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.
**కోట్‌పల్లిలో :** కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు కరీంపూర్, అన్నాసాగర్, బార్వాద్, మోత్కుక్‌పల్లి, జిన్నార ఎన్కెపల్లి, ఎన్నారం, నాగసాన్‌పల్లి, తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేయగా కోట్‌పల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి , శివనందం, ఉద్యోగ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం యువజన సంఘం నాయకులు, అభిమానులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**కొడంగల్‌లో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్బంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి చేతుల మీదుగా నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుగా తహాశీల్దార్ విజయ్‌కుమార్ తగిన ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 10 గంటల సమయంలో గురునాథ్‌రెడ్డితో పాటు కొడంగల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి అంగరంగ వైభవంగా జయంతి వేడుకలను



జరుపుకున్నారు. ఈ సందర్బంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో, ఫైర్ స్టేషన్‌లో, పిఎసిఎస్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో, తహాశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
**తాండూరులో:**సిపిఐ పార్టీ ఆధ్వర్యాన తాండూరులో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. తాండూరు బస్సుస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి, పాత తాండూరులోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దళిత యువజన సంఘాల ఆధ్వర్యాన జరిగిన సహపంక్తి భోజనాలలో పాల్గోన్నారు. మాజీ కౌన్సిలర్‌లు సోమశేఖర్, విద్యావెత్త రంగారావు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**అవిశ్రాంత పోరాటం స్ఫూర్తిదాయకం : ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి**

భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ పార్కులో గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి భారీ గజమాల సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంతరం అందరితో కలసి ఎంఎల్‌ఎ అక్కడే భోజనం చేసిన ఆయన జయంతి వేడుకలకు హాజరైన వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్, సీనియర్ నాయకుల డాక్టర్ సంపత్‌కుమార్, మాజీ కౌన్సిలర్ శోభరాణి, తదితరులు పాల్గోన్నారు.

షో కే స్

యువతరంగం

# వ్యాపారంపైనే యువత దృష్టి!



చదువులు పూర్తి అయిన తర్వాత పరిశ్రమలు పెట్టాలన్నా, వ్యాపారం ప్రారంభించాలన్నా ఇష్టపడని తల్లితండ్రులు తమ పిల్లల్ని వారించి ఎంచక్కా ఉద్యోగం చేసుకొమ్మని గతంలో సలహా ఇచ్చే వారని మనకు తెలుసు. వ్యాపారమనేది చదువు రాని వారికి మాత్రమే పరిమితమని నాటి నమ్మకం. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నేటి డిజిటల్ యువత స్వతంత్రంగా ఆలోచించడం మొదలయ్యింది. యువత ఉన్నత చదువుల తర్వాత స్వచ్ఛందంగా తమ శాస్త్ర విజ్ఞానం, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాల పునాదులను ఆసరాగా చేసుకొని వినూత్న ఆలోచనలను జోడించే స్టార్ట్‌అప్‌లను ప్రారంభించి వ్యాపారవేత్తలుగా స్థిర పడడానికి ఉత్సాహం చూపుతున్నారు. వినూత్న ఆలోచనలు కలిగిన యువతకు పెట్టుబడులు పెట్టడానికి కొన్ని సంస్థలు కూడా చొరవ చూపడంతో ఔత్సాహికులకు మంచి ఊతం లభిస్తున్నది. నేటి యువత సృజన, విలక్షణ ఆలోచనలను జోడించి ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారి, మరి కొందరు యువతకు ఉద్యోగ ఉపాధులు కల్పించడానికి ఉత్సాహపడుతున్నట్లు తాజా సర్వే వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది ఒక ఆహ్వానించదగిన పరిణామం. తాజాగా ఐఐటి మండీకి చెందిన స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విడుదల చేసిన గెస్ (గ్లోబల్ యూనివర్సిటీ ఎంటర్‌ప్రూనరియల్ స్పిరిట్ స్టూడెంట్స్) ఇండియా 2023 రిపోర్ట్ సర్వే వివరాల ప్రకారం విశ్వవ్యాప్తంగా 38 శాతం విద్యార్థినీద్యార్థులు స్వంత వ్యాపారాలకు మొగ్గు చూపడం, 33 శాతం వరకు అంకుర దశలో ఉండడం గమనించారు. ప్రపంచ వ్యాప్త విద్యార్థులు 25.7 శాతం వరకు ఔత్సాహిక వ్యాపారాలకు మొగ్గు చూపగా, భారతీయ విద్యార్థుల్లో మాత్రం 32.5 శాతం మంది ఔత్సాహిక వ్యాపారాల వైపు పావులు కదుపుతున్నారనే వార్త హర్షదాయకంగా ఉన్నది. గెస్ చేసిన తాజా అధ్యయనంలో 57 దేశాలకు చెందిన యువత పరిస్థితులు, ఆలోచనలు, ఆచరణల ఆధారంగా నివేదిక రూపొందించారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న వందలకు పైగా ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 13,896 మంది భారతీయ యువత అభిప్రాయాలను తీసుకొని నివేదిక రూపొందించారు. ఈ సర్వే వివరాల ఆధారంగా గ్రాడ్యుయేషన్ తర్వాత 14 శాతం స్టూడెంట్స్ స్వంత వ్యాపారాల వైపు అడుగులు వేస్తున్నారని సర్వే వివరాలు వెల్లడిస్తున్నాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉద్యోగాలు పొందిన తర్వాత ఐదేళ్లకు 31.4 శాతం(ప్రపంచ సగటు 30 శాతం) భారత యువత వ్యాపారాల వైపు దృష్టి సారిస్తున్నట్లు తేలింది. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన వెంటనే 69.7 శాతం యువత ఉద్యోగాల్లో చేరడం, ఐదేళ్ల తర్వాత ఈ సంఖ్య 52.2 శాతానికి తగ్గడం గమనించారు. ఔత్సాహిక వ్యాపార వేత్తల్లో 4.8 శాతం మంది లాభాల బాటలో నడుస్తున్నట్లు గమనించారు. ప్రపంచ దేశాలతో పోల్చితే అత్యధికంగా భారతీయ యూనివర్సిటీలు వారి స్టూడెంట్లను ఔత్సాహిక వ్యాపారాల వైపు ప్రోత్సహిస్తున్నట్లు తేటతెల్లం కావడం సంతోషదాయకం. ఇలాంటి నవ్య ఆలోచనలు చేసే దారిలో నేటి విద్యావంతులైన యువతను ప్రోత్సహించడం ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, పౌర సమాజ బాధ్యతగా భావించాలి.




# డిజిటల్ యుగంలోనూ బానిసత్వ దురాచారం!

ప్రపంచ చరిత్రలో 16–18వ శతాబ్ద కాలంలో ఆఫ్రికా నుంచి సెంట్రల్/మిడిల్ అమెరికాకు బలవంతంగా అమాయక ఆఫ్రికన్లను తరలించి బానిసలుగా సంకెళ్లు వేసి, వెట్టిచాకిరీ చేయించిన దుర్మార్గపు ఉదంతాలు అనేకం ఉన్నాయి. ఈ దుర్ఘటన ట్రాన్స్‌అట్లాంటిక్ బానిసత్వ వ్యాపారంగా చరిత్ర పుటల్లోకి చేరింది. ఈ విషాదకర ఘటన ప్రభావం నేటికీ ఆఫ్రికన్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. యూఎస్‌లో 01 ఫిబ్రవరి 1865న బానిసత్వాన్ని నిషేధించడం జరిగినప్పటికీ జాతి వివక్ష, బానిస బతుకుల ప్రభావం నేటికీ ఆఫ్రికన్ సమాజంపై పడుతూనే ఉంది. 2007లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 25 మార్చిన అంతర్జాతీయ ట్రాన్స్‌అట్లాంటిక్ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం పాటించుట ఆనవాయితీగా మారింది. అమానవీయ బానిసత్వం నేరమని, మానవ హక్కుల ఉల్లంఘనలు ఆక్షేపణీయం అని, జాతి వర్ణ వర్గ వివక్ష దురాచారమని, మనిషిని మనిషిగా చూడడం మన కనీస బాధ్యత అని అవగాహన కల్పించడం జరుగుతోంది. అగ్రదేశాల హోటల్స్, రెస్టారెంట్లు, సెలూన్లు, వ్యవసాయ పనులు, సంగీత కార్యక్రమాల్లో బానిసత్వ దురాచారం నేటికీ కొనసాగుతున్నది.

ప్రపంచంలోనే అత్యధికంగా 39 శాతం ఆధునిక బానిసలు భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ముస్లిమ్ పాలనలో బానిసత్వం పెరగడం, నేటి డిజిటల్ వెలుగుల్లో కూడా బానిసత్వ చీకట్లు కమ్మడం సోచనీయం. 1843లో భారత్ బానిసత్వ చట్టం అమలులోకి రావడం జరిగినా దాని ప్రభావం అంతగా పౌర సమాజంపై పడకపోవడం దురదృష్టకరం. 2018 నివేదిక వివరాల ఆధారంగా ప్రపంచంలో 46 మిలియన్ల బానిసలు ఉండగా, అందులో 8 మిలియన్లు భారత్‌లోనే ఉండడం విచారకరం. వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బాల్య వివాహాలు, బలవంతపు పడుపు వృత్తి, బాల కార్మిక వ్యవస్థ లాంటివి నేటికీ మన సమాజంలో కనిపించడం బాధాకరం. ఇండియాలో ప్రతి వెయ్యి మందిలో ఆరుగురు బానిస చీకటి బతుకులు బతుకుతున్నట్లు తేలింది.

ఇటుక బట్టీలు, చిరు పరిశ్రమలు, వ్యవసాయం, అసంఘటిత రంగాలు, గృహ సంబంధిత పనులు, బాల్య బానిసత్వ దురాచారాల్లో ఆధునిక బానిసత్వ కదలికలు కనిపిస్తున్నాయి. ఆధునిక బానిసత్వానికి అడ్డుకట్ట వేయడానికి కఠినంగా చట్టాల అమలు, ప్రజల్లో చైతన్యం, బడాబాబుల ఆలోచనల్లో మార్పు రావలసి ఉన్నది. ప్రజల ఆకలిని ఆసరాగా తీసుకొని అమానవీయ బానిసత్వ బంధీఖానాలో కట్టిపడేయడం మూర్ఖత్వం, నేర సమానం. అందరం చేయి చేయి కలిపి మానవ హారం పట్టి బానిసత్వ కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్న అమాయక జీవులకు స్వేచ్ఛను కల్పించి బానిసలు కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం, అందరి ముఖాల్లో ఆనంద హరివిల్లులు వికసింపజేద్దాం.



## బానిసత్వానికి వ్యతిరేకంగా 'మసీహ్' పోరాటం

పాకిస్తాన్‌కు చెందిన ఇక్బాల్ మాసిహ్ 10 సంవత్సరాల వయస్సులోనే బానిసత్వపు సంకెళ్లు తెంచుకున్నాడు. తాను ఎదుర్కొన్న సమస్యలు మరెవరికీ ఉండకూడదన్న ఉద్దేశంతో పోరాటానికి నడుం బిగించాడు. బానిసత్వానికి, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించాడు. కనీసం 3000 మంది పిల్లలు బానిసత్వం నుంచి బయట పడేందుకు సహాయం చేశాడు. ఈ సమస్యను అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మార్చాడు. బానిసత్వాన్ని నిర్మూలించేందుకు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించాడు. కేవలం 12 ఏళ్ల వయసులో మసీహ్ హత్యకు గురయ్యాడు. కార్పొరేట్ శక్తులే అతనిని పొట్టనబెట్టుకున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మసీహ్ అంత్యక్రియలకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. మసీహ్ మరణించినప్పటికీ, అతను చూపిన బాట వేలాది మందికి మార్గదర్శకమైంది. అతనిని అమరుడ్ని చేసింది. బాలకార్మిక వ్యవస్థను అంతమొందించేందుకు పోరాడుతున్న సామాజిక కార్యకర్తలకు అతని పేరుమీద 2009 నుంచి ప్రతి పాక్ ప్రభుత్వం అవార్డును ఇస్తున్నది.



## రూపుదిద్దుకుంటున్న మానవాళి..



యువత అంటే రూపు దిద్దుకొంటున్న మానవాళి. వారికి, సమాజంలో పెద్దలకున్నంత వంచన ఉండదు. కనక, వారికి ప్రపంచంలో ఒక కొత్త సంభావ్యత లేదా అవకాశం సృష్టించుకోగల అవకాశం ఇంకా నిలిచే ఉంటుంది. కానీ, పెద్ద తరాల వారు తమలో ఎలాంటి మార్పులు రావటానికీ ఇష్టపడకుండా, కృషి చేయకుండా, యువత మాత్రం ఏదో అద్భుతం సాధించాలని ఆశిస్తే అది పగటి కలే అవుతుంది. ముందుతరం వారు ఉత్సాహంగా ఉంటూ, మార్పు అసాధ్యమేమీ కాదని యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. సాధారణంగా యువతలో ఉత్సాహ శక్తి ఉరకలు వేస్తూ ఉంటుంది. వారికి ప్రతిస్పందించే స్వభావం ఎక్కువ. కాబట్టి, సవ్యంగా, వివేకవంతంగా ఎలా జీవించవచ్చో తెలిపే స్ఫూర్తిని పెద్దలు ప్రదర్శించకపోతే, యువతరం జీవన విధానం అధ్వాన్నంగా మారుతుంది. మన దేశంలో అత్యధిక యువ జనాభా ఉంది. ఆరోగ్యం, లక్ష్య సాధన దృష్టి, అవసరమైన శిక్షణ లేకపోతే, దేశాన్ని నిర్మించాల్సిన యువతే దేశాన్ని దెబ్బతీసే ప్రతికూల శక్తిగా మారుతుంది. వినాశనానికి కారణమవుతుంది. కాబట్టి యువత ఆరోగ్యవంతంగానూ, లక్ష్యాల మీద దృష్టి కేంద్రీకరించేదిగానూ, సుశిక్షితంగానూ ఉంటే, ఎంతో సాధించి చూపేందుకు అవకాశం కలుగుతుంది. ఆ అవకాశాలను, వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత పెద్దలపైనే ఉంది. దేశంలో ప్రజలు ఎన్నో తరాలుగా వివిధ రకాల సంకెళ్లు వేసుకొని జీవించేస్తున్నారు. ఒక అవాంఛిత, మూస పరిస్థితుల చట్రంలో జీవిస్తూ వస్తున్నారు. ఈ ప్రజా బాహుళ్యాన్ని ఒక స్థాయి జీవన ప్రమాణాల నుంచి మరొక స్థాయికి చేర్చే లక్ష్యాన్ని సుసంభవం చేయగల పరిస్థితులను కల్పించాలి. ఈ సంభావ్యతను పూర్తిగా సాకారం చేయగలమా లేదా అనేది యువతకు పెద్దలు ఇవ్వగల సహకారంమీద ఆధారపడి ఉంటుంది.

## 'మధ్యాహ్న' కార్మికులకు కనీస వేతనం

సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య డిమాండ్



**ప్రజాపక్షం/బాన్సువాడ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10 వేలు ఇస్తానన్న హామీని నెరవేర్చాలని సంఘం ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభకు ఓమయ్య, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 10 వేలు అందజేయడంతో పాటు, అంగన్‌వాడీలకు అందిస్తున్న సౌకర్యాలను మధ్యాహ్నభోజన కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మే 27న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ప్రతిఒక్కరూ పాల్గొని సమ్మెకు మద్దతు పలకాలన్నారు. ఎఐటియుసితోనే కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, ఆరోగ్య భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు, డివిజన్ కన్వీనర్ శంకర్, నాయకులు సోఫియా, విజయలక్ష్మి , దశరథ్, బాలరాజు, సురేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు : ప్రవీణ్‌కుమార్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభ సోమవారం టిఎన్‌జిఒ భవన్‌లో టి.ప్రకాష్ కే.రవి లతీఫ్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల లేబర్ కార్డు జీవితంలో ఒకేసారి ఇవ్వాలని, రీనివల్ తీసివేయాలన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు రూ.ఐదు వేలు నెలవారి పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో వలస కార్మికులతో రాష్ట్ర కార్మికులకు పని భద్రత కరువైందన్నారు. కనీస వేతనాలు బోనస్ గ్రాట్యుటీ చెల్లించాలని, పనిగంటలు ఎనిమిది గంటలకే పని చేయించాలన్నారు. రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ రాష్ట్ర మహాసభ ఈ నెల 21. 22న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 15 మండలాల్లో భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదర్భంగా ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ వన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం రాబోయే కాలంలో గట్టిగా పనిచేసి సమస్యలను పరిష్కరించడంలో కృషి చేయాలన్నారు. మహాసభలో 21 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కె.శ్రీనివాస్‌చారి, అధ్యక్షుడిగా కె.రవి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కుమార్, కోశాధికారిగా ఆసిఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టి.ప్రకాష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా గోపి, ఉపాధ్యక్షులుగా లతీఫ్, అంకం శంకర్, రాజమ్ముల్, అక్రల్ ఖాన్ సహాయ కార్యదర్శి నశీర్, జావిద్, ఇస్తారీ, కోశాధికారి ఆసిఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షిస్తాం


రాజ్యాంగ హక్కులను హరిస్తున్న కేంద్రం
మనువాదుల అంతానికి ఏకమవ్వాలి
అంబేద్కర్ జయంతిలో సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించుకునేందుకు కమ్యూనిస్టులు ఏకం అవ్వాలని అయన పిలుపునిచ్చారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజనులు ముందుకు సాగాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ మనువాదాన్ని పరిపాలనలో బలవంతంగా చొప్పిస్తూ లౌకిక దేశాన్ని మనువాద దేశంగా మార్చే కుట్రలకు దిగుతున్నదన్నారు. రిజర్వేషన్లను ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి వినాశకర విధానాలను ఐక్య ఉద్యమాలతోనే తిప్పికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, నాయకులు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్, కండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**నస్పూర్ :** భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు మతోన్మాద శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, ప్రజాస్వామ్యవాదులు వాటిని ఎండగట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం నస్పూర్ సిసిసి కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ , సిపిఐ నస్పూర్ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి, కొట్టే కిషన్ రావు, మిర్యాల రాజేశ్వరరావు, కొడి వెంకటేష్, దొడ్డిపట్ల రవీందర్, గుణిగంటి నర్సింగ రావు, మారపెల్లి సారయ్య, బాకం లింగయ్య, వేముల సంతోష్, అచ్చ హరీష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ



నిజామాబాద్



నస్పూర్




దేవరకొండ

**హుజూర్‌నగర్ :** మొదటి సామాజిక విప్లవ వాది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్ అంబేద్కర్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ, జక్కుల శ్రీను, ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమ, చక్రాల స్టాలిన్, జడ వెంకన్న, చెన్నగాని సైదులు, యల్లావుల సురేందర్, నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, మార్ సమ్మయ్య, పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య, బూడిద సదాశివ, బ్రాహ్మణపల్లి యుగంధర్, నగర కార్యవర్గ సభ్యులు చెంచల మురళి, హేమంత్, నల్లగొండ శ్రీను, సత్యనారాయణ చారి, సాంబరాజు, తిరుపతి రెడ్డి, జంగా కొమురయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నగరంలోని పూలాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమలాపురం రాజన్న, రంజిత్, రాజు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఎన్‌జిఒ భవనంలో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్, బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోని ప్రవీణ్ కుమార్, కె.శ్రీనివాస్ చారి, కె.రవి, టి.ప్రకాష్, ఎస్.కుమార్. ఆసిఫ్, తాజమూర్, మసీద్ హిస్టరీ శంకర్ పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చేగువేరా యూత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ చేపట్టి, అనంతరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు.

**దేవరకొండ :** అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు బుచ్చిరెడ్డి, మైనోద్దీన్, కనకాచారి, వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చయ్య, రామస్వామి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు పాండురంగారెడ్డి, వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, యాదయ్య, భారీములు, బక్కయ్య, భారీములు తదితరులు పాల్గొన్నారు.




పెద్దపల్లి



హుజూర్‌నగర్



నిర్మల్



కరీంనగర్



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## అంబేద్కర్ రాజ్‌గృహం సందర్శన



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా బహుజన నాయకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముంబాయి దాదర్ లోని ఆయన పరమపదించిన పవిత్ర స్థలమైనటువంటి చైత్య భూమిలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆయన నివాసమైన రాజు గృహంను సందర్శించారు. పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రపంచ మేధావి అంబేద్కర్ పరమపదించిన పవిత్ర స్థలానికి సందర్శించడం సంతోషంగా ఉందని, జీవితం ధన్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాహుజన నాయకులు ఎం వాల్మీకి, కోళ్ల హుస్సేన్, బి. కురుమన్న, కే.కురుమన్న బిఎస్‌పి నాయకులు సిద్ధార్థ కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ నల్లగొండ :** భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు 12 వ తేదీ శనివారం నల్లగొండలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పాల్గొన్న ప్రతినిధుల సభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందనీ ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు గా పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులుగా దోటి వెంకన్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సకినాల అంజయ్య ఉపాధ్యక్షులుగా గుండె రవి, కే నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు ,సహయ కార్యదర్శులుగా రెవల్లి యాదయ్య ,బెల్లం శివయ్య,అలమోని మల్లయ్య, కోశాధికారిగా ఈద రాములు , జిల్లా కౌన్సిల్ సభ్యులుగా 46 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిములు వెంటనే మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న లేబర్ డిపార్ట్మెంట్ పోస్టను భర్తీ చేయాలని ,సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలని, 50 సంవత్సరాల దాటిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,ప్రసూతి మరియు వివాహ కానుకను లక్ష రూపాయలకు పెంచాలని, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా ఇవ్వాలని, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని తీర్మానించారు. ఏప్రిల్ 21 ,22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవన నిర్మాణ కారణ సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని 21వ తేదీన జరిగే ర్యాలీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభకు ముస్తాబు




**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండలంలోని దొండపాడు గ్రామంలో నేడు జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింత్రియాల రవిలు హాజరు కానున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆహ్వాన సంఘం అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా బాలశౌరిలు తెలిపారు. ఉదయం 09గంటలకు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు అనంతరం 10 మహాసభ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

## అగ్నిప్రమాదాల పట్ల అవగాహన

జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అగ్నిప్రమాదల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అగ్నిమాపక అధికారులను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ముద్రించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 22 వరకు నిర్వహించే వారోత్సవాలు జన సముహాలు ఉండే ప్రాంతాల్లో అగ్నిప్రమాద నివారణకు అవగాహన కల్పించాలన్నారు. అనేక మందికి ప్రమాదాలపై అవగాహన లేకపోవడంతోనే నష్టం వాటిల్లుతుందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కొల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అలాగే అదే శాఖలో పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి, జానయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరికుంట్ల సాయిలు మరణం సిపిఐకి తీరని లోటు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కుమ్మరికుంట్ల సాయిలు(100) మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సోమవారం సాయిలు పార్థివ దేహంపై సిపిఐ పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు పార్టీ కోసం పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పటుపడ్డాడని ఆయన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆది సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు హరిచంద్ర, మండల పార్టీ కార్యదర్శి రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు మోహన్‌రెడ్డి, శాఖ కార్యదర్శి చంద్రయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేష్, కొమురయ్య, రామచంద్రు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేద్కర్

సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి
ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** ప్రపంచ మేధావి అంబేద్కర్ మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, అయన స్ఫూర్తిని సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని సిపిఐ శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని డి ఈ ఓ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎం ఎల్ సి శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లతో కలసి ఎం ఎల్ సి సత్యం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూహక్కులు,బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారన్నారు. రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను సోమవారం నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ అని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివా స్, అడిషనల్ ఎస్ పి రమేష్, మాజీ ఎం ఎల్ ఏ కంచర్ల భూపాల్ రెడ్డి,ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్ పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు సిపిఐ నివాళులు

**ప్రజాపక్షం/డిండి:** తౌవక్లాపూర్ గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ తౌవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని వారి కృషి ఫలితంగానే ఈరోజు బడుగు బలహీన వర్గాలు అందరూ స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఏఐవైఎఫ్ డిండి మండల కార్యదర్శి నరేష్, తౌవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి ఆదిల్, చంటి, బాలకృష్ణ, సీతారాం, శ్రీను, మల్లేష్, శ్రీను, రవి, రాములు, బన్నీ, తదితరులు పాల్గొన్నారు. డిండి పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అన్నదాతల ఆశలపై నీళ్లు


అకాల వర్షంతో పంట నష్టం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లింది. చేతికొచ్చిన వరి పంటతో పాటు మామిడి, నిమ్మ, సపోట పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో రైతులు నేలరాలిన తమ పంటను చూసి కంటతడి పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలతో వరి, మామిడి, నిమ్మ, సపోట పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల, నూతనకల్, సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్(ఎస్), కోదాడ నియోజకవర్గంలోని మునగాల, నడిగూడెం, చిలుకూరు మండలాల్లో చేతికొచ్చిన వరి పొలాలు నేలకొరిగి గింజ రాలిపోయాయి. గాలికి నిమ్మ, మామిడి, సపోట కాయలు చెట్టు నుండి నేలకురాలాయి. ఆత్మకూర్(ఎస్) మండలంలోని ముక్కుడుదేవులపల్లి, ఇస్తాలపురం, కొత్తతండాల్లో వందలాది ఎకరాల్లో వరిపంటకు నష్టపోగా నూతనకల్, మద్దిరాల, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ రూరల్ పరిధిలో వరి పంటతో పాటు మామిడి, నిమ్మ, సపోట తోటలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన పంటలను చూసిన రైతులు బోరున విలపిస్తున్నారు. ఇదిలా ఉంటే దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో తమను ఆదుకునే వారు ఎవరు లేరా అంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా యంత్రాంగం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.



# రైతులకు ప్రభుత్వం ఆపన్నహస్తం

అకాల వర్షానికి రాలిపోయిన పంట పొలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/ మోటకొండూరు:** రైతులు ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,వడ్లు రాలిపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన సోమవారం మోటకొండూర్ మండలంలోని తేర్యాల, ఎల్కబాయి, రేగుల కుంట,చామాపూర్ తదితర గ్రామాలలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు వడ్లు రాలిపోయిన బండ స్వామి, దోంతిరి క్రిష్ణారెడ్డి తదితర రైతుల పంట పోలాలను,మామిడి, సపోట తోటలను పరిశీలించి రైతులను ఆదుకుంటామని ఓదార్చారు.పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు లతో మాట్లాడినట్లు తెలిపారు. వ్యవసాయాదికారులు గ్రామాలలో పర్యటించి రాజకీయాలకు అతీతంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతు ను సర్వేచేసి ఉన్నతాధికారులకు రిపోర్టు పంపాలని మండల వ్యవసాయాదికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, ఆత్మకూరు ఎం పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి,నేమ్మాని సుబ్రహ్మణ్యం, ఎ ఓ రమాదేవి, ఎ ఈ ఓ సంధ్య, మోటకొండూరు మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, తేర్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు బాలరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కొరటికల్ రేగులకుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలను ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరిశీలించారు. సామ లక్ష్మా రెడ్డి మామిడి తోటను,వరి పంట నష్టపోయిన మధుగాని అంజయ్య రైతు వరి పొలాలను పరిశీలించి ఇంకా ఎవరైన నష్టపోయిన రైతులు ఉం వారి పంట పొలాలను పరిశీలించి పంట నష్ట వివరాలను సేకరించి వివరాలను ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## చరిత్రలో నిలిచేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వరంగల్‌లో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచేలా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుతో పార్టీ శ్రేణులు తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. మాజీ సిఎం, పార్టీ అధినేత కెసిఆర్ ప్రసంగం కోసం ప్రజలంత ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అతి తక్కువ సమయంలోనే పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలో వచ్చి అబాసుపాలు అయ్యిందన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా నేటికి పూర్తి స్థాయిలో అందలేదన్నారు. పింఛన్లను పెంచుతామని చెప్పి నేటికి 15నెలలు అవుతున్నా పెంచిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు వంటెద్దు నర్సింహారెడ్డి, వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు నిర్వీర్యానికి పాలకులు కుట్ర

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును బలోపేతం చేసి సంక్షేమ పథకాలు కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం కాలె మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నేడు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని దాన్ని కార్మికుల ఐక్యంగా ఉండి పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు.ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షలు,సహజ మరణానికి 5 లక్షలు,50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుని 5000 పెన్షన్ ఇవ్వాలని,పెండ్లి,ప్రసూతి కానుకగా లక్ష రూపాయలు ఇవ్వాలని,మీ సేవలో తంబు విధానాన్ని రద్దుచేసి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు 15వ తేదీన మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కసుమని హరిచంద్ర,భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరేళ్ల మచ్చగిరి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి,మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి,సిపిఐ పట్టణ కార్యదర్శి సుల్తాన్ పూరషోత్తం,భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు నార్కెట్ పల్లి మచ్చగిరి,ప్రధాన కార్యదర్శి కాలే మల్లేష్, నాయకులు స్వామి,ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే హక్కులు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే సమాజంలోని ప్రతి ఒక్కరు హక్కులు, పదవులు పొందుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం డాక్టటర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్‌పి కె నర్సింహాతో కలిసి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్‌పి కె నర్సింహలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కులు కల్పించేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్స్‌ను పొందుపర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి లత, డిటిడిఓ శంకర్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిఆర్‌డిఎ పిడి అప్పారావు, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, కుల సంఘాల నాయకులు చిన్నశ్రీరాములు, శ్రీరాములు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వాహించారు. మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆది సాయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి రామచంద్రయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు మోహన్‌రెడ్డి, శాఖ కార్యదర్శి స్వామి, కొమురయ్య, రామచంద్రు, సత్యనారాయణ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఈరోజు యారిగుట్ట పట్టణంలో వారి విగ్రహాలకు సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ,బండి జంగమ్మలు మాట్లాడుతూ, స్వేచ్ఛ సమానత్వంతో సామాజిక న్యాయాన్ని దేశ సమగ్రతను చాటి చెప్పిన భారత జాతి ముద్దుబిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప,మండల కార్యవర్గ సభ్యులు రాయగిరి బాలకిషన్,పట్టణ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ యాదాద్రి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వ వీప్ బీర్ల అయిలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి,జె ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## సన్న బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ నర్వ :** మండలంలోని రాజుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శరణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, డీలర్ కృష్ణా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.



## వక్ఫ్‌సవరణ ఉపసంహరించండి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రం లోని అంబేద్కర్ విగ్రహంవద్ద సిపిఐపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఐరాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మా తెలిపారు. సిపిఐకార్యాలయంనుంచి ర్యాలీగా బయలుదేరి వక్ఫ్‌కాంప్లెక్స్ ముందునుండి ర్యాలీ బయలుదేరుతుందన్నారు. కావున జిల్లాసమితి సభ్యులు జిల్లా కార్యవర్గసభ్యులు, సిపిఐ అనుబంధసంస్థ ఇన్సాఫ్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు ముస్లిం మైనార్టీ సంఘాలు, యువజన సంఘాలు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

## సామరస్యతతోనే సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/నారాయణపేట్:** ప్రజావాణిలో సోమవారంవివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌతమ్ బాధితుల నుండి స్వీకరించారు. 4 ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐలకు సూచించారు.భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉంటే కోర్టు ద్వారా, లేదా సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందన్నారు.

## జార్జిరెడ్డి ఆశయ సాధనకు పోరాటం

**ప్రజాపక్షం/మక్తల్:** ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార, పిడిఎస్‌యు వ్యవస్థాపకులు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్ రెడ్డి సహాయ కార్యదర్శి ఎస్ సంధ్య మాట్లాడారు. జార్జి రెడ్డి ఆశయ సాధనకు విద్యార్థులంతా ముందుకు నడవాలని అన్నారు. పిడిఎస్‌యు జిల్లా నాయకులు చంద్రశేఖర్ నాయకులు, పౌర్ణమి స్వాతి భవాని పరశురాం బాలరాజు నాని వెంకటేష్ గోపి రవి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మండలకేంద్రంలో అంబేద్కర్‌చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్లరాజేష్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయనను గర్వపడేలా చేద్దామన్నారు. మండలకేంద్రంతోపాటు పాలెం, గంగారం, గుడ్లనర్వ, లింగసానిపల్లి, కారుకొండ, నందివడ్డెమాన్, మహాదేవునిపేట, పోలేపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా జయంతి కార్యక్రమాలు జరుపుకున్నారు. మిద్దెరాములు,బంగారి పర్వతాలు, దశరథం, మంగివిల్సన్, అమృత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్‌కమిటిచైర్మన్ రమణరావు, మాజీ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, తిరుపతయ్య, ఈశ్వర్, నరేందర్‌గౌడ్, ముక్తార్, నజీర్ తదితర మండలనాయకులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ నివాళులర్పించారు.అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లాషెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి శ్రవణ్‌కుమార్, కులసంఘాల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్‌జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు.




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళితహక్కులపోరాటసమితి నాగర్‌కర్నూల్ జిల్లాసమితి ఆధ్వర్యంలో పూలమాలలువేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐరాష్ట్రసమితిసభ్యులు ఆనంద్‌జి , దళితహక్కుల పోరాటసమితి జిల్లా ప్రధానకార్యదర్శి బండిలక్ష్మిపతి పాల్గొని మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటంచేయడంద్వారానే అంబేద్కర్ ఆలోచన విధానాలను, ఆశయాలను కొనసాగించాలన్నారు. అంబేద్కర్‌కలలుకన్న బహుజన రాజ్యాధికారం సాధించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో దళితహక్కుల పోరాటసమితి జిల్లా నాయకులు బాలమురళికృష్ణ, బండిశ్రీను, కొత్తరామస్వామి, శివశంకర్,బాలపీరు, సత్యం, గోపిచారి, శేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

# మహనీయుడి చరిత్ర అద్భుతం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అంబేద్కర్ లాంటి మహనీయులచరిత్రవారి రచనలు, సిద్ధాంతాలు, ఆశయాలగురించి తెలిపేగ్రంథాలకోసం ప్రతి గ్రామానికి లక్షరూపాయల చొప్పున నిధులు కేటాయిస్తామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్‌పట్టణం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం చిన్నంబావి మండలకేంద్రంతోపాటు చిన్నదగడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సూచించి నమార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అన్నారు. అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకొని గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. రూ.5కోట్ల నియోజకవర్గ అభివృద్ధినిధులనుండి రూ.2కోట్లను గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రతిగ్రామానికి లక్ష రూపాయలచొప్పున గ్రంథాలయాల అభివృద్ధికిమొత్తం రూ. ఒకకోటి, అదేవిధంగా ప్రతిగ్రామానికి లక్షరూపాయలు క్రీడల అభివృద్ధికి మొత్తం రూ. ఒకకోటి కేటాయించనున్నట్లు వెల్లడించారు.

## ఆర్థిక సాయంకన్నా విద్యాదానం గొప్పది

### ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** ఆర్థిక సాయం అందించడంకన్నా విద్యాదానం చేసి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పాటు అందించడం ఎంతో గొప్ప కార్యమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్లరాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంగనూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.అనంతరం మంగనూర్ విజ్ఞానవేదిక ఆసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.9లక్షలతో నిర్మించిన బోధనకేంద్ర భవనాన్ని ప్రారంభించిమాట్లాడారు. గ్రామంలోని చిన్నారులు చదువులో వెనకబాటుకు గురవుతున్నారని గుర్తించి ప్రాథమికస్థాయిలో బేసిక్స్ నేర్పితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆలోచించి ఉచితంగా విద్యకేంద్రం ఏర్పాటు చేసి 8నెలలుగా విద్యాబోధన చేపట్టిన నిర్వాహకులనుఆయన అభినందించారు.ఇంతటిగొప్పకార్యక్రమానికి శ్రీకారం చుట్టడమేకాకుండా రూ.3లక్షల ఆర్థికసాయం అందించిన తూడి పుల్లారెడ్డి రూ.6లక్షల సాయం అందించినబొట్కకొండయ్యలనుఅభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలుపర్చాలని సూచించారు. మంగనూర్ విజ్ఞానవేదిక ఆసోసియేషన్ సభ్యులు గూట వెంకటయ్య, శ్రీనివాసులు, గుడ్ల వెంకటయ్య, రాములు, శంకర్, వెంకటయ్య, సుధాకర్, తిరుపతయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు ఉన్నారు.

## సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి:** శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సొరంగంలో ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించేందుకు వెంటిలేషన్ వ్యవ స్థ మరమ్మత్తులు కొనసాగిస్తున్నామని, ఐదు ఎస్కవేటర్లద్వారా మట్టి తవ్వకాలు నిరంతరం చేపడుతూ కన్వేయర్‌బెల్టుద్వారా బయటికి తరలిస్తున్నట్లు ఎస్ఎల్‌బిసి ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలియజేశారు. సోమవారం ఎస్ఎల్‌బిసి టన్నెల్‌వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేసినట్లు తెలిపారు. సహాయక బృందాలు నిర్విరామంగా సేవలందిస్తూ , ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాయని, సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని, సహాయక సిబ్బంది నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్‌మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపి కంపెని సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్‌కుమార్‌సింగ్, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/నారాయణపేట్:** అంబేద్కర్ విగ్రహానికి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి నివాళులర్పించారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు.సీఎంరేవంత్‌రెడ్డిఅందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, ఇటీవలే నిర్వహించిన కుల గణన నిర్వహించారని, అలాగే అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లనుఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రాజకీయ పదవులను అనుభవిస్తున్నామని ఆమె చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి మాట్లాడుతూ. మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహం చేసుకున్న ఇద్దరు దంపతులకు ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్లు బెన్‌షాలోమ్, సంచిత్ గ్యాంగ్వర్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అంబద్కేర్ విగ్రహానికి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, దామరగిద్ద విండో చైర్మన్ ఈదప్ప, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమా పతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, అంబేద్కర్ సంఘ నాయకులు శరణప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలిస్తున్న సన్నబియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంచి ఆలోచన తోటి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.మహబూబ్‌నగర్ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్న కుటుంబం ఇంట్లో భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో టిడిగుట్టలో నివాసం ఉంటున్న వ్యాపారి నర్సింహులు, పద్మమ్మ ఇంట్లో వారితో కలిసి ఆయన మధ్యాహ్న భోజ నం చేశారు. ఆయన మాట్లాడుతూ పద్మమ్మ రుచికరమైన వంటకాలు తానే చేసి. కడుపు నిండా తమకు భోజనం పెట్టారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అయితే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందో ఈ ఉద్దేశం మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు గతంలో రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ బయటి వ్యక్తులకు అమ్మి షాపుల్లో సన్న బియ్యం కొనే వారని అలా చేయడం వల్ల పేద కుటుంబాలకు ఆర్థిక భారం కూడా పడేదని ఆయన చెప్పారు. ఇప్పుడు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వలన ప్రతి కుటుంబానికి సుమారు 100 0 రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. ఎమ్మెల్యే మా ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని పద్మమ్మ నర్సింహులుదంపతులు హర్షంవ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ప్రశాంత్, నవనీత, చర్ల శ్రీనివాస్, శంకర్‌ఉన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కింద అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** అంబేద్కర్ అందరివాడని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంత వరకు ప్రత్యేకమైన వెసులు బాటు కల్పించారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ లో కేటాయింపులు జరపాలే, ఏ వర్గానికి కేటాయించిన బడ్జెట్‌ను ఆ వర్గానికే కేటాయించి వారి అభివృద్ధికి కార్యాచరణ ఉండాలని 100 % ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారనిచెప్పారు. అందుకే కేవలం ఒక్క హన్వాడ మండలంలోనే నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.ఎస్టీ సబ్ ప్లాన్ కింద ప్రతి తాండకు కూడా రోడ్డు వేస్తున్నామన్నారు.వచ్చే సంవత్సరంలోగా కచ్చితంగా మిగిలిన రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి నెలా తన జీతం నుంచి ఒక లక్ష రూపాయలు విద్యానిధిలో జమ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికి 50 లక్షల రూపాయలు విద్యా నిధికి వివిధ రంగాల వ్యక్తుల నుంచి నిరాళాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ నెల 16 నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సమస్యలను అధికారుల దృష్టికితీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వకీల్ భీమయ్య, నర్సింహులు,వెంకటేష్,సామెల్,యాదయ్య, రవి కుమార్,చెన్నకేశవులు, శ్రీరాములు, బండారి రాములు, బాలపీరు,రఘునాథ్,చర్లశ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషన్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళుళర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ విద్యా నిధి నుంచి, గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థిని గోపిక కు, వరంగల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని గోపిక కు, వరంగల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని హరితకు చెరో లక్ష రూపాయల చెక్కును ఆయన అందజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

**మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో అంబేద్కర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా పోలీసు అధికారి ఎస్పీ డి.జానకి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడారు. ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయి. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు.అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పి డిసిఆర్‌బి రమణారెడ్డి, పోలీస్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, రవి, నగేష్, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ ప్రతినిధి:** క్రిస్టియన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌సాగర్ మాట్లాడారు. కార్యక్రమం ముఖ్య కార్య నిర్వాహకులు డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములు మాట్లాడారు.మాజీ కౌన్సిలర్ రాజన్న, మాజీ కోఆప్షన్ మెంబర్ పల్లె రవి, మహనీయుల శోభ యాత్ర వ్యవస్థాపకులు చీఫ్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహనీయులుశోభాయాత్ర అధ్యక్షులు పాతూరి రమేష్, పడకంటి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ కె వినయ్ కుమార్,పీటర్‌బూమ్ పాగ్ జాన్ సుందర్ పాండు, కదిరి ఆంజనేయులు ఇమ్మానుయేల్, కిషోర్, కృష్ణయ్య, రామునాయక్, శంకర్ నాయక్, జైపాల్ శ్రీనివాస్‌నాయక్, వెంకటేష్ నాయక్, భాస్క ర్





**జడ్చర్ల:** భూర్గు పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం బీసీ జాగృతి సేనవ్యవస్థాపకఅధ్యక్షులుబూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడారు. కృష్ణకుమార్, యాకోబు, శరత్, రామస్వామి, శ్రీకాంత్ శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ రహమాన్, యాదయ్య, శ్రీను, బొల్లే, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**నర్వ:** మండల పరిధిలోని నర్వ ఉంటే కోడ్ లంకల జంగం రెడ్డిపల్లి వివిధ గ్రామాలలో డా॥ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు జరిపారు. జంగం రెడ్డిపల్లిపాఠశాలలోప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామస్థులు మాజీ సర్పంచ్ రాములు రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, భగవంతు ఉపాధ్యాయులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.





**మాగనూర్:** అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సాగరం రమేష్ మాట్లాడుతూ అస్పృశ్యత అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఎంపీడీవో రహమతుద్దీన్, ఎస్సై అశోక్ బాబు, మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజు, సగరం లక్ష్మణ్, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు ఆనంద్, బ్యాగరి మహేష్, బైరంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో పంచదేవ్ పహాడ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.ధర్మ సమాజ పార్టీ గ్రామ అధ్యక్షులు తిమ్మరాజు మహారాజ్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.





**మహబూబ్‌నగర్‌ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథులుగా అంబేద్కర్‌చిత్రపటానికి నివాళులర్పించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, ముడాచైర్మన్‌లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్‌పి వెంకటేష్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ సాయి బాబా, నాయకులు బెక్కరి మధుసూదన్‌రెడ్డి,అజ్మత్‌అలీ,గంజిఆంజనేయులు, రాములు యాదవ్, ఏర్పుల నాగరాజు, అవేజ్ అహ్మద్,పీర్‌సాదిక్,ఫయాజ్, జహీర్, బాలస్వామి, ప్రవీణ్‌కుమార్,నాగరాజు,తాహెర్‌పాల్గొన్నారు.



**మక్తల్:** మక్తల్ పట్టణ కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**నారాయణపేట్ :** గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథిగా భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ భీంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్ మాజీ ఎంపీటీసీ బసవరాజు, నిర్వాహకులు అశోక్, మోపిన్, శ్రావణ్, నరేష్ గౌడ్, ఆశప్ప, గోపాల్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

**కల్వకుర్తి :** అంబేద్కర్ జయంతి వేడుకలు పట్టణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతోకలిసి నివాళులర్పించారు. అదేవిధంగా సిపిఎం, బిజెపి, బిఆర్‌ఎస్‌పార్టీల తోపాటు యుటిఎఫ్, కెవిపిఎస్, క్లాస్‌మేట్‌క్లబ్, వివిధప్రజాకులసంఘాల నాయకులు వేర్వేరుగా జయంతి నిర్వహించారు. మండలంలోని గుండూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్య క్రమాన్నినిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మాజీ ఎంపిరాములు,మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తదితరులున్నారు.

# క్రీడ

## అర్ధ శతకంతో మెరిసిన పంత్..

### లక్నో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది

ఐపీఎల్ 18వ సీజన్ వేలంలో రికార్డు ధర పలికిన రిషభ్ పంత్(63) అర్ధ శతకంతో మెరిశాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డ అతడు కెప్టెన్ ఇన్నింగ్స్‌తో లక్నోసూపర్ జెయింట్స్‌కు భారీ స్కోర్ అందించాడు. ఈ ఎడిషన్‌లో జెయింట్స్ బ్యాటింగ్‌కు వెన్నెముకలా నిలుస్తున్న మిచెల్ మార్ష్(30), నికోలస్ పూరన్(8)లు విఫలం కాగా.. పంత్ ఒంటరిపోరాటంతో ఆకట్టుకున్నాడు. ఆయుష్ బదొని(22), అబ్దుల్ సమద్(20)



లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే.. పథిరన(245) ఆఖరి ఓవర్లో కేవలం 10 రన్స్ రావడంతో లక్నో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది.

టాస్ ఓడిన లక్నోకు చెన్నై పేసర్ ఖలీల్ అహ్మద్ ఆదిలోనే షాకిచ్చాడు. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(6) కొట్టిన బంతిని రాహుల్ త్రిపాఠి క్యాచ్ అందుకోవడంతో 6 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ కాసేపటికే డేంజరస్ నికోలస్ పూరన్(8)ను అన్షుల్ కంబోజ్ ఎల్బీగా వెనక్కి పంపాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసుకొని మరీ వికెట్ సాధించింది సీఎస్కే. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్(63).. జేమీ ఓవర్టన్ బౌలింగ్‌లో రివర్స్ స్కూప్‌తో సిక్సర్ సాధించాడు. దాంతో, లక్నో స్కోర్ 50 దాటింది. అయితే.. మార్ష్‌ను జడేజా బౌల్డ్ చేశాడు. ఆయుషబ్ బదొని ఉన్నంత సేపు ధాటిగా ఆడాడు. ఓవైపు నూర్ అహ్మద్.. డాట్ బాల్స్ వేస్తూ ఒత్తిడి పెంచారు. బౌండరీలు రావడం గగనమైన వేళ అతడు జడ్డూ బౌలింగ్‌లో ధోనీ స్టంపింగ్‌తో వెనుదిరిగాడు. ఒకదశలో లక్నో స్కోర్ 130చేరడం కష్టమనిపించింది.

### గేర్ మార్చిన పంత్

అయితే.. 17వ ఓవర్ తర్వాత సీన్ మారిపోయింది. అబ్దుల్ సమద్(20) సిక్సర్ బాదగా.. పథిరన వేసిన 18 ఓవర్లో పంత్ రెచ్చిపోయాడు. తొలి బంతిని అలవోకగా సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత డబుల్స్.. ఒంటిచేత్తో బంతిని స్టాండ్స్‌లోకి పంపి ఈ ఎడిషన్‌లో తొలి అర్ధ శతకం సాధించాడు. ఖలీల్ బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్సర్ బాదాడు. చివరి బంతిని సమద్ లెగ్ సైడ్‌లో స్టాండ్స్‌లోకి తరలించగా లక్నో స్కోర్ 150కి చేరింది. 20 ఓవర్లో ధోనీ త్రోతో సమద్ రనౌట్ కాగా.. టైమింగ్ కుదరక పంత్ ఆడిన బంతి గాల్లోకి లేవగా ధోనీ క్యాచ్ అందుకున్నాడు. శార్దూల్ ఠాకూర్(4) బౌండరీ కొట్టగా లక్నో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది.

## శుభ్‌మన్ గిల్ గొప్ప మనసు..



**మొహాలీ:** భారత క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్ ఔదార్యాన్ని ప్రదర్శించారు. మొహాలీలో ఉన్న ఫేజ్ 4 సివిల్ హాస్పిటల్‌కు మెడికల్ పరికరాలను డోనేట్ చేశారు. సుమారు 35 లక్షల ఖరీదైన హెల్త్‌కేర్ ఎక్విప్మెంట్‌ను శుభమన్ అందజేసినట్లు తెలుస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్) ప్రోగ్రామ్‌లో భాగంగా క్రికెటర్ శుభమన్ సీక్రెట్‌గా ఆ డొనేషన్ చేశారు. ఆ ప్రాంతంలో వైద్య సేవల్ని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో గిల్ ఆ ఛారిటీలో పాల్గొన్నారు. విరాళం ఇచ్చిన ఎక్విప్మెంట్‌లో వెంటిలేటర్లు, ఐసీయూ బెడ్లు, ఆపరేషన్ థియేటర్, సీలింగ లైట్లు, సిరంజి పంపులు, ఎక్స్ రే మెషీన్లు ఉన్నట్లు సివిల్ సర్జన్ డాక్టర్ సంగీత జైన్ తెలిపారు. ఆస్పత్రికి విరాళం అందజేసిన గిల్‌కు ఆ డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ రిక్వైర్మెంట్‌ను బట్టి.. ఆ ఎక్విప్మెంట్‌ను కేటాయించనున్నట్లు ఆమె చెప్పారు. మొహాలీ పట్టణంతో గిల్‌కు అనుబంధం ఉంది.

## ఫైనల్లో అదరగొట్టిన అల్కరాజ్..

### 18వ టైటిల్ కైవసం

టెన్నిస్ యువకెరటం కార్లోస్ అల్కరాజ్ మరో టైటిల్ కొల్లగొట్టాడు. మొనాకోలో జరిగిన మాంటే కార్లో మాస్టర్స్‌లో దుమ్మురేపిన ఈ టాప్ సీడ్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో ఇటలీకి చెందిన లొరెంజో ముసెట్టిని చిత్తుగా ఓడించాడు. తొలి సెట్ కోల్పోయిన అల్కరాజ్.. ఛాంపియన్ ఆటతో ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. వరుసగా రెండు సెట్లు గెలుపొంది ట్రోఫీని ముద్దాడాడు. దాంతో, ఆరోసారి ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిల్ తన ఖాతాలో వేసుకున్నాడీ స్పెయిన్ స్టార్. గత ఏడాది ఇండి



యన్ వెల్స్ మాస్టర్స్ ట్రోఫీ తర్వాత అల్కరాజ్‌కు ఇదే గర్వించదగ్గ విజయం కావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. గ్రాండ్‌స్లామ్స్‌తో కలిపి ఇది అతడికి 18వ టైటిల్. మాంటే కార్లో మాస్టర్స్ టైటిల్ గెలుపొందాక అల్కరాజ్ ఆనందంలో మునిగిపోయాడు. ఈ విజయం తనకు ఎంతో గర్వకారణమని చెప్పాడు. 'ఈ వారం నాకు చాలా కష్టంగా తోచింది. చాలా కఠినమైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నాను. ఫైనల్లోనూ తొలి సెట్ కోల్పోయినా మళ్లీ పుంజుకున్నా. ఆత్మవిశ్వాసంతో ఆడి విజేతగా నిలిచాను. అందుకే.. ఈ టైటిల్ గెలవడంతో చాలా గర్వంగా అనిపిస్తోంది. చెప్పాలంటే ఈ నెల మొత్తం నాకు కోర్టులోపలా, కోర్టు బయటా సవాళ్లు ఎదురయ్యాయి. వాటన్నింటినీ అధిగమించి ఇక్కడకు వచ్చాను. నా కష్టం ఫలించింది. మాంటో కార్లో మాస్టర్స్ టైటిల్ నెగ్గడంతో చాలా సంతోషంగా ఉన్నాను' అని మ్యాచ్ అనంతరం తెలిపాడు అల్కరాజ్.




## 'మాస్ జాతర' ఫస్ట్ సింగిల్!

మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ స్టార్ హీరో రవితేజ హీరోగా అంతే ఎనర్జిటిక్ యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా యువ దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న అవైటేడ్ సినిమానే మాస్ జాతర. రవితేజకి కలిసొచ్చిన మాస్ ఎంటర్టైనర్ జానర్లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఆల్రెడీ మంచి హైప్ ఉంది. ఇక దీనికి తగ్గట్టుగా ఇపుడు వదిలిన ఫస్ట్ సింగిల్ కూడా విన్న వెంటనే సూపర్ హిట్ అని చెప్పడంలో డౌట్ లేదు. సంగీత దర్శకుడు భీమ్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మ్యాజిక్ చేసాడని చెప్పాలి. దివంగత సంగీత దర్శకుడు చక్రి మ్యూజిక్ కానీ తన వాయిస్ గాని ఎంత స్పెషల్ అని అందరికీ తెలిసిందే. మరి తన వాయిస్‌తో ట్రై చేసిన ఈ ఫస్ట్ సింగిల్ అదిరిపోయింది అని చెప్పాలి. వీటితో పాటుగా రవితేజ ఎనర్జీ ఇందులో బిగ్గెస్ట్ హైలైట్. మధ్యలో ఇడియట్ ట్యూన్‌కి రవితేజ అలా స్టెప్పేస్తుంటే మళ్ళీ పాత రోజుల్లోకి వెళ్లినట్టు అనిపిస్తుంది. దీనితో పాటుగా శ్రీలీల కూడా మరోసారి రవితేజతో అంతే ఎనర్జిటిక్‌గా కనిపిస్తుంది. మొత్తానికి మాత్రం ఈ సాంగ్‌తో మేకర్స్ ఫస్ట్ చార్ట్ బస్టర్‌ని కొట్టేశారని చెప్పవచ్చు.




## సెప్టెంబరు 5న 'మదరాసి' విడుదల

గతేడాది 'అమరన్'తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు శివ కార్తికేయన్. ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో ఇప్పుడాయన నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'మదరాసి'. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీని సెప్టెంబరు 5న తమిళ, తెలుగు భాషలతో పాటు ఇతర విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మూవీకి సంబంధించిన సరికొత్త పోస్టర్‌ను చిత్ర బృందం పంచుకుంది. ఇందులో కార్తికేయన్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్నారు. విద్యుత్ జమ్వాల్, బిజు మేనన్, షబీర్, విక్రాంత్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సినిమాకు సంబంధించి చాలా వరకూ షూటింగ్ పూర్తయింది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.

# రీల్

## అది స్టుపిడ్ కాన్సెప్ట్..: నాని



ప్రెజెంటర్‌గా ఇటీవల 'కోర్ట్' సినిమాతో మంచి విజయం అందుకున్న నాని .. హీరోగా 'హిట్ 3'తో మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నారు. ఆ సినిమా ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. 'మీరు రూ. 100 కోట్ల కబ్లో చేరిన హీరో. టైర్ 1' జాబితాలో చేరినట్టేనా? అని ఓ విలేకరి ప్రశ్నించగా నాని స్పందించారు. "అది మనం క్రియేట్ చేసుకున్న పదమే. నటుడికి తగ్గట్టు సినిమాలు తెరకెక్కుతాయి. నటులను ఆ పేర్లతో ఎందుకు సెపరేట్ చేస్తున్నారో నాకు అర్థం కాదు. అది స్టుపిడ్ కాన్సెప్ట్. ఎవరు మొదలుపెట్టారోగానీ మనమంతా దాన్ని ప్రోత్సహిస్తున్నాం. దాన్ని ఆపితే చిత్ర పరిశ్రమ బాగుంటుంది. అది బాగుంటే అందరం హ్యాపీగా ఉంటాం'' అని అన్నారు.

## పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?

– సమంత

సినిమాల్లో నటీనటుల సమాన పారితోషికం గురించి ఇప్పటికే ఎంతోమంది మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని తెలిపారు. హీరోయిన్స్ ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇద్దరూ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. "ఇప్పటికి నేను ఎన్నో సినిమాల్లో నటించాను. నటీనటులిద్దరూ ఒకేలా కష్టపడతారు. కానీ, వారికి ఇచ్చే పారితోషికాల్లో మాత్రం వ్యత్యాసం ఉంటుంది. సమానమైన డిమాండ్ ఉన్న పాత్రలు చేసినప్పటికీ పారితోషికం విషయంలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదీ ఒకటి. అందుకే నేను దీన్ని పునరావృతం చేయకూడదని భావిస్తున్నా. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను'' అని చెప్పారు. ఇక గతంలోనూ ఈ విషయంపై సమంత మాట్లాడారు. "నేను ప్రత్యక్షంగా కాకపోయినా ఈ విషయంపై పోరాడుతున్నాను. అలాగని సమానంగా పారితోషికం ఇవ్వాలని నేను పోరాడుతున్నట్లు కాదు.. కష్టాన్ని చూసి రెమ్యునరేషన్ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. నా శ్రమ చూసి 'మేము మీకు ఇంత పారితోషికం ఇవ్వాలనుకుంటున్నాం' అని సినిమాకు చెందినవాళ్లే చెప్పాలి. అంతేకానీ నాకు ఇంత రెమ్యునరేషన్ ఇవ్వండి అని నేను యాచించాల్సిన అవసరం లేదు'' అని చెప్పారు.



## తొలి కోడింగ్ యుజి ప్రవేశ పరీక్ష

### న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రకటన

ప్రజాపక్షం/హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటి కోడింగ్ యుజి ప్రవేశ పరీక్షను న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఎస్ఎటి) ప్రకటించింది. కోడింగ్, బేసిక్ ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై మొట్టమొదటిసారిగా దృష్టి సారించిందని ఎన్ఎస్ఎటి సహ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణితంలో లోతైన జ్ఞానం అవసరమయ్యే సంప్రదాయ పరీక్షల మాదిరిగా కాకుండా, కోడింగ్ ఎన్ఎస్ఎటి అనేది ఆచారణాత్మక కోడింగ్ సామర్థ్యాలను అంచనా వేస్తుందన్నారు.వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడం, ప్రోగ్రామింగ్ నైపుణ్యంపై దృష్టి సారించి, కోడింగ్ ప్రవేశం నైపుణ్యాలు, సామర్థ్యం ఆధారంగా అంచనాను నిర్ధారిస్తుందని తెలిపారు. సోనిపట్, పుణే, బెంగుళూరులోని క్యాంపస్‌లలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశాలకు ఔత్సాహిక సాంకేతిక నిపుణులు, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ తరహాలో యూసి ప్రవేశానికి మొట్టమొదటి ప్రవేశ పరీక్ష ప్రయోగాత్మక ప్రోగ్రామింగ్ పట్ల మక్కువ ఉన్న విద్యార్థులకు ఒక వినూత్న మార్గాన్ని అందిస్తుందన్నారు. గ్లోబల్ టెక్ హబ్‌లలో లీనమయ్యే కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కూడా వీరికి ఉంటుందన్నారు.

## అంబేద్కర్ రచనలు నిత్యజ్వలిత స్ఫూర్తి

### మాజీ ఎమ్మెల్సీ పి.జె. చంద్రశేఖర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగ ప్రాథమిక హక్కులు ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించారని మాజీ ఎంఎల్‌సి పి.జె. చంద్రశేఖర్ రావు అన్నారు. హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఎఐటియుసి అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ అధ్యక్షతన 'అంబేద్కర్ ఆలోచనలు కార్మిక చట్టాలు 4 లేబర్ కోడ్‌లు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పి.జె. చంద్రశేఖర రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ బ్యాంక్ ఏర్పాటుకు 1926లో బ్రిటీష్ వైస్రాయ్ లాడ్ రీడిరగ్‌కు రాయల్ కమీషన్ సభ్యులకు అంబేద్కర్ పరిశోధనా గ్రంథం 'ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ' ప్రమాణంగా తీసుకున్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలో దేశం సుస్థిర అభివృద్ధి, ఆర్థిక సూత్రాలు, మరో గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు అన్నారు. అంబేద్కర్ రచనలు, ఉపన్యాసాలు, ఉద్యమాలు అన్ని నేటికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆర్టికల్ 15 ప్రకారం మతం, జాతి, కులం, లింగం, జన్మస్థలంతో సంబంధం లేకుండా పౌరులందరూ దేశంలో ఎక్కడైనా నివసించవచ్చని రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. వ్యవసాయ రంగంపై పూర్తిగా ప్రజలు ఆధారపడకుండా పరిశ్రమలను ప్రోత్సహించాలని అంబేద్కర్ చెప్పారన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ ఎఐటియుసి అనేక పోరాటాలతో 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేసి, 4 కోడ్‌లు తీసుకొచ్చి, కార్మికులకు ఉన్న కనీస రాజ్యాంగ, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ సదస్సుకు ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ స్వాగతం పలుకగా వేదికపై ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.పేంప్రావని, రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణ కుమారి, కార్యవర్గ సభ్యురాలు హాసీనాబేగం, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, మేడ్చెల్ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా నాయకులు పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్, ఉమర్‌ఖాన్ పాల్గొన్నారు.

## బియ్యం కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

ఓర్వలేకపోతున్నారని, మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కెసిఆర్, కెటిఆర్ పగటికలలు కనడం మానుకోవాలన్నారు. కెసిఆర్ కుటుంబం ఆర్థిక దోపిడీ చూసి భయపడి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మూడు దశాబ్దాల ఎస్‌సి వర్గీకరణకు మోక్షంతో జీఓ విడుదల చేశామని, ధరణితో విసిగి వేసారిన ప్రజలకు మేలు జరిగే విధంగా భూభారతితో మోక్షం కల్పించామని, ఎస్‌సి, వర్గీకరణ, కుల సర్వే, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని, ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా మరికొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎంఎల్‌ఎ రాజగోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తిగతమని, కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛకు కొదవలేదన్నారు. మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ పార్టీ సమిష్టి నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత 15 మాసాల్లో ప్రజాపాలనతో మార్పు చూపించగలిగామని, ప్రజల ఆకాంక్షలు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని, మంగళవారం జరగనున్న సిఎల్‌పి సమావేశంలో 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపి అనిల్ యాదవ్, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎంఆర్ జి.వినోద్ రెడ్డి, ఏనుగు రవీందర్, కైలాష్ కుమార్, సిద్దేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఛోక్సీ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన అక్కడ ఉన్నట్లు గుర్తించారు. అయన 2018లో భారతదేశం విడిచి వెళ్లినప్పటి నుండి ఆంటిగ్వాలో ఉంటున్నారు. ఆయన అరెస్టు కోసం ఇంటర్‌పోల్ రెడ్ నోటీసును అంతర్జాతీయ పోలీసు సంస్థ కొద్దికాలం క్రితం డిలీట్ చేసింది. అప్పటి నుండి భారతీయ సంస్థలు ఆయన కోసం అప్పగింత మార్గం ద్వారా ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముంబైలోని ప్రత్యేక కోర్టు 2018, 2021లో జారీ చేసిన కనీసం రెండు అరెస్టు వారెంట్లను బెల్జియం పోలీసులకు అప్పగింత అభ్యర్థనతో పాటుగా భారతీయ సంస్థలు అందజేశాయి. అరెస్టు/నిర్బంధం నేపథ్యంలో ఇక్కడికి తీసుకు వచ్చేందుకు లాంఛనంగా అధికారిక పత్రాలు సిద్ధం చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆరోగ్య కారణాలతో ఛోక్సీ బెయిల్ కోరే అవకాశం కూడా ఉందని ఆ వర్గాలు చెప్పాయి. తన క్లయింట్‌ను శనివారం (ఏప్రిల్ 12) నాడు బెల్జియం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఛోక్సీ తరుపు న్యాయవాది విజయ్ అగర్వాల్ వెల్లడించారు. 'ప్రస్తుతానికి ఆయన జైలులో ఉన్నాడని, అక్కడ (బెల్జియం), బెయిల్ కోసం దరఖాస్తు చేయడం కుదరదని, ముందుగా అప్పీల్ దాఖలు చేయాలని, ఆ అప్పీల్ సమయంలో నిర్బంధం, కస్టడీలో ఉంచకుండా తనకు తాను సమర్థించుకోవడానికి, అప్పగింత అభ్యర్థనను వ్యతిరేకించడానికి అనుమతించాలని అభ్యర్థన చేయవచ్చని ఆయన విలేకరులకు వివరించారు. ఛోక్సీ 'పారిపోయే ప్రమాదం లేదని, తీవ్రంగా అనారోగ్యంతో ఉన్నాడని, క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నాడని' అనే స్పష్టమైన కారణాలతో అప్పీల్‌కు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది 'రాజకీయ కేసు. (భారతీయ జైళ్లలో) మానవ పరిస్థితులు బాగా లేవు' అని వారి న్యాయపరమైన వాదన ఉంటుందని ఆయన అన్నారు.

ముంబైలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) బ్రాడీ హౌస్ శాఖలో రుణ మోసానికి పాల్పడినందుకు 2018లో ఛోక్సీ, మోదీ, వారి కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, బ్యాంక్ అధికారులు, ఇతరులపై సిబిఐ, ఇడి కేసులు నమోదు చేశాయి.

ఛోక్సీ, ఆయన సంస్థ గీతాంజలి జెమ్స్, ఇతరులు 'కొంతమంది బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై, మోసపూరితంగా ఎల్‌ఓయు (లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్)లు జారీ చేయించుకుని , నిర్దేశించిన విధానాన్ని అనుసరించకుండా ఎఫ్ ఎల్‌సి(విదేశీ లెటర్ ఆఫ్ క్రెడిట్)లు పెంచుకుని బ్యాంకుకు అక్రమపద్ధతిలో నష్టం కలిగించడం ద్వారా పిఎన్‌బిని మోసం చేసే నేరానికి పాల్పడ్డారని' ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సిబిఐ ఆయనపై రెండు చార్జ్‌షీట్‌లు దాఖలు చేయగా, ఇడి మూడు ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు దాఖలు చేసింది. మోదీని పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించిన తరువాత మోదీ, ఈ కేసులో ఇడి, సిబిఐ చేసిన చట్టపరమైన అభ్యర్థన ఆధారంగా 2019లో లండన్ అధికారులకు పట్టుబడి మోదీ లండన్ జైలులో ఉన్నాడు. ఆయన తనను భారతదేశానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నాడు. దర్యాప్తు సంస్థల ప్రకారం, ముంబైలోని పిఎన్‌బి బ్రాడీ హౌస్ శాఖలోని అధికారులు 2017మార్చి, ఏప్రిల్‌లో 165 ఎల్‌ఓయులు, 58 ఎఫ్ఎల్‌సిలు జారీ చేశారు. వాటిపై 311 బిల్లులు డిస్కౌంట్ చేయబడ్డాయి.

ఛోక్సీ సంస్థలకు ఎటువంటి ఆమోదిత పరిమితి లేదా నగదు మార్జిన్ లేకుండా, డిఫాల్ట్ విషయంలో ఎటువంటి పరిశీలనకు తావు లేకుండా,పిఎన్‌బి సెంట్రల్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో ఎంట్రీలు చేయకుండా ఈ ఎల్‌ఓయులు, ఎఫ్ఎల్‌సిలు జారీ చేయబడ్డాయని ఆరోపించారు. ఎల్‌ఓయులు అంటే ఒక బ్యాంక్ తన క్లయింట్ తరపున విదేశీ బ్యాంకుకు ఇచ్చే హామీ. క్లయింట్ విదేశీ బ్యాంకుకు తిరిగి చెల్లించకపోతే, బాధ్యత హామీ ఇచ్చిన బ్యాంకుపై పడుతుంది.

పిఎన్‌బి ద్వారా ఈ ఎల్‌ఓయుల ఆధారం మారిషస్ ఎస్‌బిఐ, హాంకాంగ్ అలహాబాద్ బ్యాంక్, హాంకాంగ్ యాక్సిస్ బ్యాంక్, ఆంట్వార్ప్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మనామా కెనరా బ్యాంక్, ఫ్రాంక్‌ఫర్ట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల ద్వారా డబ్బు అప్పుగా ఇవ్వబడ్డాయి.

'నిందిత కంపెనీల మోసపూరిత ఎల్‌ఓయులు, ఎఫ్ఎల్‌సిల ఆధారంగా పొందిన మొత్తాన్ని తిరిగి చెల్లించకపోవడంతో పిఎన్‌బి వడ్డీతో సహా రూ.6,344.97 కోట్లు (965.18 మిలియన్ల డాలర్లు) బకాయి, కొనుగోలుదారుల క్రెడిట్‌ను అందించిన, పిఎన్‌బి జారీ చేసిన మోసపూరిత ఎల్‌ఓయులు, ఎఫ్ఎల్‌సిలపై బిల్లులను డిస్కౌంట్ చేసిన విదేశీ బ్యాంకులకు చెల్లించింది' అని పిఎన్‌బి బ్యాంక్ మోసం కేసులో సిబిఐ అనుబంధ చార్జ్‌షీట్ ఆరోపించింది.

ఇడి ఛోక్సీకి సంబంధించిన రూ.2,565.90 కోట్ల విలువైన ఆస్తులను జప్తు లేదా లేదా స్వాధీనం చేసుకుంది. కోర్టు ఈ ఆస్తులన్నింటినీ 'ద్రవ్యీకరణ' చేయడానికి అనుమతించింది.

### మోదీ ప్రభుత్వ దౌత్యనీతి ఫలితం: న్యాయ శాఖ మంత్రి

పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్టు చేయడం మోదీ ప్రభుత్వ భారతీయ దౌత్యనీతి విజయం అని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ పేర్కొన్నారు. 'ఇది భారతదేశానికి గర్వకారణమైన విషయం' అని ఆయన ఇక్కడ విలేకరులతో అన్నారు.



## వక్ఫ్ సవరణ చట్టంపై 'సుప్రీం'లో సిపిఐ రిట్ దాఖలు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25,26,29 కింద హామీ ఇవ్వబడిన హక్కుల ఉల్లంఘన జరుగుతోందని నివేదన

**న్యూఢిల్లీ :** రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటయ్యే వక్ఫ్(సవరణ) చట్టం–2025ను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా వ్యతిరేకించింది. ఇటీల ఆమోదించబడిన నూతన వక్ఫ్ (సవరణ) చట్టాన్ని సవాల్ చేస్తూ సోమవారం సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును సిపిఐ ఆశ్రయించింది. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా సుప్రీం కోర్టులో ఒక రిట్ పిటిషన్ ద్వారా ఈ చట్టాన్ని సవాల్ చేశారు. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ (బిల్లు సమీక్ష కోసం నియమించబడిన) సభ్యులు, ఇతర వాటాదారులు, ప్రతిపక్షాలు, సాధారణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వారంతా లేవనెత్తిన అభ్యంతరాలను కేంద్రం సరియైనరీతిలో పరిశీలించకుండానే ఈ వక్ఫ్ (సవరణ) బిల్లును ఆమోదించిందని సిపిఐ వాదించింది. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ న్యాయవాది రామ్‌శంకర్ ద్వారా ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. రాష్ట్రపతి ఆమోదం తర్వాత ఏప్రిల్ 5న పబ్లిష్ చేయబడిన సవరణ చట్టం వక్ఫ్‌బోర్డ్ స్వయంప్రతిపత్తిని గణనీయంగా తగ్గిస్తుందని, వక్ఫ్‌చట్టం 1995 చట్రాన్ని ప్రాథమికంగా మారుస్తుందని పిటిషన్ పేర్కొంది. వక్ఫ్ బోర్డు నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనియంత్రిత అధికారాన్ని కలిగిఉందని, తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, 29 కింద హామీ ఇవ్వబడిన హక్కులను ఈ చట్టం ఉల్లంఘిస్తున్నదని సిపిఐ పిటిషన్ పేర్కొంది. దీనికి ముందు వివిధ కారణాలను పరిగణనలోనికి తీసుకుని ఈ వక్ఫ్ (సవరణ)చట్టాన్ని సవాల్‌చేస్తూ అత్యున్నత న్యాయస్థానంలో అనేక పిటిషన్లు దాఖలు అయ్యాయి. ప్రముఖనటుడుగా ఉండి ఇటీవలే రాజకీయవేత్తగా మారి నూతన పార్టీని ఏర్పాటుచేసిన విజయ్ కూడా ఈ చట్టాన్ని న్యాయస్థానంలో సవాల్‌చేసిన విషయం విదితమే. ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాద్‌ఉల్‌ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) చీఫ్, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సహా దాఖలు చేసిన 16కు పైగా పిటిషన్ల విచారణను చేపట్టేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఏప్రిల్ 16వ తేదీని షెడ్యూల్ చేసింది.ఈ వక్ఫ్ చట్టంపై విచారణకోసం భారత ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నాతో పాటు, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కెవి.విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు అయినట్లు సుప్రీంకోర్టు వెబ్‌సైట్ తెలిపింది. హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పిటిషన్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్, ది అసోసియేషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఎపిసిఆర్), అర్షద్ మదానీ, సమస్త కేరళ జమియాథుల్ ఉలేమా, అంజుమ్ ఖాదరీ, తైయ్యబ్ ఖాన్ సల్మానీ, మహ్మద్ షఫీ, మహ్మద్ ఫజ్లుర్రహీమ్, ఆర్‌జెడి నేత మనోజ్ ఝా పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు లిస్టింగ్ చేసింది. ఇదిలా ఉంటే, మరికొన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ధర్మాసనం ముందు జాబితా చేయాల్సి ఉంది. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర్వులు జారీచేయకముందే విచారణ జరపాలని కోరుతూ కేంద్రం సుప్రీంకోర్టులో ఒక కేవియట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 5న సుదీర్ఘ వాడీవేడి చర్చల అనంతరం పార్లమెంట్ ఆమోదించిన తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ (సవరణ) చట్టాన్ని కేంద్రం ఏప్రిల్ 8న నోటిఫై చేసింది. రాజ్యసభలో ఈ వక్ఫ్ (సవరణ) చట్టానికి అనుకూలంగా 128మంది ఓటింగ్ చేయగా, 95మంది వ్యతిరేకించడం మధ్య రాజ్యసభ ఈ చట్టాన్ని ఆమోదించింది. లోక్‌సభలో 288మంది సభ్యులు ఈ వక్ఫ్ చట్టానికి మద్దతు తెలుపుతూ ఓటింగ్ చేయగా, 232మంది దీనిని వ్యతిరేకించడం నడుమ లోక్‌సభ ఈ చట్టాన్ని క్లియర్ చేసింది. అయితే సుప్రీంకోర్టులో దాఖలైన కీలకమైన పిటిషన్లు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ (ఎఐఎంపిఎల్‌బి), జమియత్ ఉలేమాఇహింద్, ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె), కాంగ్రెస్ ఎంపీలు ఇమ్రాన్ ప్రతాప్‌గర్హీ, మహ్మద్ జావేద్, సిపిఐ ద్వారా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా దాఖలు చేసినవి ఉన్నాయి. ఈవ క్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు అధికార డిఎంకె పార్టీ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన తన పిటిషన్‌లో ప్రతిపక్షం బలంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా, జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, దాని వాటాదారులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను సరిగ్గా పరిశీలించకుండానే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పాస్ చేసిందని, తక్షణమే అమలులోకి వస్తున్న ఈ వక్ఫ్ (సవరణ)చట్టం మూలంగా తమిళనాడు రాష్ట్రంలోని 50లక్షల మంది ముస్లిములు, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి 20కోట్లమంది ముస్లిములహక్కులకు భంగం కలిగిస్తుందని డిఎంకె పిటిషన్ సుప్రీంకోర్టుకు విన్నవించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com